సాహితి / గత వారం...
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం

: fb.com/vaartha Digital

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 88 పేజీలు: 8+16 వెల: 6.50




కాశ్మీర్‌లో 48 పర్యాటక ప్రాంతాలు మూసివేత 2

కెనడా ఎన్నికల్లో లిబరల్స్ విజయం మళ్లీ పిఎంగా మార్క్ కార్నీ 5


## పాక్‌కు మరో షాక్

**పాక్ విమానాలకు భారత్ గగనతలం మూసివేత?**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశంపై భారత్ >>2

## సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

**ఉగ్రవాదులకు జవాబివ్వాల్సిందే!**

**భద్రతా కమిటీ భేటీలో ప్రధాని నరేంద్ర మోడీ**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించివేయాలన్నదే భారత్ సంకల్పమని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. భారత >>2

## దేశవ్యతిరేక శక్తులపై స్పైవేర్ ప్రయోగిస్తే తప్పేంటి?

**పిటిషన్ విచారణలో సుప్రీం ప్రశ్నలు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ >>2

## నేడు టెన్త్ ఫలితాలు

**విడుదల చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్**

**ఐసిఎస్ఇ టెన్త్ రిజల్ట్స్ కూడా..**

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి ఫలితాలను నేడు(బుధవారం) విడుదల చేయనున్నారు. ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 1 గంటలకు రవీంద్రభారతిలో విడుదల చేయనున్నారు. ఫలితాలను సీఎం విడుదల చేయనున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. >>2

## హైదరాబాద్‌ను అందంగా మార్చండి

**అతిథులకు అసౌకర్యం కలిగించకండి**

**మే 10 నుంచి ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 పోటీలు**

**ఏర్పాట్లపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష**



మిస్ వరల్డ్-2025 పోటీల నిర్వహణపై మంగళవారం అధికారులతో సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి జూపల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్29:** ప్రపంచ సుందరి పోటీలకు సర్వం సిద్ధమవుతోంది. మొట్టమొదటి సారిగా మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. మిస్ వరల్డ్-2025 పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మే 10న హైదరాబాద్‌లో ప్రపంచ సుందరి పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వస్తున్న పార్టిసిపెంట్స్‌కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జరిగిన ఏర్పాట్లను అధికారులు సీఎంకు వివరించారు. >>2


నేడు విజయవాడకు ముఖ్యమంత్రి రేవంత్ 2


## కమీషన్ల కోసమే 'కాళేశ్వరం'..

**లోపాలు ఉన్నాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ చెప్పినా వినిపించుకోలేదు**

**'కాళేశ్వరం' కోసం తీసుకున్న మొత్తానికి నెలకు రూ.16 వేలకోట్లు చెల్లిస్తున్నాం**

**ప్రజాధనం వృధా చేసిన అధికారుల నుంచి పెద్దల వరకు ఎవరినీ వదలం**

**ప్రాజెక్టు లోపాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్**



కాళేశ్వరం పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** నాటి అధికార పార్టీ దనధాహంతోనే లక్ష కోట్లకుపైగా ఖర్చుపెట్టి నిర్మించి కాళేశ్వరం ప్రాజెక్టు నేడుపనికి రాకుండా పోయిందని, దాంతో లక్ష కోట్ల తెలంగాణ ప్రజల డబ్బు వృథా అయ్యిందని, నీటిపారుదల, సివిల్‌సప్లైశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. >>2

## 'ఎప్‌సెట్'కి 93% విద్యార్థులు హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్ సెట్-2025 పరీక్షలు మంగళశారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షలకు 93 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 112 కేంద్రాల్లో పరీక్షలను >>2



హైదరాబాద్‌లో ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

## విద్యుత్ చార్జీల పెంపు లేదు

**డిస్కంలకు రూ. 58,628.09 కోట్లకు ఆమోదం**

**సబ్సిడీల కింద రూ.13,499.41 కోట్లు**

**2025-26కి విద్యుత్ నియంత్రణ కమిషన్ ఆమోదం**



**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఎటువంటి విద్యుత్ చార్జీలను పెంచకూడదని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిజిఈఆర్సీ) నిర్ణయం తీసుకుంది. వాటాదారుల సూచనలు మరియు అభ్యంతరాలు, పబ్లిక్ హియరింగ్‌ల సమయంలో లేవనెత్తిన సమస్యలు తదితర వాటిని పరిగణనలోకి తీసుకుని 2025-26 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ రిటైల్ సరఫరా సుంకాలను ఈఆర్సీ నిర్ణయించింది, దక్షిణ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్) ప్రతిపాదించిన >>2

## మే 7 నుంచి ఆర్టీసీలో సమ్మె

**6 అర్ధరాత్రి నుంచి బస్సులు బంద్**

**పోస్టర్ ఆవిష్కరించిన జెఏసి నేతలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఆర్‌టిసి)లో మే 7 నుంచి సమ్మె చేపట్టనున్నట్టు ఆర్‌టిసిలోని ఒక జేఏసీ ప్రకటించింది. మే 6 >>2

## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలిన బాంబులు

**ఇద్దరు మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

**మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు తరలింపు**

**కంపెనీని తొలగించాలని ఆందోళన చేసిన గ్రామస్తులు**



యాదాద్రి జిల్లా మోటకొండూరు మండలం, కాటాపల్లి కంపెనీలో పేలుడు జరిగిన దృశ్యం

**భువనగిరి, ప్రభాతవార్త:** ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో బాంబులు పేలి ఇద్దరు కార్మికుల మృతిచెంది, పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మోటకొండూరు మండలం, కాటాపల్లి రెవెన్యూ శివారులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే..యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో కాటపల్లి గ్రామంలో గత కొంతకాలంగా ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ కొనసాగుతుంది. రోజువారీ కార్యక్రమంలో భాగంగా విధుల్లోకి వెళ్ళిన కార్మికులు పనిచేస్తుండగా... టాకెట్‌ల తయారీకు ఉపయోగించే పేలుడు పదార్థాలు ఒక్కసారి భారీ శబ్ధంతో పేలడంతో భవన నిర్మాణం పూర్తిగా నేలమట్టం అయ్యింది. ఇందులో మోటకొండూరుమండలం కేంద్రంకు చెందిన చందోజు దేవీచరణ్, అదే మండలంలోని గూనికుంట్ల సందీప్ అనే కార్మికుల శరీర భాగాలు భారీపేలుడులతో మాంసపు ముద్దలుగా చల్లాచెదురుగా పడిపోయాయి. కాగా వారితో పాటు ఉన్న బర్ల శ్రీకాంత్, మహేందర్, లింగస్వామి, రాజబోయిన శ్రీకాంత్, మహేష్ తదితరులు పేలుడు పదార్థాలతో నేలమట్టం అయిన భవన శిథిలాలతో తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్యసేవల కోసం క్షతగాత్రులను హైద్రాబాద్‌కు తరలించారు. పరిస్థితి ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ పరిసరాల ప్రాంతం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ప్రాణగండంగా మారిన ఎక్స్‌ప్లోజివ్ కంపెనీని తొలగించాలంటూ కాటాపల్లి సమీప గ్రామాల ప్రజలు కంపెనీ బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. పరిస్థితి చెయ్యి దాటే వాతావరణం కనిపించడంతో సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి చెయ్యి జారి పోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. మృతుల కుటుంబాలు అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు.

## టూరిజం పాలసీని రాష్ట్రానికి పరిచయం చేశా..

**-స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్29:** తెలంగాణ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్ చేశారు. ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమిషన్) సభ్య కార్యదర్శిగా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. భగవద్గీతలోని అంశాన్ని తనబదిలీకి అన్వయిస్తూ ట్వీట్ చేశారు. కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన. 4నెలలు టూరిజం అభివృద్ధి కోసం నా వంతు కృషి చేశాను. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 25-30 టూరిజం పాలసీని రాష్ట్రానికి పరిచయం చేశాను. ఇది రాష్ట్రానికి మొదటిసారి. నిర్లక్ష్యానికి గురైన టూరిస్ట్ సర్క్యూట్‌లలో దిశను చూపేందుకు, పెట్టుబడులను ఆకర్శించేందుకు పటిష్టమైన ఫ్రేమ్‌ని సృష్టించాను. డిపార్ట్‌మెంట్ పని శైలిని పునరుద్ధరించాను. లాజిస్టిక్స్, ప్లానింగ్‌కోసం పునాది వేసి గ్లోబల్ ఈవెంట్ కోసం ప్రయత్నం మొదలు పెట్టాను. ఇది ఖచ్చితంగా మరిన్నింటికి తలుపులు తెరుస్తుంది, అది నాకు ఆనందం.. గౌరవంగా ఉంది అంటూ స్మితా ట్వీట్ చేశారు. కంచగచ్చిబౌలి భూముల వివాదంపై ఆమె.. రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టు చేయడం వివాదాస్పదంగా మారింది.

## నర్సింగ్ విద్యార్థులపై దూసుకెళ్లిన బొలెరో

**ఇద్దరు మృతి, పలువురికి గాయాలు**

**గద్వాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మఖ్తల్ కు చెందిన మహేశ్వరి (20), వనపర్తికి చెందిన మనీషా శ్రీ(21) అనే ఇద్దరు నర్సింగ్ విద్యార్థినులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరికొందరి విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డులోని రిక్వెస్ట్ బస్ స్టాప్ దగ్గర బస్సుకోసం ఎదురు చూస్తున్న గద్వాల నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలపైకి ఆకస్మాత్తుగా ఒక బొలెరా వాహనం వేగంగా దూసుకు వచ్చి విద్యార్థులను ఢీ కొడుతూ వేగంగా కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టింది. ఆ సమయంలో ఇద్దరు విద్యార్థినులను ఈడ్చుకొని కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి ఆగిపోయింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చనిపోగా మరికొందరికి గాయాలయ్యాయి.

వెంటనే స్పందించిన పోలీసు అధికారులు వారిని హుటాహుటిన గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెలే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. జిల్లా కలెక్టర్ బీ.ఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు లు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. వైద్యులకు సూచిస్తూ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.






అమృత్‌సర్ సమీపంలోని అట్టారీ వాఘా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద మంగళవారం భారత పౌరసత్వం ఉన్న తన కుమారుడిని తనతో పాటు పాకిస్థాన్ తీసుకు వెళ్తుండగా అధికారులు అడ్డుకోవడంతో భావోద్వేగానికి గురైన పాక్ మహిళ

# కాశ్మీర్‌లో 48 పర్యాటక ప్రాంతాల మూసివేత

**శ్రీనగర్, ఏప్రిల్ 29:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ము కశ్మీర్‌లో ఉన్న 87 పర్యటక ప్రాంతాల్లో 48 ప్రదేశాలను మూసివేశారు. ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని భద్రతా ఎజెన్సీల హెచ్చరికలతో జమ్ము కశ్మీర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కశ్మీర్ లోయలో కొంత మంది స్లీపర్ సెల్స్ చురుకుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు భద్రతావర్గాలు హెచ్చరించాయి. ఉత్తర, మధ్య, దక్షిణ కశ్మీర్ ప్రాంతాల్లో భారీ దాడులకు పాల్పడే అవకాశం ఉన్నట్లు ఇంటిలిజెన్స్ వర్గాలుఅప్రమత్తం చేసాయి. ముఖ్యంగా శ్రీనగర్, గండేర్బల్ ప్రాంతంలోని కాశ్మీరీపండిట్‌లు, అధికారులను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. వీరితో పాటు లోయలోని రైల్వే సిబ్బంది, మౌలిక సదుపాయాలపైనా దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. రైల్వే అధికారులతో పాటు సిబ్బంది తమ క్యాంపులు, బ్యారక్‌లను విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లవద్దని సూచించింది. ఇంటిలిజెన్స్ సమచారంతో అప్రమత్తమైన భద్రతాదళాలు, సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించాయి. ముఖ్యంగా గుల్మార్గ్, సోన్‌మార్గ్, దాల్ లేక్ లాంటి పర్యాటక ప్రాంతాల్లో భత్రతను పటిష్ఠం చేశారు.

యాంటీ ఫిదాయీన్ స్క్వాడ్స్‌తో పాటు జమ్ము కశ్మీర్ పోలీసులను మోహరించారు. వరుసగా ఐదో రోజూ కాల్పుల విరమణమరోవైపు భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ సరిహద్దు వెంబడి కాల్పుల కొనసాగుతున్నాయి. పాకిస్థాన్ సైన్యం వరుసగా ఐదో రోజు రాత్రి కూడా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కవ్వింపులకు దిగింది. అఖ్నూర్ సెక్టార్‌లోని నియంత్రణ రేఖ వెంబడి కాల్పులకు పాల్పడినట్లు మంగళవారం సైనిక వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 2829 రాత్రి సమయంలో కుప్వారా, బారాముల్లా జిల్లాలోని నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్ కాల్పులకు తెగబడినట్లు పేర్కొన్నాయి. దీన్ని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపాయి. అంతకుముందు రోజు పూంఛ్ సెక్టార్‌లో పాక్ ఆర్మీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. కాగా, ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యటకులు మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్, భారత్ మధ్య ఉదిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# నేడు టెన్త్ ఫలితాలు

>> పరీక్షలకు 5.06 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 99 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్‌ను ఎస్ఎస్‌సి బోర్డు అధికారులు మెమోల్లో ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. ఇక నుంచి 10వ తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులతో కలిపి మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా మెమోలో స్పష్టం చేయనున్నారు. వాటితోపాటు బోధనేతర కార్యక్రమాల(కో కరిక్యులర్ యాక్టివిటీస్)లో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా మెమోలో ముద్రించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**నేడు ఐసిఎస్ఈ టెన్త్ ఫలితాలు విడుదల**

ది కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్స్ (సిఐఎస్‌సిఈ) నేడు ఐసిఎస్ఈ టెన్త్ ఫలితాలను నేడు(బుధవారం) విడుదల చేయనుంది. ఉదయం 11 గంటలకు ఫలితాలను విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. ఉదయం 11 గంటలకు బోర్డు కార్యాలయంలో ఫలితాలను విడుదల చేయనున్నట్టు సిఐఎస్‌సిఈ ప్రకటించింది. ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ (ఐఎస్‌సి) 12వ తరగతి పరీక్షలను ఫిబ్రవరి 13 నుంచి ఏప్రిల్ 5 వరకు నిర్వహించగా.. ఐసిఎస్ఈ టెన్త్ క్లాస్ పరీక్షలను ఫిబ్రవరి 18 నుంచి మార్చి 27 వరకు నిర్వహించారు. ఈ రెండు పరీక్షల ఫలితాలను నేడు విడుదల చేయనుంది.

# నేడు విజయవాడకు ముఖ్యమంత్రి రేవంత్

## దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహానికి హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్29:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం విజయవాడ వెళ్లనున్నారు. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి ఆయన హాజరుకాబోతున్నారు. ఇక విజయవాడ పర్యటన కోసం ఉదయం 9-15 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్డు నుంచి బయల్దేరి వెళ్లనున్నారు. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణానికి చేరుకుంటారు. ఉదయం 10.50 గంటల నుంచి 11.30 గంటల వరకు ఆయన కల్యాణ మండపం నందు... దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించనున్నారు.విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు సిఎం రేవంత్‌రెడ్డి చేరుకోనున్నారు. కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమా తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సిఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. మరోవైపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేసిన రేవంత్‌రెడ్డి... దేవినేని ఉమాతో సన్నిహితంగా ఉండేవారు.ఆ తర్వాత పార్టీ మారి... తెలంగాణ సిఎం అయినా వారి మధ్య స్నేహ బంధం కొనసాగుతోంది. దీంతో మిత్రుడి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహానికి సిఎం రేవంత్ హాజరుకోబుతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఈ వివాహానికి హజరు అయ్యే అవకాశం ఉండటంతో... ఈ పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు కలుసుకునే అవకాశం ఉంది.

# ఆర్టీసీలో సమ్మె

>> అర్ధరాత్రి నుంచి బస్సులను బంద్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన సమ్మె పోస్టర్ జేఏసీ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఆర్‌టిసిలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, యాజమాన్యం విఫలమవడంతో గత్యంతరం లేక సమ్మెకు వెళ్లాల్సి వస్తోందని జేఏసీ నేతలు చెబుతున్నారు. తమ డిమాండ్లపై రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించకపోవడంతో.. మే 7వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించినట్టు జేఏసీ నేతలు ప్రకటించారు. సమ్మె నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 6 అర్ధరాత్రి నుంచి ఆటిసి బస్సులు బంద్ కానున్నాయి. ఆర్‌టిసి పరిరక్షణ, ప్రభుత్వంలో ఆర్‌టిసి విలీన ప్రక్రియ పూర్తి చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనవరి 27న ఇచ్చిన సమ్మె నోటీసుపై సంస్థ యాజమాన్యం, ప్రభుత్వం, లేబర్ కమిషనర్ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో సమ్మెకు సిద్ధమైనట్టు జేఏసీ నేతలు ప్రకటించారు. అయితే ఆర్‌టిసిలో పనిచేస్తున్న అన్ని సంఘాలు మే 7 నుంచి జరిగే సమ్మెలో పాల్గొనడం లేదు. కొన్ని సంఘాలు మాత్రమే ఈ సమ్మెలో పాల్గొంటున్నాయి. ప్రధానంగా ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్(ఈయూ) అధ్వర్యంలోని జేఏసీ అధ్వర్యంలో సమ్మె జరగనుంది.

# అందంగా మార్చండి

>> పోటీల్లో పాల్గొనేందుకు సుమారు 140 దేశాల నుంచి ప్రతిని ధులు రానున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం తెలిపారు. ఎయిర్ పోర్టు, అతిథులు బస చేసే హోటళ్లు, ఈవెంట్లు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు విభాగాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్‌లో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. మిస్ వరల్డ్ -2025 ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, పోలీస్ కమిషనర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 30-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
శు.తదియ మ.2.17
రోహిణి సా.4.22
వర్జ్యం రా.9.31-10.59
దు.ఉ.11.40-మ.12.31
శుభసమయం:ఉ.9.05-9.55, సా.4.30-5.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం. వస్తు సేకరణ.

**వృషభం :** ఉద్యోగాలలో ఒడిదుడుకులు ఎదురైన అధిగమిస్తారు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఉద్యోగయత్నాలు నత్తనడకన సాగుతాయి. ప్రయాణాలు.

**కర్కాటకం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. సోదరుల కలయిక.

**సింహం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వస్తుసేకరణ.

**కన్య :**వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు, హోదాలు పొందుతారు. వాహనసౌఖ్యం.

**తుల :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. వస్తువులు కొనుగోలు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. సన్నిహితుల నుండి సాయం అందుకుంటారు.

**కుంభం:** కుటుంబంలో ఎదురైన సమస్యలు పరిష్కారించుకుంటారు. ఉద్యోగాలలో మరింత అనుకూలత.

**మీనం :**అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు, వస్త్ర లాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కమీషన్ల కోసమే 'కాళేశ్వరం'..

>> మంగళవారం ప్రాజెక్టు లోపాలకు సంబంధించి నేషనల్ సేఫ్టీ డ్యామ్ అథార్టీ ఇచ్చిన నివేదికను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సచివాయంలో మీడియా ప్రతినిధులకు వివరించారు. ప్రజాధనం వృధా చేసిన అధికారులు నుంచి వారికి సహకరించిన నాటి ప్రభుత్వ పెద్దల వరకు ఎవర్ని విడిచి పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ అంశంపై క్యాబినెట్ కమిటీ ఏర్పాటు చేసి ప్రణాళికా బద్ధంగా ముందుకు పోవడమే కాకుండా చట్టపరంగా కూడా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణం మొదటి నుంచి లోపాల మయం కావడంతోనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రాజెక్టు డిజైన్, నిర్మాణంలో సీరియస్ లోపాలు ఉన్నాయని, అందువల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ స్పష్టమైన రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా సిగ్గుతో తలదించుకుని క్షమాపణలు చెప్పాల్సిందిపోయి అసలు ఎన్డీఎస్ఏ రిపోర్టునే బిఆర్ఎస్ తప్పుబడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌డిఏ రిపోర్టు ఆశామాశీ రిపోర్టు కాదని, అది పార్లమెంట్‌లో చట్టరూపం దాల్చిందని, దానికి బిఆర్ఎస్ కూడా మద్దతుల పలికిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం లోపం, ఆపరేషన్ అండర్ మెయింటెనెన్స్ లోపాలతో మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయిందని ఎన్డీఎస్ఏ రిపోర్టు స్పష్టం చేసిందని చెప్పారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంత ఘోరమైన మానవ నిర్మిత విపత్తును సృష్టించి అపఖ్యాతిని మూటగట్టుకున్న గత ప్రభుత్వ అసమర్థతను ఈ నివేదిక స్పష్టంగా వివరించిందన్నారు. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో లోపాలు ఉన్నాయని ఈ నివేదిక స్పష్టం చేసిందని మంత్రి తెలిపారు. డీపీఆర్ తయారీకి తగిన సమయం ఇవ్వకుండా హడావుడి చేశారని, దాంతో పనితనంపై గత ప్రభుత్వం రాజీపడిందని నివేదిక స్పష్టం చేసిందన్నారు. డిపిఆర్‌లో పేర్కొన్న ద దానికి భిన్నంగా బ్యారేజీల నిర్మాణ సమయంలో అసాధారణమైన, గణనీయమైన మార్పులు జరిగాయని, నిర్మాణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థలాన్ని వరుసగా 2.2 కి.మీ. 5.4 కిలోమీటర్లు దిగువకు మార్చారని తెలిపారు. ఈ రెండు బ్యారేజీల కొత్త ప్రదేశాలు నది పరీవాహక మట్టానికి దిగువన ఉండటం చాలా అసాధారణమని, దీంతో అన్నారం బ్యారేజీకి ఎగువన భారీగా ఇసుక మేటలు వేశాయని నివేదిక పేర్కొన్నదని చెప్పారు. మూడు బ్యారేజీలలో షీట్ పైల్స్ స్థానంలో సీకెంట్ పైల్స్ వచ్చాయని సీబీఐపీ మార్గదర్శకాల ప్రకారం జియోటెక్నికల్ పరిశోధనల కోసం 85 బోర్ హోల్స్ అవసరం కాగా కేవలం 6 బోర్ హోల్స్ మాత్రమే తవ్వారన్నారు. సీడీవోపై అధికారంలో ఉన్నవాళ్లు నిరంతర జోక్యం చేసుకున్నట్లు నివేదిక స్పష్టం చేసిందన్నారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని మంత్రి ఆరోపించారు. అందుకే అంచనాలు భారీగా పెంచారన్నారు. రూ.80 వేల కోట్ల అనుమతులు తీసుకుని లక్ష కోట్లు ఖర్చు చేశారన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ మొదటి నివేదిక ఇచ్చిందని, ఇప్పుడు వచ్చిన తుది నివేదికలోనూ ఇదే విషయం వెల్లడించిందని ఉత్తమ్ వివరించారు. మేడిగడ్డ ప్రారంభానికి ముందే ప్రాజెక్టులో లోపాలు బయటపడ్డాయని, కానీ బీఆర్ఎస్ ఒప్పుకోలేదని, దీంతో తీవ్ర నష్టం జరిగిందన్నారు. తమ్మిడిహెట్టిని కాదని మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించడమే ప్రధాన లోపం అని ఎన్డీఎస్ఏ చెప్పిందన్నారు. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చిందని ఉత్తమ్ తెలిపారు. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు వంటివి ఏమీ చేయలేదన్నారు. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. తమ్మిడిహట్టి మార్పు వల్లే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు నష్టం జరిగిందని ఉత్తమ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ప్రాజెక్టు నిర్మాణం, కూలిపోవడం జరిగిందన్నారు. ఈ సంఘటతో తెలంగాణకు తీవ్ర ఆర్థిక నష్టం జరిగిందన్నారు. అంతే కాకుండా తాము సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి నిర్మాణానికి కేంద్రాన్ని అనుమతులు కోరితే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లోపాలను సాకుగా చూపి సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదన్నారు.దీన్ని బట్టే మనకు కేంద్రం వద్ద ఎంత మంచి పేరుందో అర్థం అవుతుందన్నారు.

# పాక్‌కు మరో షాక్

>> కఠిన నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇండియాపై పాక్ ఆంక్షలకు దిగింది. ఈ క్రమంలో తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలను బ్యాన్ చేసింది. ఇదేక్రమంలో కేంద్రం కూడా ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. పాక్ ఎయిర్‌లైన్లకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు అని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించారు. ఒకవేళ భారత ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటే అది పాక్ ఎయిర్‌లైన్లపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పాకిస్థాన్ ఫ్లైట్స్ సింగపూర్, థాయ్‌లాండ్, మలేసియా తదితర దేశాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు ఇండియా బ్యాన్ చేస్తే... దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణ సమయంలో పెరగడంతో పాటు నిర్వహణ వ్యయం కూడా తడిసి మొపెడవుతోంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాక్ విమానయాన సంస్థలకు ఇది మరింత భారంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, భారతమానాలపై తమ గగనతలంలో ప్రవేశించకుండా నిషేధం విధించిన పాక్ ఇప్పటికే భారీగా నష్టపోతున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వల్ల మనకంటే కూడా దాయాది దేశానికే ఎక్కువ ఆర్థిక నష్టమని నిపుణులు అంటున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800కి పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు కొనసాగించేవి. ఇందుకోసం ఓవర్‌ఫ్లైట్ ఫీజు కింద పాక్ రోజుకు 1లక్ష 20వేల డాలర్లు వసూలు చేసేది. ఇప్పుడు ఆ మొత్తాన్ని పాక్ నష్టపోవాల్సిందే. ఇపుడు భారత్ నిషేధం వల్ల దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలు మళ్లించాలి. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతోపాటునిర్వహణ అదనపుభారం అవుతుంది. ఇప్పటికే ఆర్తిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన పాక్ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది. ఇటీవలి ఉద్రిక్తతల్లో పాక్ గగనతలాన్ని మూసివేసింది. భారత ఎయిర్‌లైన్లు ప్రత్యామ్నాయ మార్గాల్లో విమాన సర్వీసులు నడుపుతున్నాయి. భారత్‌నుంచి పాక్‌గగనతలం మీదుగా వారానికి 800కిపైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలుసాగించేవి. ఇందుకోసంఓవర్‌ఫ్లైట్‌ఫీజుకింద పాక్ రోజుకు 1.20 లక్షల డాలర్లు వసూలుచేసింది. ఇపుడు పాకిస్తాన్ ఆ మొత్తం నష్టపోతున్నది. పుల్వామా ఉగ్రదాడి తర్వాత పరిణామాల్లోకూడా ఐదునెలలపాటు పాక్ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విదించింది. అప్పట్లో ఆదేశం 10 కోట్ల డాలర్లపైగా నష్టపోయింది.




ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో మంగళవారం భువనేశ్వర్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారమ్ మీద స్నైఫర్ డాగ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది.

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

>> సాయుధ దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందన్నారు.ఉగ్రదాడిపై ప్రతిస్పందించే విషయంలో అనుసరించాల్సిన పద్ధతులు లక్ష్యాలు, సమయాన్ని నిర్ణయించే విషయంలో సైన్యానికి పూరినత స్వేచ్ఛ ఉందన్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం సందర్భంగా ప్రధానిమోడీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దుల్లో నెలకొన్ని పరిస్థితులపై ప్రధానిమోడీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటుచేసారు. సుమారు గంటన్నరపాటు సాగిన ఈభేటీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్,జాతీయ భద్రతాసలహాదారు అజిత్ దోబాల్, సిడిఎస్ అనిల్‌చౌహాన్, ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది,నేవి చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్‌లుపాల్గొన్నారు. సమావేశంలో పాక్‌ను ప్రస్తావించిన మోడీ ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలోకి తొక్కేసానతమని స్పష్టంచేసినట్లు తెలుస్తోంది. వారికి ఊహకందని రీతిలో చర్యలు ఉండాలని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తం అవుతున్నవేళప్రధానిమోడీ మాటలు వీటికి మరింతబలాన్ని చేకూరుస్తున్నాయి. మరోసారి భద్రతా రంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం అవుతోంది. వారంరోజుల వ్యవధిలోనే రెండోసారి కేబినెట్ భేటీ అవుతోంది. తర్వాత మోడీఅధ్యక్షతన రాజకీయవ్యవహారాల కేబినెట్ కమిటీసమావేశం కానున్నది.వీటిలో సిసిఎస్‌లోని ఐదుగురుసభ్యులతోపాటు రవాణా, ఆరోగ్య, వ్యవసాయ రైల్వేమంత్రులు కూడా ఉన్నారు. కీలకభేటీలుజరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధానిమోడీ సమావేశం ఏర్పాటుచేయడం ఉత్కంఠకు దారితీస్తోంది. 2016లో ఊరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడిభారత సైన్యం మెరుపుదాడులుచేసింది. తర్వాత 2019లో సిఆర్‌పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలోజరిగిన దాడి అనంతరం భారత సైన్యం మెరుపుదాడులుచేసిన సంగతి తెలిసిందే.

# దేశవ్యతిరేక శక్తులపై స్పైవేర్ ప్రయోగిస్తే తప్పేంటి?

>> వ్యవహారం ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌర సమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగిఉండటం తప్పులేదని ఈ సందర్భంగా కోర్టు స్పష్టంచేసింది. అయితే ఆ స్పైవేర్‌ను ఎలా, ఎవరిపై వినియోగించారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.ఈసందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ పెగాసస్ స్పైవేర్‌ను తను ఉపయోగిస్తోందా లేదా అనే విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై సాంకేతిక నిపుణుల బృందం దర్యాప్తు జరిపి నివేదిక ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకు ఆ నివేదిక ఊసే లేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఆ నివేదికను వెంటనే బయటపెట్టాలని కోరారు. దాంతో ధర్మాసనం స్పందిస్తూ దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే తప్పేముంది. అయితే దాన్ని ఎవరిపైన వినియోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా దేశ వ్యతిరేక శక్తులపై దాన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. కానీ జాతి వ్యతిరేక శక్తులకు, ఉగ్రవాదులకు గోప్యత హక్కు ఉండదు. సామాన్య పౌరుల గోప్యతకు మాత్రం మేం తప్పకుండా రక్షణ కల్పిస్తాం అని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావించింది. ప్రస్తుతం దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసని, మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే వారికి సమాచారం అందిస్తాం. అంతేతప్ప వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదు అని ధర్మాసనం పేర్కొంది.

# 'ఎప్‌సెట్'కి 93% విద్యార్థులు హాజరు

>> నిర్వహించగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగలేదు. ఎప్ సెట్-2025 పరీక్షల సరళిని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, జేఎన్‌టియూ విసి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, ఎప్ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ పరిశీలించారు. ఎప్ సెట్‌లో భాగంగా అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నేడు(బుధవారం) కూడా నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 112 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించ లేదు. మంగళవారం నుంచి ప్రారంభమైన ఎప్ సెట్ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన పరీక్షలకు 28,834 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో26,741 మంది పరీక్షలకు హాజరయ్యారు.

పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 92.74 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక మధ్యాహ్నం సెషన్‌లో 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన పరీక్షలకు 28,830 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 26,964 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 93.53 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతి ఇచ్చారు. నేడు కూడా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష కొనసాగనుంది. మే 2 నుంచి 4 వరకు ఇంజనీరింగ్ పరీక్ష నిర్వహించనున్నారు. ఎప్‌సెట్‌కి 3,06,796 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 2 నుంచి 4 వరకు జరిగే ఇంజనీరింగ్ పరీక్షలకు 124 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈసారి మొదటిసారిగా విద్యార్థులకు జారీ చేసిన హాల్ టికెట్లపై క్విక్ రెస్పాన్స్(క్యూఆర్) కోడ్‌ను ముద్రించారు. క్యూఆర్ కోడ్ మూలంగా విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను తెలుసుకోవడం సులభతరం అయింది.

# విద్యుత్ చార్జీల పెంపు లేదు

>> ఆదాయ, వ్యయ అంచనాలకు సంబంధించి ఎఆర్ఆర్‌లను మంగళవారం కమిషన్ మార్పులు, చేర్పులతో మోదం తెలిపింది. ఈ రెండు విద్యుత్ పంపిణీ సంస్థలు రూ.65,849.74 కోట్ల రూపాయలకు ప్రతిపాదించగా, ఇందులో ఎస్పీడీసీఎల్ రూ.46,035.41 కోట్లతోను, ఎన్పీడీసీఎల్ రూ.19,849.74 కోట్లతో ఎఆర్ఆర్‌లను సమర్పించాయి. అయితే ఇందులో రూ.58,628.09 కోట్లకే కమిషన్ ఆమోదించింది. ఎస్పీడీసీఎల్ చేసిన ప్రతిపాదనల్లో రూ.41,128.21 కోట్లకు, ఎన్పీడీసీఎల్ చేసిన మొత్తంలో రూ.17,499.87 కోట్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మొత్తంగా రెండు డిస్కలకు గాను విద్యుత్ కొనుగోలు నిమిత్తం రూ.46,350.33 కోట్లను వ్యయం చేయనున్నాయి. ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ చార్జీలల కింద రూ.2,412 కోట్లు, పంపిణీ ఖర్చుల నిమిత్తం రూ.7,644.85 కోట్లుకు ఆమోదం తెలిపింది. ఇక డిస్కంల రెవెన్యూ విషయానికి వస్తే ఎఆర్ఆర్ రిటైల్ ద్వారా రూ.58,628.09 కోట్లు కాగా, ఇందులో టారీఫ్ ద్వారా రూ.45,451.58 కోట్లు, క్రాస్ సబ్సిడీ కింద రూ.36.54 కోట్లు, అదనపు చార్జీల ద్వారా రూ.17.92 కోట్లు, మొత్తంగా రెండు డిస్కంలకు విద్యుత్ బిల్లులు తదితర వాటి ద్వారా రూ.45,506.04 కోట్ల సమకూరనుంది. ఇక డిస్కంలు ప్రతి పాదించిన ఆదాయ అంతరాయం రూ.13,499.41 కోట్లను ప్రభుత్వం సబ్సిడీ కింద సమకూరనుంది.

ఈ సబ్సిడీ గత 2024-25 కంటే 17.4 శాతం చొప్పున రూ.1,999.89 కోట్లు ఎక్కువ కావడం విశేషం. ఈ సబ్సిడీలో గృహలక్ష్మి తదితర గృహోపయోగానికి వినియోగించే ఎల్‌టి విద్యుత్ నిమిత్తం రూ.1,896.81 కోట్లు కాగా, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సబ్సిడీగా రూ.11,602.60 కోట్లను ప్రభుత్వం భరించనుంది. కాగా డిస్కంలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా విద్యుత్ నియంత్రణ కమిషన్ స్పష్టం చేసింది.

దీని వలన తెలంగాణ ప్రభుత్వం అన్ని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను నిర్ధారించడం అనే తన లక్ష్యాన్ని చేరుకోగలుగుతుందని వెల్లడించింది. అదే సమయంలో అర్హత కలిగిన గృహ మరియు వ్యవసాయ వినియోగదారులందరికీ అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుందని పేర్కొంది.



## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, డిప్యూటీసీఎం భట్టితో నూతన సిఎస్ రామకృష్ణారావు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 29:** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ రామకృష్ణా రావు నియమితులైన విషయం తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజభవన్‌లో మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు రామకృష్ణారావు ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణా రావుకు డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు.

## స్వదేశానికి వెళ్లిన నలుగురు పాక్ పౌరులు

### అక్రమంగా ఉన్న పాక్, బంగ్లాదేశీయుల కోసం ఆరా

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్ర దాడి తరువాత దేశంలో స్వల్పకాలిక వీసాలపై భారత్‌కు వచ్చిన పాక్ పౌరులను మంగళవారం లోగా దేశం వీడాలని కేంద్రం ఆదేశించిన నేపథ్యంలో హైదరాబాద్‌లో వైద్యం కోసం వచ్చిన నలుగురు పాకిస్తానీయులు తమ దేశానికి వెళ్లిపోయారు. వీరు ఇటీవలే హైదరాబాద్‌కు వచ్చి పాతబస్తీలో ఉండగా పహల్గాం ఉగ్ర దాడి తరువాత కేంద్రం ఆదేశాల మేరకు వీరికి పోలీసు శాఖ నోటీసులు జారీ చేయడం తెలిసిందే. పోలీసుల ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో వున్న నలుగురు సోమవారం వాఘా మార్గంలో పాకిస్తాన్‌కు వెళ్లిపోయారు. ఈ విషయాన్ని హైదరాబాద్ స్పెషల్ బ్రాంచి అధికారులు అధికారికంగా వెల్లడించారు. కాగా మరో 209 మంది పాక్ పౌరులు దీర్ఘకాలిక వీసాలపై తెలంగాణలో వున్నట్లు అధికారులు తెలిపారు. దీర్ఘకాలిక వీసాలపై భారత్‌కు వచ్చి తెలంగాణలో వున్న వారు ఏం చేస్తున్నారనే దానిపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. వారి వెనుక ఎవరైనా ఉన్నారా? వీరేమైనా అక్రమాలకు పాల్పడుతున్నారా? అసలు వీరు ఎందుకు భారత్‌కు వచ్చారు? వచ్చిన పని కాకుండా మరేమైనా పని చేస్తున్నారా? అనే అంశాలపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో అక్రమంగా వుంటున్న పాక్, బంగ్లాదేశీయుల కోసం పోలీసు శాఖ ఆరా తీస్తోంది. గడచిన వారం రోజుల వ్యవధిలో ఇద్దరు బంగ్లాదేశీయులు అక్రమంగా వుంటూ పట్టుబడడం తెలిసిందే. వీరి సంఖ్య మరింత వుండే వీలుందని సమాచారం అందుతుండడంతో పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. బంగ్లాదేశీయులతోపాటు పాక్‌కు చెందినవారు కూడా అక్రమంగా వుంటున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు గాలింపును ముమ్మరం చేశారు.


## అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్

### తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీపై అక్కసు వెళ్లగక్కారని అన్నారు. అధికారం లేకుండా 15 నెలలు అయ్యేసరికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. వాళ్ళు అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలో చేసి చూపించిందని, తాము చేసిన 27 అభివృద్ధి పనులపై గాంధీభవన్‌లో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలు అధికారం ఇచ్చిన ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం కెసిఆర్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఎస్సి,ఎస్టీ మైనార్టీల 12 శాతం రిజర్వేషన్ల ఊసే బిఆర్ఎస్ హయాంలో ఎత్తలేదని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ సెషన్‌కు మీ పిల్లలు, కెటిఆర్, హరీష్ రావు ఇంకా ఎవరైనా ఉంటే బూస్ట్, హార్లిక్స్, డ్రైవర్లు ఇస్తామన్నారు. అసెంబ్లీకి రాకుండా తన పిల్లలు వస్తారని కెసిఆర్ మాట్లాడుతున్నారని, వారి పిల్లలు కెటిఆర్, హరీష్ రావులు అసెంబ్లీలో రేవంత్‌కు మాస్టూ ప్యాంట్లు తడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## పంట దెబ్బతిని ఇరువురు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** సాగు కలిసి రాక రాష్ట్రంలోని మరో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. చేతకు సాగు నీరందక పంట ఎండటంతో సూర్యాపేట జిల్లాలో ఒకరు, దిగుబడులు రాక అప్పులు తీర్చలేక మెదక్ జిల్లాలో మరొకరు బలవన్మరణానికి పాల్పడ్డారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం మేగ్యతండాకు చెందిన అంగోతు నాగేశ్వర్‌రావు (38) రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశాడు. నీళ్లు లేక పంట ఎండిపోయింది. దీంతో వ్యవసాయానికి తెచ్చిన అప్పులు తీరే మార్గం కనిపించక ఈ నెల 21న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మరణించాడు. అదేవిధంగా మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లికి చెందిన లింగాపురం సురేష్ (30) అప్పు తీర్చే మార్గం కానరాక సోమవారం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న స్టేట్ నోడల్ అధికారి దివ్య.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 308

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 308 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 104 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 44 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 65 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 77 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. మైనార్టీ గురుకుల పాఠశాలల సొసైటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాభవన్‌కు వచ్చారు. వారి సమస్యలపై దివ్య దేవరాజన్ సంబంధిత శాఖాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సిఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# మజ్లిస్‌ను ఎదుర్కొనే సత్తా బిజెపికే ఉంది

### యుపిఎ హయాంలో పేలుళ్లు, కర్ఫ్యూలు, మతకల్లోలాలు, ఉగ్రవాదంతో ఇబ్బందులు

### పహల్గాం ఉగ్రవాద ఘటనను భారత్‌తోపాటు ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి

### రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మజ్లిస్ పార్టీని ఎదుర్కొనే ఘనత బిజెపికి మాత్రమే ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునిల్ బన్సల్ హాజర య్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా మజ్లీస్‌ను ఎదుర్కొనే శక్తి బిజెపికి మాత్రమే ఉందని స్పష్టమైన సంకేతం తెలంగాణ ప్రజలకు, హైదరాబాద్ నగర ప్రజలకు సందేశం ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి, భారతీయ జనతా పార్టీ మధ్య ప్రధాన పోటీ ఉంటుందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అరికట్టే ప్రయత్నం చేశారన్నారు. యూపిఏ హయాంలో దేశంలో అనేక ప్రాంతాల్లో బాంబు పేలుళ్లు, కర్ఫ్యూలు, మతకల్లోహాలు, ఉగ్రవాద సంబంధిత కార్యక్రమాలు జరిగేవని అన్నారు. హైదరాబాద్ నగరంలోని లుంబిని పార్కులో, కోఠిలోని గోకుల్‌చాట్‌లో, ఎల్బీనగర్‌లో కూడా బాంబు పేలుళ్ల ఘటనలు జరిగాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టెర్రరిజంపై జీరో టోలరెన్స్" విధానాన్ని అవలంభిస్తూ ఉగ్రవాదాన్ని అరికట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. 2019లో ఆర్టికల్ 317 తొలగించిన తర్వాత జమ్ము కశ్మీర్‌లో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. పోలీసులపై రాళ్లు రువ్వడం వంటి ఘటనలు తగ్గాయి. శాంతిసామరస్యం ఏర్పడిందని, అయితే ఇది పాకిస్థాన్‌కు కంటగింపుగా మారిందన్నారు. జమ్ము కశ్మీర్‌లో 75 సంవత్సరాల తర్వాత బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందని అన్నారు. భారతదేశంలో జమ్ము కశ్మీర్ అంతర్భాగంగా ప్రపంచమంతా అంగీకరిస్తుందన్నారు. అయితే, ఇది మన దేశంలోని కొన్ని అంతర్గత శక్తులకు ఇష్టంలేదని, జమ్ము కశ్మీర్ మాదేననేలా మాట్లాడుతున్న పాకిస్తాన్‌కు కూడా ఇష్టం లేదన్నారు. అందుకే, భారతదేశంలోని శాంతిని, సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పాకిస్తాన్‌లోని అంతర్గత సమస్యలను ఎదుర్కోలేక, దేశ ప్రజలకు తిండి, ఉపాధి కల్పించలేక, దృష్టిని మరల్చడానికి జమ్మూ-కశ్మీర్‌లో మరోసారి బాంబుదాడులను ప్రేరేపించేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఇటీవల పెహల్గామ్‌లో అమాయక హిందువులను వారి కుటుంబ సభ్యుల ఎదుటే అతికిరాతకంగా ఉగ్రవాదులు కాల్చిచంపారన్నారు. భారతదేశ ప్రజలే కాకుండా ప్రపంచ దేశాలు పెహల్గామ్ ఉగ్రవాద ఘటనను ఖండిస్తున్నాయని అన్నారు. ఉగ్రవాద దాడికి సంబంధించి బాధితులకు న్యాయం చేసేలా, దోషులను శిక్షించేలా చర్యలు తీసుకుంటామని భారత ప్రభుత్వం, స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారని తెలిపారు. ఈ నేపథ్యంలో మనమంతా దేశ ప్రజలందరినీ సంఘటితం చేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, రక్తపాతానికి వ్యతిరేకంగా ప్రజల మద్దతు కూడగట్టి దేశంలో శాంతి, సామరస్యంతో ఉండేలా ముందుకెళ్లాలటూ పిలుపునిచ్చారు. గ్రామగ్రామన ప్రజలందరూ రాజకీయాలు, కులాలకతీంగా ఏకమై పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద ఘటనకు వ్యతిరేకంగా స్పందిస్తున్నారని, బిజెపి రాష్ట్రస్థాయి సమావేశంలో మనమందరం పెహల్గామ్ ఉగ్రవాద సంఘటనకు వ్యతిరేకంగా తీర్మానం ఆమోదించడం జరిగిందన్నారు. ఉగ్రవాదులకు శిక్షపడాలని మనమంతా కోరుకుందామన్నారు.

# గిరిజన కళలపై వేసవి శిబిరం

### గిరిజన గురుకుల సంస్థల కార్యదర్శి సీతాలక్ష్మి




**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షసంస్థలో గిరిజన కళలపై పాఠశాల విద్యార్థుల కోసం వేసవి శిబిరం ప్రారంభమైంది. మే 7వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాన్ని హైదరాబాద్‌లో గిరిజన గురుకుల సంస్థల కార్యదర్శి సీతాలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఇంట్లో ఉంటూ సెల్ ఫోన్లు వాడుతూ ఉండడం వల్ల ఆరోగ్యం, మనసు రెండూ చెడిపోతాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ గిరిజన కళా వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీన్ని అరుదైన అవకాశంగా తీసుకొని గిరిజన కళలు, సంస్కృతిపై అవగాహన, సాధికారత పెంచుకోవాలని సూచించారు. ఇక తొలిసారి గిరిజన కళలపై హైదరాబాద్ లో వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్న గిరిజసాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న గిరిజ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే గిరిజన కళలను అభివృద్ధి పరుచు కున్నామన్నారు. గిరిజన సహకార సంస్థ జనరల్ మేనేజర్ సీతారామ్ సంస్థ మార్కెట్లోకి తెచ్చిన గిరిజన ఆహారం ప్రత్యేక విలువల గురించి చెప్పి విద్యార్థులకు, తల్లి దండ్రులకు అందజేశారు. గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ వి. సముజ్వల రానున్ననిమిది రోజులలో విద్యార్థులు ఏఏ కళలను నేర్చుకో నున్నారో వివరించారు. తెలంగాణ గిరిజన సంస్కృతి, కళల ప్రాధాన్యం, వాటిని ఎలా నేర్చుకోవాలో వివరిస్తూ గిరిజన మ్యూజియం క్యురేటర్ ద్యావనపల్లి సత్య నారాయణ వెల్లడించారు.

# డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి

### ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి ఎమ్మెల్సీ మల్క కొమరయ్య వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** డిఎస్‌సి-2003 ద్వారా నియమించబడిన ఉపాధ్యా యులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయా లని కరీంనగర్- నిజామాబాద్-ఆదిలా బాద్- మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆయన మంగళవారం విజ్ఞప్తి చేశారు. భారత ప్రభుత్వ మెమో నెం. 57/04/2019, మెమో నెం. 57/5/2021లను ప్రస్తావిస్తూ వారి తదుపరి నియామకాలతో సంబంధం లేకుండా జనవరి 1, 2004కి ముందు నియామక నోటిఫికేషన్లు జారీ చేయబడిన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం పాతపెన్షన్ పథకాన్ని విస్తరించిందని ఎమ్మెల్సీ కొమురయ్య లేఖలో పేర్కొన్నారు. అలాగే డిసెంబర్ 22, 2003కి ముందు ప్రకటించిన ఖాళీల నుండి ఎంపిక చేయబడిన ఉద్యోగులు ఓల్డ్ పెన్షన్ స్కీమ్(ఓపిఎస్) కింద ప్రయోజనాలకు అర్హులని స్పష్టం చేయబడిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో డిఎస్‌సి-2003 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకి .. ఈ నియా మకాలు 2004కి ముందు ఖాళీలను భర్తీ చేయడానికి ఉద్దేశించినప్పటికీ, విధానపరమైన పరిపాలనాపరమైన జాప్యాల నేపథ్యంలో జనవరి 1, 2004 తర్వాత వారికి నియామకాలు పూర్త య్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. తెలంగాణ రాష్ట్రం ఈ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయలేదన్నారు. దీంతో డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తూ.. అన్యాయానికి గురవుతు న్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో డిఎస్‌సి-2003 ద్వారా నియాకమైన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ పథకాన్ని విస్తరించడానికి అవసరమైన ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని ఎమ్మెల్సీ కొమురయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రిటైర్డు ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలి

### తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ధర్నాలో పలువురు నేతల డిమాండ్



ధర్నాలో నినాదాలు చేస్తున్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నేతలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రిటైర్డు ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మాజీ ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డి, టిజిఈజేఏసీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు పోతుల నారాయణరెడ్డి అధ్యక్షతన పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ 13లక్షల మంది ఉద్యోగ పెన్షనర్లు తమ సమస్యలను పరిష్కారం చేస్తారనే నమ్మకంతో ఓటువేసి, ఈ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం తక్షణమే పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షం వారు మనసు మార్చుకునే ప్రమాద ముందని హెచ్చరించారు. నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయలేని విధంగా కేంద్రం ఆదేశాలిస్తోందని, సీపీఎస్‌ను రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు అనకుండా చేస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా భావావేశాలు రెచ్చగొట్టే పనులు మానుకోవాలని హితవు పలికారు. సిఐటియూ నాయకులు వి.ఎస్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగుల, పెన్షనర్ల, కార్మికుల సంక్షేమం కోసం పనిచేయటం లేదని, కేవలం కార్పో రేట్లు, కాంట్రాక్టర్ల కోసమే పనిచేస్తోందని ఆరోపించారు. సీనియర్ నాయకులు ఎం.ఎస్.రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు రావల్సిన బెనిఫిట్లు చెల్లించకపోవటం న్యాయం కాదన్నారు. పూర్వ ఎన్‌జీవో నాయకులు యూ.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగ సంఘాలను చీల్చి, నాయకులను తమ ఆధీనంలో పెట్టుకుంటున్నారని, సంఘాలన్నీ కలిసి ఉద్యమం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని స్పష్టం చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు పోతుల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఎం.నరహరిలు మాట్లాడుతూ మార్చి 2024 తరువాత రిటైర్ అయిన వారికి ఏడాది గడిచినా బెనిఫిట్లు చెల్లించకపోవటం దారుణమన్నారు. ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎల్.అరుణ, సీనియర్ నాయకులు కమల కుమారి, డిప్యూటి జనరల్ సెక్రటరీ సీతారాం, రాష్ట్ర నాయకులు ప్రభాకర్ నాయర్, మచ్చా రంగయ్య, కే.నాగేశ్వర్‌రావు, స్వరాజ్ కుమార్, బ్రహ్మయ్య, లక్ష్మీనారాయణ, జనార్ధన్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

### కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా శాంతిచర్చలు జరపాలి

### వామపక్ష పార్టీలు డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఆదివాసీ జాతిని హననంచేస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయడంతో పాటు తక్షణమే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా శాంతిచర్చలు జరపాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. హైదరాబాద్ సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూం భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సాధినేని వెంకటేశ్వర్‌రావు, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె.జి. రాంచందర్, ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఆర్‌ఎస్‌పి రాష్ట్ర కార్య దర్శి ఎ.జానకి రాములు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, ఎస్ యుసిఐ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ప్రసాద్ మీడియాతో మాట్లాడారు.

దాదాపు 20 వేల మంది పోలీసు బలగాలతో కర్రెగుట్టను చుట్టుముట్టి నరమేధం సృష్టించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశాయి. వెంటనే కర్రెగుట్టల నుంచి పోలీసు క్యాంప్ ఎత్తివేయాలని కోరాయి.

మావోయిస్టులు అడవులను గానీ, అక్కడ ఉన్న సంపదను కానీ స్వాధీనం చేసుకో లేదని, అమాయక ప్రజలైన ఆదివాసీల హక్కులు, వారి రక్షణ కోసం మాత్రమే పోరాడు తున్నారన్నారు. కానీ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం ఆ సహజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడంలో భాగంగా వారిని తుద ముట్టిస్తుండడం తీవ్ర అభ్యంతర కరమన్నారు. మావోయిస్టుల పేరుతో అడువుల్లో వారిని కాల్చి చంపుతూ, అర్బన్ నక్సలైట్ల పేరుతో మేధావులైన వరవరరావు, ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వారిని అక్రమంగా జైళ్లలో నిర్బంధించి తీవ్ర మానసిక క్షోభకు గురిచేసి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎవరూ ఊహించలేని పరిస్థితులు నేడు దేశంలో నెలకొన్నాయని, స్వాతంత్రం రాకముందు కూడా సాయుధ పోరాటం జరిగిందని, అప్పుడు కూడా ఇప్పుడున్న పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయి స్టులతో భేషరతుగా చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మే 2న హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్ లో సదస్సును నిర్వహించనున్నట్లు వామపక్ష పార్టీల నేతలు తెలిపారు.

## రాష్ట్రంలో 104 కొత్త 33/11 కెవి సబ్‌స్టేషన్లు

### ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి వరుణ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 104 కొత్త 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి తెలిపారు. ఇందుకుగాను సుమారు 250 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనాగా వెల్లడించారు. అంతేకాకుండా 133 కేవీ సామర్థ్యం కలిగిన 5 పెద్ద విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ మేరకు హన్మకొండ జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 1,504 సబ్ స్టేషన్లకు ఇంటర్లింకింగ్ వ్యవస్థ త్వరలో పూర్తవుతుందన్నారు. తద్వారా నిరంతర విద్యుత్ అందనుందని పేర్కొన్నారు. ఓవర్‌లోడ్, డీటీఆర్, కెపాసిటీ ఇతర సమస్యలపై సిబ్బంది తక్షణమే పరిష్కరిస్తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారని తెలిపారు. సాగుకు నోచుకోని భూముల రైతులు సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తే ఎంతో లాభాదాయకంగా ఉంటుందని సూచించారు.

## జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ గడువు పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 29:** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ప్రస్తుత గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. దీంతో ఈ యేడాది మే 31వరకు గడువు పెంచుతూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 100 రోజుల్లో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని తొలుత 2024 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ఆయా కారణాలతో విచారణ కంటిన్యూ అవుతూ ఉంది. ఇప్పటికే పలు సందర్భాల్లో గడవు పొడిగించిన ప్రభుత్వం మళ్లీ గడువు పెంచింది. ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. దాదాపు 90శాతం నివేదిక సైతం కమిషన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. తుది దశ విచారణలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కొంతమంది పెద్ద నాయకులను కూడా పిలిచే అవకాశముందని తెలుస్తోంది.

## మే 2నుండి మొగలిచెర్ల దత్తాత్రేయ ఆరాధన మహోత్సవాలు



**తిరుపతి,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో కొలువైన దత్తాత్రేయస్వామి ఆరాధన మహోత్సవాలు మూడురోజులు వేడుకగా జరగనున్నాయని ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ ఆరాధన మహోత్సవాల్లో మేనెల 2వతేదీ శుక్రవారం సాయంత్రం గ్రామోత్సవం, 3వతేదీ శనివారం కలశోత్సవం, స్వామివారి అభిషేకాలు, 4న ఆదివారం దత్తదీక్షాపరులచే పండరీ భజనలు, దత్త ఆరాధన ఉంటుందన్నారు. ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉచిత భోజన వసతి ఏర్పాటుచేయబడుతుందని తెలిపారు. భక్తులు దత్తాత్రేయ స్వామి బృందావనం దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆరాధన మహోత్సవాలకు సంబంధించి 9908973699, 9182882632నంబర్‌లకు సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

## నేటి నుండి రామానుజుల అవతార మహోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నేటి నుండి మేనెల 2వతేదీ వరకు భగవద్ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరగనున్నాయి. తిరుపతి అన్నమాచార్యకళామందిరంలో మూడురోజులపాటు సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8.30గంటల వరకు భగవద్ రామానుజాచార్యులపై సాహితీ సదస్సు ,సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేటి సాయంత్రం 5.30గంటలకు పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి మంగళశాసనాలతో రామానుజాచార్యుల అవతారోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య చక్రవర్తి రంగనాధన్ రామానుజాచార్ల వైభవంపై అనుగ్రహభాషణం చేస్తారు. భక్తిసంగీత కార్యక్రమాలు ఉంటాయి.

## తిరుమలలో అధునాతన క్లీనింగ్ యంత్రం

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల ఆలయం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడమేగాక ఈగలు,దోమలు కూడా వాలకుండా టిటిడి జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే ఈ జర్మన్ టెక్నాలజీ యంత్రంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేలభాగంపై పనిచేస్తూ శుభ్రత పాటిస్తోంది. ఇందులో 150 లీటర్ల సామ ర్థ్యం నీటిని నిల్వచేసుకుని ముందుగా నీటిని వెదజల్లి ఆ తరువాత చిన్నపాటి ఇసుక రేణువులు ఉన్నా, గులకరాళ్ళు వంటి ధుమ్ము ఉన్నా పూర్తిగా శుభ్రం చేస్తుంది. వేసవి కాలంలో భక్తులకు పూర్తి ఆరోగ్యపరిరక్షణకు కూడా టిటిడి చర్యలు తీసుకుంది. ఈ అధునాతన యంత్రం విరాళంగా అందించారని, దీని పనితీరు బావుందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. మంగళవారం ఉదయం ఆలయం ముందు ప్రయోగాత్మకంగా పనితీరును పరిశీలించారు. ఇప్పటికే తిరుమలలో ధుమ్ము, మట్టి, చెత్త తొలగించే యంత్రాలు ఉన్నా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇదీ తయారైందని తెలిపారు.



వార్త

ఆత్మ విశ్వాసం లేకపోవడమే మన అపజయాలెన్నింటికో ప్రధాన కారణం.

-సి.బావే

# ప్రభుత్వ విద్యకు తగ్గుతున్న ఆదరణ!

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి, ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. ప్రస్తుతం విద్య ఒక వ్యాపార రూపం దాల్చింది. విద్యనేకాదు విద్యార్థుల తోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్మకానికి పెట్టే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరించి పోతున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యంగల అధికార గణం ఉన్నా పరిస్థితిరానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. గతంలో ప్రభుత్వరంగంలో పటిష్టంగానే బడులునడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, కొందరు అధికారుల స్వలాభపేక్ష, అవినీతి, వీటన్నింటిమించి న రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు నానాటికీ దిగ జారిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనంకూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందని నమ్మకంతో ఆ వైపు మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేనివారు, మరో దారిలేని వారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యా వ్యాపారం విస్తరిస్తున్నది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్న ఉదయిస్తున్నది. గత దశాబ్దం కాలంగా యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నది. తెలంగాణలోప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలలో గత పదేళ్లలో ముప్పైరెండు శాతం దాదాపు మూడోవంతు తగ్గిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 2014-15 విద్యాసంవత్సరంలో 24లక్షల 85వేల మంది పిల్లలు ప్రభుత్వబడుల్లో చదువుతుండగా ఈ విద్యాసంవత్సరం (2024-25)లో వారి సంఖ్య పదహారు లక్షల ఎనభైఆరువేలకు పడిపోయింది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాకరంగా చేపట్టినగురుకులాల్లో కూడా ఈ పదేళ్లల్లో విద్యార్థుల సంఖ్యను పరిశీలిస్తే తగ్గుముఖం పట్టినట్లే కన్పిస్తున్నది. ప్రధానంగా కరోనా రక్కసి విజృంభణ సమయంలో విద్యారంగంపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. చదువుకు స్వస్తి చెప్పిన విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉన్నారు.వారిని తిరిగి బడిబాట పట్టించడంలో పాలకులు విఫలమయ్యారనే చెప్పొచ్చు.అందుకు తల్లిదండ్రుల సహకారం కూడా లేకపోవడం కారణం. ఇక అన్ని రకాల ప్రభుత్వవిద్యాసంస్థల్లో పిల్లల సంఖ్య పరిగణనలోకి తీసుకున్నా ఈ పదేళ్లకాలంలోనాలుగులక్షల ముప్పై ఏడువేల మంది తగ్గారని విద్యాశాఖ గణాంకాలు వెల్లడి స్తున్నాయి. ఇక ప్రైవేట్‌పాఠశాలల్లో ఈ పదేళ్లకాలంలో ముప్పైఒక లక్ష పదిహేడువేల మందినుండి ప్రస్తుతం ముప్పైఆరులక్షల డెబ్బైమూడువేల మందికి పెరిగింది. ప్రతి యేడాది ప్రభుత్వ స్కూళ్లకంటే ప్రైవేట్ స్కూళ్లల్లో విద్యార్థుల సంఖ్య ఊహించని విధంగా పెరిగిపోతున్నది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? ఎందుకు ఈపరిస్థితి దాపురిస్తున్నది? కారకులెవరో? కారణాలు ఏమిటి? అని అటు అధికార వర్గాలకు కానీ,పాలకులకు కానీ తెలియందికాదు. దీనిపై చర్చోపచర్చలు కూడా జరుపుతున్నారు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాలవరకు బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు కారణాలవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రభుత్వాల బడిబాటఅంటూ పాఠశాలల్లో చేర్పించడం, ఎన్నో ప్రోత్సాహకాలుప్రకటించే ప్రయత్నాలు చేస్తున్నారు. మరొకపక్క మధ్యాహ్నభోజనం పథకం, ఉచిత పుస్తకాలు,అన్నీ సమకూరుస్తున్నా ప్రైవేట్ విద్యాసంస్థలు డిమాండ్ చేసే ఫీజులు చెల్లించి రకరకాలుగా డ్రస్సులు, బూట్ల పేరుతో వసూలుచేస్తున్నా అటువైపే మొగ్గుచూపుతున్నారు.ఇక విద్యాబోధన విషయంలో ప్రైవేట్‌రంగంలో కంటే ప్రభుత్వరంగంలో అర్హులైన,అనుభవం కలిగిన బోధనా సిబ్బందిఉంది. అయినా ఆబాట పట్టడం లేదు.అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తుంది.పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి వసతులు లేకపోవడంతో బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. స్వాతంత్ర్యంవచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అందరికి విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. దేశాభివృద్ధికేకాదు మానవజాతి అభ్యున్నతికి విద్యపునాది అనేది నిర్వివాదాంశం.ఆరేళ్లనుంచి పధ్నాలుగేళ్ల బాలబాలికలందరికీ ఉచితవిద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే ఆనాడే ప్రజలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్,ఎపెప్,సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లరూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు.కానీ లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు.ఇప్పటికైనా బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సి న ప్రభుత్వరంగంలోని విద్యాసంస్థలు ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు.విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్‌లో ఎలాంటి విపరీతధోరణలు చోటు చేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి.విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదంమోపాలి. అలాగే ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలు పెంచేందుకు అవసరమైన అన్నిచర్యలు చేపట్టాలి.


# అవినీతిని పెకలిస్తేనే అభివృద్ధి!

*నిజానికి పరిపాలనా నిపుణుల అభిప్రాయం ప్రకారం బ్యూరోక్రసీలో అవినీతి పైనుండి క్రిందకు ప్రవహిస్తుంది. కాని పైస్థాయిలో భారీ అవినీతి ఆచూకీ కూడా కనపడడం లేదంటే ఆ స్థాయిలో అవినీతి జరగడం లేదా? జరిగినా అది అవినీతి నిరోధకశాఖవలకు చిక్కడంలేదా? అనే సందేహం సామాన్య ప్రజలను సైతం వేధిస్తోంది. ప్రజల సొమ్ముతో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ జీతభత్యాలు తీసుకుంటున్న అన్నిస్థాయిల ఉద్యోగులు వారి వారి ఉద్యోగ సంబంధిత మార్గదర్శకాలను త్రికరణ శుద్ధిగా నిర్వర్తిస్తూ అవినీతికీ, ఆర్థిక ప్రలోభాలకు పాల్పడడం ఓపాపంగా, చట్ట రీత్యా శిక్షార్హమైన నేరంగా భావిస్తూ నీతిగా, నిజాయితీతో తమతమ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించినప్పుడే అవినీతి అంతం కాకున్నా కొంత మేరకైనా నియంత్రించబడుతుంది.*



డాక్టర్ నీలం సంపత్

ప్రపంచంలో ఎక్కడైనా కోరికల పుట్ట లాంటి మానవుల కోరికలను తీర్చేశక్తి నిస్సందేహంగా ఆర్థిక వనరులదే. ఐతే వాటి నిర్వహణ అవినీతి విష కౌగిలిలో చిక్కి మానవ జీవనం విధ్వంసానికి కారణమవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అవినీతి ఏదో ఒక దేశానికో, పాలనా విధానానికో పరిమితమైనది కాదు. రాచరిక,నియంతృత్వ పాలనలోనే కాదు ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ, చివరకు కమ్యూనిస్టు, సోషలిస్ట్ పాలనలోనూ దాని మనుగడ ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఉన్నతాధికారులతో సహా అనేకమంది ప్రపంచ చిత్ర పటంలో అవినీతికి పాల్పడి ఆయా దేశాల్లో ప్రజా జీవనాన్ని విధ్వంసానికి గురిచేసి జైలు పాలైన సంఘటనలు కోకొల్లలు.ఐనా అవినీతిని అరికట్టలేకపోతుండడం దురదృష్టకరమే. ఒక వ్యక్తి లేదా ఒక సమూహం వ్యక్తిగత లాభంకోసం అధికారాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా నగదు లేదా వస్తు లేదా ఇతర ఆస్తుల రూపంలో లబ్ధిని పొందడం. అవినీతి నిరోధక చట్టం 1988 ప్రకారం నిజాయితీ లేని క్రిమినల్ నేరమేనని చెప్పక తప్పదు. ప్రపంచ స్థాయిలో అవినీతి స్థాయిని లెక్కించే కరప్షన్ పర్ సెప్షన్ ఇండెక్స్ 2024 ప్రకారం అవినీతి అతి తక్కువగా వున్న దేశాలలో డెన్మార్క్, ఫిన్లాండ్, న్యూజిలాండ్, లగ్జెమ్ బర్గ్, నార్వే, స్విట్జర్లాండ్, స్వీడన్‌లు కొనసాగుతుండగా అత్యంత అవినీతికర దేశాల్లో దక్షిణ సూడాన్, సోమాలియా, వెనిజులాలున్నాయి. ఇక మన దేశం విషయానికి వచ్చినప్పుడు 180 దేశాల జాబితాలో మనదేశం 96వ స్థానంలోవుండడం బాధాకరం. మిలటరీ పాలనలోకొనసాగుతున్న పాకిస్థాన్ 91వ స్థానంతో మనకంటే మెరుగైన స్థితిలో వుండడం గమనార్హం. కమ్యూనిస్ట్ చైనా 43వ ర్యాంక్‌తో మరింత తక్కువ అవినీతికర దేశంగా కొనసాగుతోంది. మన దేశంలో వివిధరాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో అవినీతిని పరిశీలించినప్పుడు బీహార్, యు.పి, రాజస్థాన్, యం.పిల తర్వాత ఐదో స్థానం తెలంగాణ రాష్ట్రానిదే కావడం అత్యంత దురదృష్టకరంగా అభివర్ణించక తప్పదు. మరోవైపు కేరళ, గోవా, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు తక్కువ అవినీతికరమైనవిగా గుర్తించబడినవి. ప్రపంచంలో రెండవ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన భారత దేశంలో 1948లో జీప్‌స్కామ్, 1951లో సైకిల్ స్కామ్,1981 లో సిమెంట్ స్కామ్,బీహార్ లో పశువుల దాణా స్కామ్, 1987 లో బోఫోర్స్ స్కామ్, 2012 లో యు.పి.లో జరిగిన యన్.ఆర్.హెచ్. యమ్ స్కామ్,ఆదర్శ హౌజింగ్ సొసైటీ స్కామ్, రఫేల్ యుద్ధ విమానాల స్కామ్, 2జి స్కామ్‌లే కాకుండ ఇంకా విచారణ దశలో వున్న అనేక స్కాములలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిన నేపథ్యంలో భవిష్యత్‌లో అలాంటి అవినీతి జరగకుండ నిరోధించడం కోసం సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సి.బి.ఐ లాంటి ప్రతిష్టాత్మక నేర విచారణ, పరిశోధనా సంస్థల ఏర్పాటుతో పాటు,ఐ.పి.సి, అవినీతి నిరోధక చట్టం, మనీ లాండరింగ్ చట్టం,లోక్‌పాల్ ఏర్పాటు, లోకాయుక్త చట్టం, బి.యన్.యస్ ,విజిల్ బ్లోయర్ ప్రొటెక్షన్ చట్టం లాంటి అనేక చట్టాలను జారీచేసినా అవినీతిని అరికట్టలేకపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. తొలిసారి అవినీతిని అసహ్యించుకున్న వారే దానిని ఒకసారి దాని రుచి మరిగిన తర్వాత ఆలింగనం చేసుకుంటారని చెప్పడానికి దేశంలో అవినీతి నిరోధక ఉద్యమాన్ని ముందుండి నడిపించిన సామాజిక కార్యకర్తలు కొంత మంది రాజకీయ నాయకులుగా మారి అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లిన వైనాన్ని ఉదాహరణగా చెప్పక తప్పదు.ఐతే రాబోయే కాలంలో ఆ ఆరోపణలు ఏ




మేరకు నిజమౌతాయో వేచి చూడకతప్పదు.గతంలో దక్షిణ భారతంలో ఓ ప్రాంతీయపార్టీని అధికారానికి దూరం చేసిన 2జి స్కామ్ అసలు స్కామేకాదని దర్యాప్తులో తేలిన వైనం బహిరంగ రహస్యమే.ఆచరణలో అధికశాతం అవినీతి ప్రభుత్వ పథకాలు,భారీ నీటి పారుదల ప్రాజెక్టులు, వేల లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో జరుగుతున్న నేపథ్యంలో అన్నిరకాల అవినీతులకు రాజకీయ అవినీతే మూలంగా భావించక తప్పదనేది పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయం. నిజానికి అవినీతికి కారణాలలో ముఖ్యమైనవి ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన విధానాలలో పారదర్శకత లోపించడం, ప్రజల భాగస్వామ్యం లేకపోవడం,ఆయా శాఖల అధికారులకు అకౌంటెబిలిటీ ఫిక్స్‌చేయకపోవడం,చట్టాలను అమలు పరిచే సంస్థలైన రెవిన్యూ,విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధక శాఖ, పోలీసుశాఖలు ఆశించిన స్థాయిలో అవినీతి నిరోధక చర్యలను తీసుకోలేకపోవడం,బ్యూరోక్రటిక్ రెడ్ టేపిజమ్, అన్నింటికీ మించి రాజకీయ జోక్యాలేనని చెప్పక తప్పదు. నిజానికి అన్ని బడాస్కాములు కేంద్రంలో,రాష్ట్రంలో అధికారపార్టీ నేతలూ,వారి కుటుంబ సభ్యులే కేంద్ర బిందువుగా కార్యనిర్వాహక వ్యవస్థ తోడ్పాటుతోనే జరిగినట్లు ఆయా అవినీతి కేసులను ఎంక్వైరీ చేసిన విచారణ సంస్థల నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి.గతేడాది రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ వెల్లడి చేసిన సమాచారం ప్రకారం రెవెన్యూశాఖ అగ్రభాగాన వుంది. రెవెన్యూశాఖలో భారీ అవినీతికి కారణం భూముల విలువ కోట్లకు పెరగడంతో పాటు,భూమి పై హక్కులను బదిలీ చేయడానికి సంబంధించిన విధానాలలో లోపాలేననే సత్యాన్నిజీర్ణించుకోకతప్పదు. ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న పట్టణీకరణ, చట్ట విరుద్ధమైన లేఔట్లు, లోపభూయిష్టమైన గృహ నిర్మాణ అనుమతులు అవినీతిని పెంచి పోషిస్తున్నాయేమోననే భావనతో పాటు హైదరాబాద్ మహానగరం చుట్టూ ఆవరించివున్న ఔటర్ రింగ్ రోడ్‌ను ఆనుకొని అఖిల భారత సర్వీసుల అధికారుల్లో కొంతమంది అధికార దుర్వినియోగంతో వందల ఎకరాల భూముల్ని ఆక్రమించుకొని ఫాంహౌస్‌లూ, విల్లాలు నిర్మించుకున్నారనే ఆరోపణల పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీనికి కొనసాగింపు గా నిన్నటి రోజున ఓ ముప్పై మంది ఐ.ఏ.యస్ ఐ.పి.యస్ అధికారులు యాజమాన్యపు హక్కులను కలిగివున్న భూదాన్ భూములను నిషేధిత భూముల జాబితాలో చేర్చాల్సిందేననే రాష్ట్ర హైకోర్ట్‌ఉత్తర్వులు తాత్కాలికంగా సదరు అధికారుల ప్రతిష్టకు ఎంతో కొంత నష్టాన్ని కలిగించేవేనని చెప్పక తప్పదు. ఆ తర్వాత అవినీతి విలయ తాండవం చేస్తున్నశాఖల్లో రవాణాశాఖ, పోలీసుశాఖలుపోటీ పడుతున్నాయని చెప్పడానికి సదరు శాఖలకు సంబంధించి న ఉద్యోగులు,అధికారులు అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కుకుంటున్న వైనాన్ని తెలియజేస్తున్న పత్రికా కథనాలే సాక్ష్యంగా భావించక తప్పదు. ఐతే అవినీతి కూపాలుగా మారిన ప్రతి ప్రభుత్వశాఖలో ఉద్యోగులపై ఏ.సి.బి ట్రాప్‌లతోపాటు ఆదాయాన్ని మించి ఆస్తులను కలిగివున్న కేసులను సైతం నమోదు చేస్తున్నవైనాన్ని గమనించినప్పుడుమెజారిటీ సందర్భాల్లో క్రింది స్థాయి ఉద్యోగులే బలి పశువులుగా మారుతున్న వైనాన్ని బట్టి పైస్థాయి అధికారులు ఏవో అదృశ్యశక్తుల ఆశీస్సులతోనే ఏ.సి.బి దాడులను తప్పించుకోగలుగుతున్నారంటూ బాధిత ఉద్యోగులు తమ ఉక్రోషాన్ని వెళ్ళగక్కుతున్నారు.వారి ఆవేదనలో ఎంతోకొంత నిజముందనే భావనను సపోర్ట్ చేసేవిధంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో జిల్లా ఆపైస్థాయి అధికారులపై ఏ అవినీతి కేసులు నమోదు కావడం లేదు.భారీ అవినీతి ఆరోపణలతో విచారణ కొనసాగుతున్న కాళేశ్వరంప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతలనునిర్వహించిన ఇఇసి అధికారి ఆదాయాన్ని మించినఆస్తులను కలిగివున్నాడనే ఆరోపణతో ఆయన ఆస్తులపై జరుగుతున్న దాడుల్లో పెద్ద మొత్తంలో అక్రమ ఆస్తులు వెల్లడౌతున్న వార్తా కథనాలు విస్తుగొలుపుతున్నాయి.నిజానికి పరిపాలనా నిపుణుల అభిప్రాయం ప్రకారం బ్యూరోక్రసీలో అవినీతి పైనుండి క్రిందకు ప్రవహిస్తుంది. కాని పైస్థాయిలో భారీఅవినీతి ఆచూకీకూడా కనపడడం లేదంటే ఆ స్థాయిలో అవినీతి జరగడం లేదా ? జరిగినా అది అవినీతి నిరోధకశాఖవలకు చిక్కడంలేదా?అనే సందేహం సామాన్య ప్రజలను సైతం వేధిస్తోంది. ప్రజల సొమ్ముతో వివిధ ప్రభుత్వశాఖలలో పనిచేస్తూ జీతభత్యాలు తీసుకుంటున్న అన్నిస్థాయిల ఉద్యోగులు వారి వారి ఉద్యోగ సంబంధిత మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా నిర్వర్తిస్తూ అవినీతికీ,ఆర్థిక ప్రలోభాలకు పాల్పడడం ఓపాపంగా,చట్ట రీత్యా శిక్షార్హమైన నేరంగా భావిస్తూ నీతిగా,నిజాయితీతో తమతమ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించినప్పుడే అవినీతి అంతం కాకున్నా కొంత మేరకైనా నియంత్రించబడుతుంది. ●

> పనులను చేయడంలో రహస్యం ఒకటుంది. అదేమిటంటే ఆ పనుల్ని వాయిదా వేయడం కాదు. వెంటనే చేయడం.



ఆడమ్ స్మిత్

> అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.



ఆస్కార్‌వైల్డ్

# అట్టడుగు వర్గాల ఆయుష్మాన్ భవ

డా : బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం' ప్రవేశపెట్టడంతో పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సకాలంలో వైద్య ఆరోగ్య పరిరక్షణ చర్యలకు నడుం బిగించినట్లు అయింది. ఏప్రిల్ 2018లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకం నేడులక్షల భారతీయ అట్టడుగువర్గాలకు ఆరోగ్యాన్ని అందుబాటు ఖర్చుతో అందించే వరంగా మారింది. ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భారత్ తీసుకున్న ఏ చక్కని పేదల పక్షపాత పథకంగా గత ఏడు ఏళ్లుగా కొనసాగుతున్నది. కేంద్ర రాష్ట్ర రాజకీయాలకు అతీతంగా సమ్మిళిత వైద్య ఆరోగ్య సంరక్షణ" ధ్యేయంగా కొనసాగుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం అన్నిరాష్ట్రాలకు విస్తరించవలసిన అవసరం ఉందని తెలుసుకోవాలి. అందరికీ అందుబాటులో వైద్య ఆరోగ్యం అనే నినాదంతో ప్రారంభమైన ఆయుష్మాన్ భారత్ పథకం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, అట్టుడుకుతున్న వర్గాలకు ఆ పథకం ఆరోగ్య గొడుగు పట్టడం, ఆయుష్మాన్ కార్డులను కుటుంబాలకు అందజేయడం లాంటి లక్ష్యాలను అమలు చేయడానికి ప్రతి ఏటా 30 ఏప్రిల్ రోజున ఆయుష్మాన్ భారత్ దినోత్సవం" పాటించడంతో పాటు రెండు వారాల పాటు ఆయుష్మాన్ ఆనవాయితీగా మారింది. 2025 ఆయుష్మాన్ భారత్ దినోత్సవ ఇతివృత్తంగాఅందరికీ ఆరోగ్య సురక్ష అట్టడుగు వర్గాల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం" అనే అంశాన్ని తీసుకుని ముందుకు సాగుతున్నారు. ఆయుష్మాన్‌భారత్




పథకం పరిధిలోకి అందరినీ చేర్చడానికి విస్తృతమైన ప్రయత్నాలు లేదా ప్రచారాలు నిర్వహించడం జరుగుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువనఉన్న అభాగ్యులను ఈ పథకంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలుతీసుకుంటూ,ప్రజలకు పథకానికి మధ్య దూరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తో, ఆరోగ్యం ఓ కనీస మానవ హక్కుఅని, అదివిలాసం (లగ్జరీ) కాదని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించడం,పేద కుటుంబాలకు ఆయుష్మాన్ కార్డులు జారీచేయడం, వైద్యఖర్చులను భారీగా తగ్గించడం, గ్రామీణ వైద్యసిబ్బందిని ప్రోత్సహించడం, పేదల నమ్మకాన్ని గెలుచుకోవడం, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించడం, కొనసాగడం సంతోష దాయకం. భారత అట్టడుగు వర్గాల్లో 55కోట్ల లబ్ధిదారులను ఈపథకం కిందకు తీసుకొచ్చి వారి వైద్యఖర్చులను భారీగా తగ్గించడం జరుగుతోంది. దేశవ్యాప్తంగా 5లక్షల కుటుంబాలు,40కోట్ల ఆయుష్మాన్ కార్డులు అందజేసి 31,846 ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కీళ్ల మార్పిడి, బైపాస్ సర్జరీ లాంటి వైద్య చికిత్సలు కూడా ఈ పథకం కిందకు చేర్చబడ్డాయి. ఆయుష్మాన్ భారత్ దివస్‌లో భాగంగా గ్రామీణ స్థాయి వరకు వైద్య శిబిరాలు, ఆరోగ్య విద్య సెమినార్లు, పౌర సమాజానికి చేరువలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్య భారత మే సంపన్న భారతం అనే నినాదాన్ని నిజం చేయడానికి దోహదపడుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య ఆసరా కావాలని కోరుకుందాం, రేపటి వైద్య ఆరోగ్య సంరక్షణకు నేడే ఆయుష్మాన్ కార్డులు తీసుకుందాం. ●

# ప్రజావాక్కు



## ఏటీఎం సరే! రైళ్లలో బోగీలు పెంచండి

గత పది సంవత్సరాలలో రైల్వే శాఖ ఎన్నో మార్పులు చేసుకుంటూ అన్నివ్యవస్థల వలే పెరుగుతున్న ఆధునికతను తమ శాఖలో అమలు పరచుకుంటూనే వస్తుంది. ఇటీవల రైలులో ఏటీఎం సేవలను రైల్వేశాఖ ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకురావడం చాలా హర్షించదగ్గ విషయం. అయ్యితే రైళ్లలో ఎక్కువగా ప్రయాణించే పేదవాళ్ల కోసం రైల్వే శాఖ ఆలోచించడం లేదు. ప్రతీ ట్రైన్‌కి ఏసీ, స్లీపర్‌క్లాస్ బోగీలను పెంచుతున్నారే కానీ మధ్య తరగతివారు,పేదలు ఎక్కువగా ప్రయాణించేసెకండ్ క్లాస్ జనరల్ బోగీలను తగ్గిస్తున్నారు. ముందు రైల్వేశాఖ వీటిని పెంచడంపై దృష్టిపెట్టండి. అలాగే సీనియర్ సిటిజన్స్ టికెట్స్ రాయితీకూడా వెంటనే పునరుద్ధరించాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సమాన హక్కులు కల్పించాలి

**మావోయిస్టులు** ఏమంటున్నారోవిందాం ఎందుకంటే వాళ్ల పౌర సమాజంతో విస్తృతసంబంధాలను ఏర్పచుకుంటున్నారు కదా. గిరిజనుల కోసమే రాజ్యాంగంలో చేర్చిన షెడ్యూల్ 5లో రాజ్యంగం గిరిజనులు కోసం ఏమి హామీ పడిందోప్రభుత్వాలు మరొకసారి అవలోకనంచేస్తే బాగుంటుందేమో.మరి అలా రాజ్యాంగాన్ని రాజ్యాంగ సూత్రాలను మరొకసారి అవలోకనం చేస్తే బాగుంటుందేమో. ప్రత్యేక తెలంగాణఉద్యమం సమయంలో మావోయిస్టులు తెలంగాణకు మద్దతు ఇస్తూ చర్చలు హైదరాబాద్ లోను వరంగల్ లోను, విశాఖపట్టణంలోను, చర్చలు జరగాలి అని కోరుకున్నారు. అందులో వరంగల్‌లో జరగబోయే చర్చలలో ప్రత్యేక తెలంగాణ అంశం ప్రధానంగా ఉండాలి

-భారత అవినాష్, జనగామ

## ధర్మం తప్పుతున్న మానవ సంబంధాలు

**మానవ** సంబంధాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి. సంసార బంధాలు కూడా ధర్మం తప్పుతున్నాయి. భార్యా భర్తలు వివాహేతర కారణాల వల్ల ఒకరి నొకరిని అనేక పద్ధతుల ద్వారా హతమార్చడం, అలాగే ఆస్తి తగాదాలతో కొడుకులు, తండ్రులు, తల్లులు కూడా హత్యలకు పాల్పడడం, వావివరుసలకు విలువ ఇవ్వకుండా మానభంగాలకు మరగడం, ఇటువంటి వార్తలు నిత్యం దర్శనమిస్తున్నాయి. వారికి చావే శరణ్యమవుతోంది.

-కె.రామయ్య, నల్గొండ

## పాక్‌ను ఒంటరి చేయాలి

**పెహల్గాంలో** విహార యాత్రికులను ఉగ్రవాదాలు ఊచకోత జరిగిన వెంటనే ఈమారణకాండకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోడీ ప్రజలకు హామీ యివ్వడం జరిగింది.ఉగ్రవాదులవల్ల భర్తలనుకోల్పోయిన వారికి న్యాయం జరగడం అనేది కల్ల.న్యాయ మంటే భర్తలు పనరుజ్జీవులు కావాలి, సావిత్రికి సత్యవంతుడులాగా.ఉగ్రవాదులను మట్టుబెడితే వీరికి న్యాయం జరగడమేమిటి?ప్రతికార చర్యలు ఆ వేడి మీదే తీసుకోవాలి. ఆలస్యమయితే పరిస్థితులు అనుకున్నట్టుగా అనుకూలించవు. సింధునదీ జలాలను ఆపితే భారత్‌లో రక్తం ప్రవహింప చేస్తామని మన శత్రువులు హెచ్చరికలు చేస్తున్నారు. భారత్ మీద 130యుద్ధ శకటాలను పాకిస్థాన్ గురిపెట్టి ఉంచిందనివార్తలొచ్చాయి.పాక్‌ను ఒంటరిచేసేప్రయత్నం చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మానవత్వానికి మాయని మచ్చ

**ఇటీవల** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం అనంతనాగ్ జిల్లా పహల్గామ్ సమీపంలోని బైసరన్ పచ్చిక మైదానంలో జరిగిన ఉగ్రదాడి భారతదేశాన్ని కలవరపెట్టింది.ది రెసిస్టెన్స్‌ఫ్రంట్ అనే ఉగ్రవాద సంస్థ, పాకిస్తాన్‌కు అనుబంధంగా పనిచేస్తూ, ఈదాడికి బాధ్యత వహించింది. ఈ దాడిలో కనీసం 28 మంది మరణించగా, 20 మందికి పైగా గాయపడ్డారు. 2019లో జరిగిన పుల్వామా దాడి తర్వాత ఈప్రాంతంలో జరిగిన అత్యంత ప్రాణాంతకమైన దాడిగా ఇది భావించబడుతోంది. ఈదాడిలో హిందూ పర్యాటకులనే లక్ష్యంగాచేసుకోవడం,మతపరమైన ద్వేషాన్ని ప్రతిబింబిస్తుంది. పహల్గామ్, 'మినీ స్విట్జర్లాండ్'గా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం, సహజ సౌందర్యంతో పర్యాటకులను ఆకర్షిస్తుంది.

-తోట యోగేందర్, నల్లగొండ జిల్లా

## రైతు సేవలో వ్యవసాయ మార్కెట్ యార్డు!

**ఎట్టకేలకు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవ్యవసాయ మార్కెట్ యార్డులకు పాలకవర్గాల నియామకాలు చేపట్టి మార్కెట్ యార్డులకు పునరుత్తేజంకలిగిస్తున్నారు.రాష్ట్రజనాభాలో 70శాతం ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం.రైతులు తమ ఉత్పత్తులకు సరైన ధరలు రాక, తూకాల్లో మోసాలు,దళారులకు అయినకాడికి అమ్ముకునే దుస్థితి నెలకొంది. ఇప్పుడు ఈ నియామకాలు కేవలం అలంకారప్రాయమైన రాజకీయ పదవులుగా భావించక, రైతులకు సేవచేయడానికి వచ్చినఒక సదవకాశంగా నూతనంగా నియమితులైనవారు చిత్తశుద్ధితోఅంకితభావంతో పని చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

# ఆర్థిక సృజనాత్మకతకు వెలుగుబాట

డి జె మోహన రావు

ఒకప్పుడు ఆర్థిక వ్యవస్థ సేవల, సాంకేతిక రంగాల చట్రంలో తిరిగేది. కానీ ఇప్పుడు కాలం మారింది. 21వ శతాబ్దంలో మానవ మేధస్సు, కల్పనాశక్తి, ప్రతిభతో నడిచే సృజనాత్మక ఆర్థికవ్యవస్థ శక్తిమంతమైన ఉనికిని చాటుతోంది. ఇది కేవలం డబ్బు సంపాదించే మార్గం కాదు. ఆలోచనల ద్వారా విలువను పెంచే నూతన దృక్పథం. సృజనాత్మకత, తెలివితేటలే ఇక్కడ ప్రధాన పెట్టుబడులు. ఈవ్యవస్థ ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుంది.లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తుంది. ప్రపంచవేదికపై దేశ ప్రతిష్టను పెంచుతుంది. అపార సాంస్కృతిక సంపద, భిన్నత్వం, యువత కలిగిన భారతదేశానికి ఇది గొప్ప అవకాశం. సృజనాత్మకత కేవలం కళకాదు, ఆర్థికశక్తి. వ్యక్తిగత సృజనాత్మకత, నైపుణ్యాలు, ప్రతిభ ఆధారంగా ఎదిగే వివిధ పరిశ్రమల కలయిక ఇది. మేధో సంపత్తిని ఉపయోగించి ఆర్థిక విలువను సృష్టిస్తుంది. 2001లో జాన్ హాకిన్స్ రచించిన 'ది క్రియేటివ్ ఎకానమీ' ఈ భావనకు ప్రాచుర్యం కల్పించింది. పరిశోధన, అభివృద్ధి, సాంస్కృతిక వస్తువులు, సేవలు, కళలు దీని పునాది. మన హస్తకళలు, పెయింటింగ్‌లు, శిల్పాలు, మ్యూజియంలు, చారిత్రక ప్రదేశాలు, సంగీతం, నృత్యం, నాటకాలు, మీడియా ప్రచురణలు మన ఆలోచనలను లోకానికి చాటుతాయి. చలనచిత్రాలు, యానిమేషన్, డిజిటల్ కంటెంట్ నేటి తరం ప్రపంచం. ఆర్కిటెక్చర్, డిజైన్, ఫ్యాషన్, ప్రకటనలు, మార్కెట్ రీసెర్చ్, కంప్యూటర్ గేమ్స్, సాఫ్ట్‌వేర్ డిజైన్ వంటి రంగాలు సృజనాత్మకతకు పట్టం కడతాయి. డిజిటల్ విప్లవం, ఇంటర్నెట్ విస్తరణతో ఈ ఉత్పత్తులు,సేవలు ప్రపంచవ్యాప్తంగా వేగంగా చేరుతున్నాయి. యుఎన్సిటిఎడి 2024 నివేదిక ప్రకారం 2022లో సృజనాత్మక సేవల ప్రపంచ వాణిజ్యం 1.4 ట్రిలియన్ డాలర్లకు చేరింది (2017 నుండి 29శాతం వృద్ధి). సృజనాత్మక వస్తువుల ఎగుమతులు 19శాతం పెరిగి 713 బిలియన్ డాలర్లకు చేరాయి. మొత్తంగా, ఈ ఆర్థికవ్యవస్థ సంవత్సరానికి 2 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తోంది, 50మిలియన్ల ఉద్యోగాలకు మద్దతునిస్తోంది. సాఫ్ట్‌వేర్ సేవలు, పరిశోధనాభివృద్ధి, ప్రకటనలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. డిజిటలైజేషన్ ఈ రంగానికి ఊతమిచ్చింది. అభివృద్ధి చెందిన,చెందుతున్న దేశాలు అవకాశాలను అందిపుచ్చుకుంటున్నాయి. ఈ ధోరణి రాబోయే సంవత్సరాల్లో మరింత బలపడుతుందని అంచనా వేస్తున్నారు. అపార సాంస్కృతిక వారసత్వం, విభిన్న కళారూపాలు, నైపుణ్యం కలిగిన హస్తకళాకారులు, అతిపెద్ద యువ జనాభా



మన బలం. మన సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం దీని విలువ 30 బిలియన్ డాలరు. జిడి పికి 2.5శాతం తోడ్పడుతుంది. 8శాతం శ్రామిక శక్తికి ఉపాధినిస్తుంది. ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ వంటి రంగాలు వేగంగా ఎదుగుతున్నాయి. గౌహతి, కొచ్చి వంటి నగరాలు సృజనాత్మక కేంద్రాలుగా మారుతున్నాయి. ఇది పట్టణాలు, గ్రామాల్లోని కళాకారులకు ఉపాధినిస్తుంది,యువతకు, మహిళలకు అవకాశాలు కల్పిస్తుంది. పర్యాటకాన్నిప్రోత్సహిస్తుంది. మన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉంది. ఎగుమతులు పెంచవచ్చు. మన చలనచిత్రపరిశ్రమ, సంగీత రంగం, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి అనేక రంగాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి.అయితే, ఈ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. అసంఘటిత రంగం, సరైన ప్రోత్సాహం లేకపోవడం, జాతీయ విధానం కొరవడటం, పెట్టుబడి లభ్యత తక్కువగా ఉండటం, బలహీనమైన మేధోసంపత్తి హక్కుల పరిరక్షణ, డిజిటల్ నైపుణ్యాల కొరత, సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం ప్రధాన సమస్యలు. సమగ్ర గణాంకాల కొరత విధానాల రూపకల్పనకు ఆటంకం కలిగిస్తోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి మరింతలోతైన దృష్టిసారించాల్సి న అవసరం ఉంది. చిన్నతరహా కళాకారులకు, హస్తకళాకారులకు సరైన శిక్షణ, ఆర్థికసహాయం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి. మేధో సంపత్తి హక్కుల పరిరక్షణకు కఠినమైన చట్టాలు రూపొందించాలి. వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటును పెంచాలి. డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించాలి. ఈసవాళ్లను అధి గమించడానికి సమగ్ర జాతీయ విధానం రూపొందించాలి. ప్రత్యేక నిధులు కేటాయించాలి. పెట్టుబడులను ఆకర్షించాలి. కఠినమైన చట్టాల ద్వారా పైరసీని అరికట్టాలి. సృజనకారులకు వారి హక్కులపై అవగాహనకల్పించాలి. సృజనాత్మక కేంద్రాలు ఏర్పాటు చేయాలి.డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాలి. ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ మార్కెట్ ప్లేస్‌లను ప్రోత్సహించాలి, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుసంధానం చేయాలి. సమగ్రడేటా సేకరణవ్యవస్థ ఏర్పాటుచేయడం చాలాముఖ్యం. పరిశోధన అభివృద్ధికి ప్రోత్సాహకాలు అందించాలి. విద్యా వ్యవస్థలో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వ,ప్రైవేట్‌రంగాల మధ్య బలమైన భాగ స్వామ్యం ఏర్పడాలి.భవిష్యత్తులో సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ మరింత కీలకంకానుంది.డిజిటలైజేషన్, కృత్రిమమేధస్సు వంటిసాంకేతికతలు సృజనాత్మక ప్రక్రియలనుమారుస్తాయి.భారత దేశం తన సాంస్కృతిక శక్తిని,యువత ప్రతిభను ఉపయో గించి ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు. ఇది సామాజిక సమ్మిళితత్వానికి,ప్రాంతీయాభివృద్ధికి తోడ్పడుతుంది. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈరంగం కీలకపాత్ర పోషిస్తుంది. సరైన విధానాలు, ప్రోత్సాహంతో భారతదేశం సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో ప్రపంచనాయకత్వంవహించే అవకాశం ఉంది. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కెనడా ఎన్నికల్లో లిబరల్స్‌కే విజయం

**టొరంటో, ఏప్రిల్ 29:** కెనడాలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో అధికార లిబరల్ పార్టీ విజయం దిశగా దూసుకెళ్తోంది. వరుసగా నాలుగోసారి అధికారం చేపట్టడం దాదాపు ఖాయంగానే కన్పిస్తోంది. దీంతో నూతన ప్రధానిగా మార్క్ కార్నీ మరోసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం లిబరల్ పార్టీ 145 స్థానాల్లో గెలుపొందగా మరో 20 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇక, కన్జర్వేటివ్ పార్టీ 134 స్థానాలు దక్కించుకొని మరో 13 చోట్ల ముందంజలో కొనసాగుతోంది. ఫ్రాంకోయిస్ బ్లాంకెట్ నేతృత్వంలోని బ్లాక్ క్యూబికాయిస్ పార్టీ 22 సీట్లలో గెలిచి, మరో స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఖలిస్థానీ అనుకూలుడైన జగ్మీత్‌సింగ్ ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆయన నేతృత్వంలోని న్యూ డెమోక్రటిక్ పార్టీ నాలుగు స్థానాలు గెలిచి మరో 3 చోట్ల ఆధిక్యంలో ఉంది. దీంతో ఆయన పార్టీ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయారు.

## మళ్లీ పిఎంగా మార్క్ కార్నీ

కెనడా పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో మొత్తం 343 స్థానాలున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 172 మంది సభ్యులు అవసరం. అయితే, లిబరల్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోయినప్పటికీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. దీంతో మిత్రపక్షాలతో కలిసి మార్క్ కార్నీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే కన్జర్వేటివ్ పార్టీ నేత పియరీ పొయిలివ్రా ఓటమిని అంగీకరించారు. అమెరికాతో సుంకాల యుద్ధం, కెనడా యుఎస్‌లో 51వ రాష్ట్రంగా చేరాలంటూ ట్రంప్ బెదరింపుల వేళ ఈ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అటు భారత్‌తోనూ కెనడాకు దౌత్య విభేదాలు కొనసా



గుతున్నాయి.దీంతో కొత్తప్రభుత్వం ఏర్పాటుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ యేడాది జనవరిలో జస్టిన్ ట్రూడో ప్రధాని పదవికి రాజీనామా చేయడంతో లిబరల్ పార్టీ సభ్యులు తదుపరి ప్రధానిగా మార్క్ కార్నీని ఎన్నుకున్నారు. ప్రధాని బాధ్యతలు చేపట్టిన కార్నీ ముం దస్తు ఎన్నికలకు వెళ్లారు. కెనడా కాలమానం ప్రకారం ఏప్రిల్ 28న పోలింగ్ జరగగా, ఆ వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టారు. ప్రస్తుతం ఫలితాలు వెలువడుతున్నాయి.

# సమితిలో మరోసారి పాక్‌ను ఏకిపారేసిన భారత్



**న్యూయార్క్, ఏప్రిల్ 29:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాక్ ఇచ్చింది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌లో హింసకు పాల్పడుతున్న పాకిస్థాన్‌పై ఐక్యరాజ్యసమితిలో విరుచుకుపడింది. ఉగ్రవా దాన్ని పెంచి పోషిస్తున్నామని పాకిస్థాన్ మంత్రి బహిరంగంగా చెప్పారని ఎద్దేవా చేసింది. న్యూయార్క్‌లో ఉగ్రవాద అనుబంధ నెట్‌వర్క్ బాధితుల కార్యక్రమంలో ఐక్యరాజ్యసమితికి భారత డిప్యూటీ శాశ్వత ప్రతినిధిగా ఉన్న యోజన పటేల్ పాల్గొన్నారు. పహల్గాం దాడి ఘటనను ఆమె ప్రస్తావిస్తూ పాకిస్థాన్‌పై మండిపడ్డారు. 2008లో జరిగిన 26/11 ముంబయి దాడుల తర్వాత పహల్గాం ఉగ్రవాద దాడి అత్యధిక సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. ఈ సీమాంతర ఉగ్రవాదానికి కొన్ని దశాబ్దాలుగా మేం బాధితులుగా ఉన్నాం. ఉగ్ర చర్యలతో బాధితులపై, సమాజంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో మాకు తెలుసు. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నామని, ఉగ్ర సంస్థలకు నిధులు సమీకరిస్తున్నామని ఇటీవల పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ స్వయంగా చెప్పిన మాటలను ప్రపంచం మొత్తం విన్నది.

# పాక్‌కు వైమానిక దాడుల భయం.. రాడార్ వ్యవస్థల తరలింపు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 29:** పహల్గాం ఉగ్రదాడితో భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. అలాగే తమపై భారత్ వైమానిక దాడులు చేయొచ్చని భయపడుతోన్న పాకిస్థాన్ ఆ దిశగా చర్యలు చేపడుతోంది. దాంతో నియంత్రణ రేఖ వెంబడి పాక్ బలగాలు అప్రమత్తమవుతున్నాయి. భారత్ వైమానిక దాడులను పసిగట్టడానికి సియాల్‌కోట్ ప్రాంతానికి పాకిస్థాన్ సైన్యం తన రాడార్ వ్యవస్థలను తరలిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ సరిహద్దుకు 58 కి.మీ. దూరంలో ఉన్న ఖోర్ కంటోన్‌మెంట్ వద్ద టిపిఎస్-77 రాడార్ సైట్‌ను ఏర్పాటు చేసింది. టిపిఎస్-77 మల్టీ-రోల్ (ఎంఆర్ఆర్) అనేది అత్యంత సామర్థ్యం గల రాడార్ వ్యవస్థ. ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితులను గమనించేందుకు,ఎయిర్ ట్రాఫిక్ పర్యవేక్షణ కోసం ఉపయోగిస్తారు. గత వారం భారత్ రఫేల్ సహా ఫ్రంట్‌లైన్ ఫైటర్‌జెట్లు పెద్దఎత్తున సైనిక విన్యాసంలో పాల్గొన్నాయి. మరోవైపు మన నౌకాదళం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి విదితమే. దీనికి భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. దీంతో గుబులుగా ఉన్న ఆ దేశం పిఒకెలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ఖాళీ చేయిస్తున్నట్లు తెలు స్తోంది. ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలిం చడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘావర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ ప్రతీకర దాడి చేపడుతుందని, త్వరలోనే ఇది జరిగేఅవకాశం ఉందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. 'ఇప్పుడు అది (ప్రతీకారదాడి) జరగనున్న విషయం కాబట్టి మా బలగాలను అప్రమత్తం చేశారు. దాడులు జరిగే పరిస్థితుల్లో కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆ మేరకు చర్యలు తీసుకున్నాం' అని మంత్రి ఖవాజా ఆసిఫ్ ఓ వార్తసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, తన అంచనాలకు దారితీసిన వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

# అయోధ్యలో 42 అడుగుల ఎత్తయిన ధ్వజస్తంభం



**అయోధ్య, ఏప్రిల్ 29:** అక్షయ తృతీయ 2025 నేప థ్యంలో అయోధ్య రామమందిరంపై జెండా పోల్ ను ప్రతిష్టించారు. ఆలయ శిఖరంపైన జెండా స్తంభాన్ని సాంప్రదాయల ప్రకారం కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ వెల్లడించారు. 42 అడుగుల పొడవైన ఈ స్తంభాన్ని హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ శుక్ల ద్వితీయ ముహూర్తంలో ఉదయం 8గంటలకు పెట్టినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఉదయం 6.30 గం టలకు ప్రారంభం కాగా, ఉదయం 8 గంటలకు పూర్తై నట్లు వివరించారు. దీనికి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు.

**త్వరలోనే మండపాల నిర్మాణం పూర్తి:** మరోవైపు అయోధ్య రామమందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఏడు మండపాల నిర్మా ణం పూర్తి కానున్నట్లు చంపత్ రాయ్ చెప్పారు. రామ్ దర్బార్‌లోని విగ్రహాలు మే నెలలో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈశాన్య ప్రాంతంలో శివాలయం, నైరుతి మూలలో సూర్య దేవాలయం నిర్మిస్తున్నట్లు వివరించారు. 2025 అక్టోబర్ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. కాగా, ఇప్పటికే అయోధ్య రామాలయ మొదటి అం తస్తులో సీత, లక్ష్మణ, హనుమాన్, భరత, శతృఘ్న సమేతుడైన శ్రీరాముని పాలరాతి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్య అయోధ్య రామాలయంపై ధ్వజస్తంభం అయోధ్యలో రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల రాకపోకలను మరింత సుల భతరం చేసేలా 80 మీటర్ల పొడవున్న ఓ సొరంగాన్ని సిద్ధం చేశారు అధికారులు. ప్రదక్షిణ చేసుకునే భక్తులు, ఆలయానికి వచ్చే వారి మధ్య రద్దీ తలెత్తకుండా ఆలయానికి తూర్పు భాగంలో నేల మట్టానికి దాదాపు 15 అడుగుల దిగువన 80 మీటర్ల పొడవైన సొరం గాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఈ సొరంగం గుండా ఒకేసారి 1.5 లక్షల మంది భక్తులు ఆలయ ప్రదక్షిణ చేయడానికి వీలు కలుగుతుందని చెబుతున్నారు. దేశం లో ఆలయ ప్రదక్షిణ కోసం నిర్మించిన అతి పెద్ద సొరంగం ఇదేనని అంటున్నారు. ప్రదక్షిణ కోసం 800 మీటర్ల పొడవైన గోడను నిర్మించే ప్రాజెక్టులోనే సొరంగం ఓ భాగమని వివరించారు. అక్టోబరు నాటికి సొరంగం పనులు కూడా 100 శాతం పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్రోమా షోరూంలో అగ్నిప్రమాదం

**ముంబై:** ముంబైలోని బాంద్రాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంగళ వారం తెల్లవారుజామున బాంద్రా వెస్ట్‌లోని లింక్ స్క్వేర్ షాపింగ్ మాల్ బేస్ మెంట్‌లో ఉన్న క్రోమా షోరూమ్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి షో రూమ్ మొత్తం వ్యాపించడంతో అగ్నికీల లు ఎగసిపడ్డాయి. మంటలు క్రమంగా మాల్ మొత్తానికి విస్తరించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగలు అలము కున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 12 ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసేందుకు రంగంలోకి దిగారు. ఉదయం 4.11 గంటలకు అగ్నిప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిందని ముంబై ఫైర్ బ్రిగేడ్ వెల్లడించింది.

# గాఢాంధకారంలో ఐరోపాదేశాలు



**మాడ్రిడ్, ఏప్రిల్ 28 :** ఐరోపా దేశాలైన స్పెయిన్, పోర్చుగల్, ఫ్రాన్స్‌లలో అంధకారం అలుముకుంది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. ప్రజా రవాణా స్తంభించి భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. విమానాల రాకపోకలకు తీవ్ర జాప్యం ఏర్పడింది. రైలు సర్వీసులు సైతం నిలిచిపోయాయి. ఆసుపత్రుల్లో సర్జరీలు ఆగిపోయాయి. మెట్రో రైళ్లలో ప్రయాణికులు చిక్కుబడిపోగా, నిలిచిపోయిన లిఫ్టులలోనుంచి బయటపడలేక చాలామంది అందులోనే ఉండిపోయారు. పవర్ గ్రిడ్‌ను పునరు ద్ధరించేందుకు విద్యుత్తు పంపిణీ సంస్థలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో స్పానిష్, పోర్చుగీస్ ప్రభుత్వాలు అత్యవసర క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాయి. స్పెయిన్‌కు ఈశాన్య సరిహద్దుల్లో ఉన్న ఫ్రాన్స్‌లోని కొంత భాగం కూడా తాత్కాలికంగా విద్యుత్తు సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఫ్రాన్స్‌లో కొంతభాగంతోపాటు పోర్చుగల్ వ్యాప్తంగా విద్యుత్తు సరఫరా స్తంభించినట్లు ఆ దేశ విద్యుత్తు సరఫరా సంస్థ ఆర్ఈఎన్ ధ్రువీకరించింది. ఐరోపాలో గంటలపాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం వెనుక సైబర్‌దాడి ఉండే అవకాశం లేకపోలేదని స్పెయిన్, పోర్చుగల్‌లోని పవర్ గ్రిడ్ అపరేటర్లు వెల్లడించాయి. స్పెయిన్, పోర్చుగల్‌లోని ప్రధాన నగరాలను కలిపే యూరప్‌లోని పవర్ గ్రిడ్‌పై సైబర్ దాడి జరిగి ఉండవచ్చని స్పానిష్ అధికారులు చెప్పారు. అయితే దీన్ని నిర్ధారించడానికి తమ వద్ద ఆధారాలు లేవని వారు తెలిపారు. ఈ తీవ్ర విద్యుత్తు సమస్యకు కారణాలు ఏమిటో ఎవరికీ అంతుబట్టడం లేదని, సైబర్ దాడి జరిగి ఉండవచ్చన్న వాదనను కూడా తోసి పారేయలేమని వారు చెప్పారు. విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ కోసం విద్యుత్తు కంపెనీలతో పని చేస్తున్నట్లు స్పానిష్ గ్రిడ్ ఆపరేటర్ రెడ్ ఎలెక్ట్రికా ప్రకటించింది. మాడ్రిడ్ అండర్‌గ్రౌండ్ వ్యవస్థను ఖాళీ చేయిస్తున్నట్లు స్పానిష్ రేడియో స్టేషన్లు తెలిపాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో మాడ్రిడ్ సిటీ సెంటర్ వద్ద భారీగాట్రాఫిక్ జామ్ అయినట్లు కేడర్ సెర్ రేడియో స్టేషన్ తెలిపింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడానికి కారణాలు ఏమిటో అధికారులు వివ రించలేకపోతున్నారు. సైబర్ దాడి జరిగే అవకాశాన్ని కూడా వారు తోసివేయడం లేదు. మాడ్రిడ్ వీధులలో వందలాది మంది ఉద్యోగులు తమ ఆఫీసు భవనాల బయట నిలబడ్డారు. ముఖ్యమైన భవనాల వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మాడ్రిడ్‌లోని నాలుగు ఆకాశహర్మ్యాలలో ఒకదాన్ని ఖాళీ చేయించినట్లు సాక్షులు తెలిపారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ఎక్కడికక్కడ ఆగిపోయిన మెట్రో కార్లు, ఎలివేటర్లలో వందలాది మంది ప్రజలు చిక్కుకుపోయినట్లు స్థానిక రేడియో తెలిపింది. దేశవ్యాప్తంగా ట్రాఫిక్ లైట్లు నిలిచిపోయినట్లు పోర్చుగీస్ పోలీసులు తెలిపారు. లిస్బన్, పోర్టోలో మెట్రోను మూసివేసినట్లు వారు చెప్పారు. రైళ్లు కూడా నిలిచిపోయినట్లు తెలిపారు. రైళ్లలోనే ప్రయాణికులు చిక్కుకుపోవడంతో సబ్‌వే స్తంభించి పోయినట్లు లిస్బన్‌కు చెందిన సబ్‌వే ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ మెట్రోపాలిటనో డేలిబ్బోవా తెలిపింది. బ్యాకప్ జనరేటర్లతో లిస్బన్ విమానాశ్రయం పనిచేస్తున్నదని పోర్చుగల్ టాప్ ఎయిర్ వర్గాలు తెలిపాయి. దేశవ్యాప్తంగా విమానాల రాకపోకలలో తీవ్ర జాప్యం ఏర్పడినట్లు స్పెయిన్‌లో 46 విమా నాశ్రయాలను నిర్వహిస్తున్న ఏఈఎన్ఏ వెల్లడించింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ఇంటర్‌నెట్, టెలిఫోన్ సర్వీసులకు కూడా అంతరాయం ఏర్పడింది. అత్యవసర సర్వీసులకు ఫిర్యాదు చేసేందుకు సైతం ప్రజలకు ఫోన్, నెట్ సౌకర్యం లేకుండాపోయింది. విద్యుత్తు లేకపోవడంతో అన్ని వ్యవస్థలూ స్తంభించిపోయాయని లిస్బన్‌లో నివసించే ఓ 23 ఏళ్ల అనువాద విద్యార్థిని తెలిపింది. ఏం జరుగుతోందో, ఎందుకు విద్యుత్తు నిలిచిపోయిందో తమకు ఏమీ తెలియడం లేదని ఆమె చెప్పింది. ట్రాఫిక్ లైట్లు పనిచేయకపోవడంతో రోడ్లన్నీ ట్రాఫిక్‌తో బీభత్సంగా ఉన్నాయని, పరిస్థితి భయానకంగా ఉందని ఆమె తెలిపింది. పోర్చుగల్‌లోని దవాఖానల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. విద్యుత్తు లేక పోవడంతో మిసెరికోర్డియా దవాఖానలో ముందు జాగ్ర త్తగా ఆపరేషన్లను రద్దు చేశారు. ప్రయాణికుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆపరేషన్లను రద్దు చేసినట్లు పోర్చుగల్‌లోని 24 దవాఖానలను నిర్వహించే యూని యన్ ఆఫ్ పోర్చుగీస్ మిసెరికోర్డియాస్(యూఎంపీ) తెలిపింది. పోర్చుగల్, స్పెయిన్‌లోని అనేక మెట్రో స్టేషన్లను అధికారులు మూసివేశారు. సోల్ మెట్రో స్టేషన్‌తోసహా అనేక చోట్ల ఎలివేటర్లలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు అత్యవసర సర్వీసుల సిబ్బంది శ్రమిస్తున్నారు.

# ఎన్‌కౌంటర్‌లో హతమైన ఉగ్రవాదిఫోన్‌లో మూసా ఫొటో





**శ్రీనగర్, ఏప్రిల్ 29:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతలోభాగంగా గతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన ఒక ఉగ్రవాదినుంచి స్వాధీనంచేసుకున్న ఫోన్‌నుంచి పహల్గాం మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మూసా ఫోటో బయటపడింది. బైసరన్‌లోయ ఉగ్రదాడిలో పాల్గొన్న విదేశీ ఉగ్రవాదులు జమ్ముకాశ్మీర్‌లోకి చాలాకాలం క్రితమే ప్రవేశించినట్లు దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి. సుమారు ఏడాదిన్నర క్రితమే ఒక ఉగ్రబృందం సాంబా కథువాలమధ్య సరి హద్దు కంచెను కత్తిరించింది. ఈ బృందంలో పహల్గాం దాడిలో పాల్గొన్న అలిభాయ్ అలియాస్ తాలా, హాసీమ్ ముసా అలియాస్ సులేమానీలు ఉన్నట్లు తేలింది.

అప్పటి నుంచి వీరు పలుదాడుల్లో పాల్గొన్నారు. దీనితోనే చొరబాట్ల అంశం దర్యాప్తులో కీలకం అయింది. బిఎస్‌ఎఫ్ సీనియర్ అధికారిపై హోంశాఖ ఇందుకు సంబంధించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

ప్రస్తుతం ఆర్మీ, రాష్ట్రీయ రైఫిల్స్ బృందాలు అనంత్‌నాగ్‌లోని పర్వతశ్రేణు ల్లో గాలింపును ముమ్మ రంచేసాయి. సాంకేతిక ఆధారాలు, స్థానిక జాతుల సహకారంతో ఈవేట సాగుతోందని అధికారులు వెల్లడించారు.


తెలంగాణ ప్రభుత్వం
**ఆత్మకూరు :: మునిసిపాలిటీ కార్యాలయము, వనపర్తి జిల్లా**

Roc.No.E1/46/కొటేషన్ ప్రకటన/2025, కొటేషన్ ప్రకటన తేది: 28.04.2025

ఆత్మకూరు మునిసిపాలిటీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి క్రింది ఐటమ్‌ల కొరకు కొటేషన్ ప్రకటన కోరుతోంది. ఆ మునిసిపాలిటీ సీల్డ్ కొటేషన్‌లు దాఖలుకు చివరి తేది: 30.04.2025 నుండి 03.05.2025 సమయం: సా.5.00 గం. వరకు. ఆసక్తిగల ఏజెన్సీలు లేదా సరఫరాదారుల నుండి విద్యుత్ మరమ్మతు ఐటమ్‌లు, నీటి పైప్‌లైన్ మరమ్మతు ఐటమ్‌లు, కొత్త బోర్ మోటార్లు మరియు సంబంధిత మరమ్మతు ఐటమ్‌లు, మరియు బ్లీచింగ్, సోడియం, హైపోక్లోరైడ్, లైమ్ పౌడర్, మలాథీన్, నీటి ట్యాంకర్ మరియు హరితహారం క్రింద ట్రీగార్డ్స్ ఇతర పారిశుద్ధ్య ఐటమ్‌లు వగైరా అన్ని రకాల మెటీరియల్స్ సరఫరా నిమిత్తం ఆసక్తి వ్యక్తీకరణ కోరబడుతోంది. నిబంధనలు: ఆత్మకూరు మునిసిపాలిటీ కమిషనర్ గార్కి సీల్డ్ E.O.I. అంగీకరించడం లేదా తిరస్కరించటానికి అన్ని అధికారాలు ఉన్నాయి మరియు ఐటమ్‌లకు అతి తక్కువ రేటు అంగీకరించబడుతుంది. కమిషనర్, ఆత్మకూరు మునిసిపాలిటీ. ఏ ఇతర వివరాలకైనా పనివేళలలో ఆ మునిసిపాలిటీ ఇంజినీరింగ్ విభాగంలో సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన మొబైల్ నం: కమిషనర్ (9000509039) మునిసిపల్ ఇంజనీర్ (7330690290).

DIPR.No.1035-PP/CL/Advt/1/2025-26, తేది: 29.04.2025 సం/- కమిషనర్, ఆత్మకూరు మునిసిపాలిటీ



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.05.2025న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # # H.No 11-2-30,1st Floor, Near Congress Bhavan, Wyra Road, Khammam - 507001. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**SREE MAHEERA KHAMMAM : SREE-06859, SREE-40138.**

**For More Details, Call : Kakkerla Sukumar : Mob. 9704858037**

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారి సమక్షంలో**
విద్యుత్ నియంత్రణ్ భవన్, G.T.S కాలనీ, కళ్యాణ్ నగర్, హైదరాబాద్ 500 045
Ph:(Off):040-23397625 Fax:040-23397489 Email:secy@tserc.gov.in

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్) | ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్)

**బహిరంగ ప్రకటన**

ఆర్థిక సంవత్సరము 2025-26కు సవరణ చేయబడిన పంపిణీ వ్యాపారం యొక్క సమగ్ర ఆదాయ ఆవశ్యకత (A R R) మరియు వీలింగ్ చార్జీలు

1. రెండు (2) విద్యుత్ పంపిణీ సంస్థలు, అనగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్) మరియు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్) ఆర్థిక సంవత్సరం 2023-24 యొక్క వార్షిక నిర్వహణ సమీక్ష (APR), 4వ నియంత్రణ కాలము (FY 2019-20 నుండి 2023-24 వరకు) యొక్క మొత్తం లాభాలు/నష్టాలు (EoCP) మరియు ఆర్థిక సంవత్సరం 2025-26కి పంపిణీ వ్యాపారం కోసం సవరించిన సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ARR) మరియు వీలింగ్ ఛార్జీల కోసం చేసిన దాఖలాల ఓ.పి.నం.31/2024 మరియు 32/2024 ప్రకారం, తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ఈ నోటీసులోని అనుబంధం-1, 2, 3 మరియు అనుబంధం-4లో సూచించిన విధంగా, ఆర్థిక సంవత్సరం 2023-24కి వార్షిక నిర్వహణ సమీక్ష (APR), 4వ నియంత్రణ కాలము (FY 2019-20 నుండి 2023-24 వరకు) యొక్క మొత్తం లాభాలు/నష్టాలు (EoCP) మరియు ఆర్థిక సంవత్సరం 2025-26కి పంపిణీ వ్యాపారం కోసం సవరించిన ARR మరియు వీలింగ్ ఛార్జీలను నిర్ణయించింది.
2. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు ఆ॥సం॥ 2025-26కు సవరణ చేయబడిన పంపిణీ వ్యాపారం యొక్క సమగ్ర ఆదాయ ఆవశ్యకత (A R R) మరియు వీలింగ్ ఛార్జీలను నిర్ణయించారు.
3. పంపిణీ వ్యాపారం యొక్క ఈ సమగ్ర ఆదాయ ఆవశ్యకత (A R R) మరియు వీలింగ్ చార్జీలు ఆ॥సం॥ 2025-26కు 01.05.2025 నుండి అమలులోకి వస్తాయి మరియు కమిషన్ వారు సవరించనంత వరకు ఇవి అమలులో ఉంటాయి.

సం/-
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
స్థలం : హైదరాబాద్, తేది: 30.04.2025

సం/-
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
స్థలం : హనుమకొండ, తేది: 30.04.2025

**అనుబంధం - I**
**2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క సమగ్ర ఆదాయ ఆవశ్యకత**
(రూ. కోట్లలో)

| వివరాలు | ఆమోదించబడిన |
|---|---|
| **టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్** | |
| O&M చార్జీలు | 3560.16 |
| వినియోగించిన మూల ధనం పై రాబడి | 569.35 |
| తరుగుదల | 828.44 |
| ఆదాయం పై పన్నులు | 0.00 |
| భద్రతా చర్యల కోసం ప్రత్యేక కేటాయింపులు | 0.00 |
| ఇతర ఖర్చులు | 20.20 |
| స్థూల సమగ్ర ఆదాయ ఆవశ్యకత | 4978.15 |
| (-) టారిఫేతర ఆదాయం | 506.76 |
| (-) వీలింగ్ చార్జీలు/ఓపెన్ ఆక్సెస్ నుండి ఆదాయం | 19.08 |
| నికర సమగ్ర ఆదాయ ఆవశ్యకత | 4452.31 |
| **టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్** | |
| O&M చార్జీలు | 2516.19 |
| వినియోగించిన మూల ధనం పై రాబడి | 278.10 |
| తరుగుదల | 355.65 |
| ఆదాయం పై పన్నులు | 0.00 |
| భద్రతా చర్యల కోసం ప్రత్యేక కేటాయింపులు | 0.00 |
| ఇతర ఖర్చులు | 21.01 |
| స్థూల సమగ్ర ఆదాయ ఆవశ్యకత | 3170.95 |
| (-) టారిఫేతర ఆదాయం | 165.48 |
| (-) వీలింగ్ చార్జీలు/ఓపెన్ ఆక్సెస్ నుండి ఆదాయం | 2.47 |
| నికర సమగ్ర ఆదాయ ఆవశ్యకత | 3003.00 |

**ఆర్థిక సంవత్సరం 2023 - 24 యొక్క మొత్తం లాభాలు / నష్టాలు**
(రూ. కోట్లలో)

| ఆర్థిక సంవత్సరం | టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ | టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ |
|---|---|---|
| 2023-24 | (716.05) | (1078.41) |

**అనుబంధం - II**
**4వ నియంత్రణ కాలము (FY 2019-20 నుండి 2023-24 వరకు) యొక్క నికర లాభాలు / నష్టాలు మొత్తం**
(రూ. కోట్లలో)

| ఆర్థిక సంవత్సరం | టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ ఆమోదించబడిన | టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ ఆమోదించబడిన |
|---|---|---|
| 2019-20 | 481.14 | 161.30 |
| 2020-21 | 542.68 | 485.74 |
| 2021-22 | 31.46 | 605.68 |
| 2022-23 | (369.40) | (829.91) |
| 2023-24 | (716.05) | (1078.42) |
| మొత్తం | **(30.17)** | **(655.61)** |

**అనుబంధం - III**
**ఆర్థిక సం॥ 2025-26కి పంపిణీ వ్యాపారం యొక్క నికర సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ఎఆర్ఆర్)**
(రూ. కోట్లలో)

| వివరాలు | ఆమోదించబడిన | |
|---|---|---|
| | టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ | టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ |
| O&M చార్జీలు | 3717.46 | 2,607.65 |
| తరుగుదల | 945.95 | 443.69 |
| అప్పు పై వడ్డీ మరియు ఆర్థిక చార్జీలు | 473.51 | 312.66 |
| నిర్వహణ మూలధనం పై వడ్డీ | 119.97 | 78.41 |
| ఈక్విటీ పై రాబడి | 243.79 | 151.92 |
| (-) | | |
| టారిఫేతర ఆదాయం | 606.79 | 175.26 |
| ఓపెన్ యాక్సెస్ చార్జీల నుండి ఆదాయం | 1.19 | 3.19 |
| (+) | | |
| నాల్గవ నియంత్రణకాలం యొక్క నికర లాభాలు/నష్టాలు మొత్తం | -30.17 | -655.61 |
| నికర సమగ్ర ఆదాయ ఆవశ్యకత | 4862.54 | 2760.27 |

**అనుబంధం - IV**
**ఆర్థిక సంవత్సరము 2025-26 యొక్క వీలింగ్ చార్జీలు**

| వివరాలు | ఆర్థిక సం॥ 2025-26 |
|---|---|
| **టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్** | |
| దీర్ఘకాలిక & మధ్యకాలిక | |
| 33KV (Rs/kVA/ నెలకు) | 46.58 |
| 11KV (Rs/kVA/ నెలకు) | 190.82 |
| LT (Rs/kVA/ నెలకు) | 635.10 |
| స్వల్పకాలిక | |
| 33KV (Rs/kVA/ గంటకు) | 0.0647 |
| 11KV (Rs/kVA/ గంటకు) | 0.2650 |
| LT (Rs/kVA/ గంటకు) | 0.8821 |
| **టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్** | |
| దీర్ఘకాలిక & మధ్యకాలిక | |
| 33KV (Rs/kVA/ నెలకు) | 31.77 |
| 11KV (Rs/kVA/ నెలకు) | 263.64 |
| LT (Rs/kVA/ నెలకు) | 777.80 |
| స్వల్పకాలిక | |
| 33KV (Rs/kVA/ గంటకు) | 0.0441 |
| 11KV (Rs/kVA/ గంటకు) | 0.3662 |
| LT (Rs/kVA/ గంటకు) | 1.0803 |

**ఆర్థిక సంవత్సరము 2025-26 యొక్క వీలింగ్ నష్టాలు** (% లో)

| వోల్టేజీ | ఆర్థిక సం॥ 2025-26 |
|---|---|
| **టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్** | |
| 33 kV | 3.16% |
| 11 kV | 4.04% |
| LT | 4.65% |
| **టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్** | |
| 33 kV | 2.97% |
| 11 kV | 3.71% |
| LT | 4.65% |

DIPR.NO. 1074-PP/CL/ADVT/1/2025-26 తేది: 29.04.2025

# కొత్త డిజిపి ఎంపికపై మొదలైన కసరత్తులు

## ఐదుగురు సీనియర్లతో కూడిన జాబితాను యుపిఎస్‌సికి పంపిన సర్కారు

### రేసులో శివధర్‌రెడ్డి, సివి ఆనంద్ ముందంజ

### మహిళకు ఇస్తే శిఖాగోయల్, సౌమ్యామిశ్రాల్లో ఒకరికి ఛాన్స్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖకు కొత్త బాస్ ఎంపికపై అప్పుడే కసరత్తులు మొదలయ్యాయి. వచ్చే సెప్టెంబర్ నెలలో పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత డిజిపి జితేందర్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు సీనియర్లతో కూడిన జాబితాను యుపిఎస్‌సికి పంపినట్లు తెలుస్తోంది. ఇందులో 1991 బ్యాచ్ అధికారి సిటీ పోలీసు కమిషనర్‌గా వున్న సి.వి ఆనంద్ సీనియర్. ఆయన తరువాత 1994 బ్యాచ్ అధికారులు కేంద్ర సర్వీసులో వున్న అధికారి వినాయక్ ప్రభాకర్ ఆప్టే, నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి, జైళ్ల శాఖ డిజిగా వున్న సౌమ్యా మిశ్రా, సిఐడి అధిపతిగా వు న్న శిఖా గోయల్‌ల పేర్లు వున్నాయని సమాచారం. ఇక డిజిపి రేసులో నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి, సిటీ కొత్వాల్ ఆనంద్‌లు ముందంజలో వున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మహిళాధికారిని డిజిపిగా నియమించాలని సర్కారు భావిస్తే జైళ్ల శాఖ డిజిగా వున్న సౌమ్యా మిశ్రా, సిఐడి అధిపతిగా వున్న శిఖా గోయల్ లలో ఒకరికి అవకాశం దక్కే వీలుంది. యుపిఎస్‌సికి పంపిన ఐదుగురి పేర్ల నుంచి ముగ్గురు అధికారులతో కూడిన జాబితా కేంద్రం నుంచి రాష్ట్రానికి అందనుం ది. అందులో నుంచి ఒకరిని రాష్ట్రం డిజిపిగా ఎంపిక చేయాల్సి వుంటుంది.

రాష్ట్ర పోలీసు విభాగాధిపతిగా ఎవరిని నియమించాలనే దానిపై ప్రభుత్వం సమాలోచనలు మొదలు పెట్టింది. యుపిఎస్‌సి నిబంధనలు, ప్రకాష్ సింగ్ బాదల్ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అనుసారం అన్ని రాష్ట్రాలు డిజిపిలను ఎంపిక చేయాల్సి వుంది. అయితే కొంతకాలంగా దీనికి బదులుగా తాత్కాలిక డి జిపిగా తమకు ఇష్టమైన వారిని కొన్ని రాష్ట్రాలు నియమించుకోవడం జరుగుతోంది. రాష్ట్ర ప్రస్తుత ఇన్‌ఛార్జి డిజిపిగా వున్న జితేందర్ ఇలా నియమితులైన వారే కావడం గమనార్హం. గత ఏడాది జూలై పదవ తేదీన అప్పటి డిజిపి రవి గుప్తా స్థానంలో అప్పట్లో హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా వున్న జితేందర్ ఆకస్మికంగా పోలీసు బాస్‌గా నియమితులయ్యారు. రవి గుప్తాను హోం శాఖ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ చేశారు. జితేందర్‌ను డిజిపిగా నియమించిన తరువాత రాష్ట్ర ప్రభు త్వం నిబంధనల ప్రకారం యుపిఎస్‌సికి సీనియర్లతో కూడిన జాబితాను పంపలేదు. దీనిపై యుపిఎస్‌సి నుంచి, కేంద్ర హోం శాఖ నుంచి ఎలాంటి అభ్యంతరా లు వచ్చిన దాఖలాలు లేవు. ఇక తాజా విషయానికి వస్తే ప్రస్తుత డిజిపి జితేందర్ 1992 బ్యాచ్ అధికారి. యుపిఎస్‌సి నిబంధనల ప్రకారం జితేందర్ డిజిపిగా రెండేళ్లు పనిచేయాల్సి వుంది.

అయితే మారిన పరిస్థితుల్లో ఆయన డిజిపిగా రెండేళ్లు వుండే అవకాశాలు లేవు. తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటి డిజిపి అ నురాగ్ శర్మ, ద్వితీయ డిజిపి మహేందర్ రెడ్డి మొదట ఇన్‌ఛార్జి డిజిపిలుగానే నియమించబడ్డా యుపిఎస్‌సి నుంచి ఆదేశాలు వచ్చాక పూర్తిస్థాయి డిజిపిలుగా ప నిచేశారు. వారి తరువాత డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన అంజనీ కుమార్‌ను గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వేళ నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. అనంతరం వచ్చిన రవి గుప్తాను సర్కారు ఏడు నెలలకే బదిలీ చేసింది. ప్రస్తుతం డిజిపి ఎంపిక విషయంలో సర్కారు నిబంధనల ను పాటించేందుకు మొగ్గుచూపడంతో యుపిఎస్‌సికి ఐదుగురి పేర్లతో జాబితా వెళ్లిందని తెలిసింది.

ఇందులో సీనియర్‌గా వున్న సి.వి ఆనంద్ 2028 జూన్ నె ల వరకు సర్వీసు వుంది. వీరి తరువాత సీనియర్ కేంద్ర సర్వీసు అధికారి వినాయక్ ప్రభాకర్ ఆప్టేకు 2029 అక్టోబర్ వరకు సర్వీసు వుండగా ఆయన తరువాత సీనియర్ అధికారి నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి వచ్చే ఏడాది ఏప్రిల్ నెలలో పదవీ విరమణ చేయనున్నారు. వీరి తరువాత సీనియర్ అయిన జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా 2027 డిసెంబర్ నెల వరకు, సిఐడి అధిపతి శిఖా గోయల్‌కు 2029 మార్చి నెల వరకు సర్వీసు వుంది. యుపిఎస్‌సికి రాష్ట్రం నుంచి వెళ్లిన ఐదుగురి జాబితా వివరాలు ఇవి. ఇందులో నుంచి సీనియారిటీ, వ్యక్తిగత సర్వీసు రికార్డు సవ్యంగా వున్నముగ్గురిని కేంద్రం రాష్ట్రానికి పంపే వీలుంది. ఈ లెక్కన సీనియారిటీ లిస్టులో ఆనంద్ ముందుంటారు. ఆయన తరువాత కేంద్ర సర్వీసులో వున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే, ఆ తరువాత నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డిల పేర్లు వుండే వీలుంది. ఒకవేళ కేంద్ర సర్వీసులో వున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే రాష్ట్రానికి వచ్చేందుకు ఇష్టం చూపకుంటే ఆయన స్థానంలో జైళ్ల శాఖ డిజిగా వున్న సౌమ్యా మిశ్రా పేరు వుండే వీలుంది. ఒకవేళ వీరిలో ఎవరి పేరు అయినా వద్దనుకుంటే చివరగా సిఐడి బాస్‌గా వున్న శిఖా గోయల్ పేరు వుండే అవకాశా లున్నాయి. వాస్తవానికి రాష్ట్రంలో ఐపిఎస్ అధికారుల్లో సీనియర్ హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా. 1990 బ్యాచ్‌కు చెందిన ఆయన ఈ ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తరువాత విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ డిజిగా వున్న 1994 బ్యాచ్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో డిజిపి ఎంపికలో వీరి పేర్లను పరిగణలోకి తీసుకోన్నట్లు తెలిసింది.

**డిజిపి రేసులో శివధర్‌రెడ్డి, ఆనంద్ ముందంజ**

ఇదిలా ఉండగా డిజిపి ఎంపికకు సర్కారు కసరత్తులు మొదలు పెట్టిన నేపథ్యంలో కొత్త పోలీసు బాస్‌గా ఎవరు నియమితులవుతారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ విషయంలో నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి, సిటీ కొత్వాల్ ఆనంద్ ముందం జలో వున్నారని తెలిసింది. గతంలో సీనియర్ ఆనంద్‌ను కాదని రాష్ట్ర సర్కారు 1992 బ్యాచ్ అధికారి జితేందర్‌ను నియమించడం తెలిసిందే. ఈసారి తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆనంద్ తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం చివరి నిమిషంలో ఎవరినైనా నియమించే అవకాశాలు న్నాయని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ మహిళాధికారినికి డిజి పిగా అవకాశం ఇవ్వదలిస్తే సౌమ్యా మిశ్రా, శిఖా గోయల్‌లలో ఒకరికి ఈ పోస్టు దక్కే వీలుంది.



## అత్తాపూర్‌లో వర్ధమాన్ మహిళ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 12వ శాఖ ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** వర్ధమాన్ మహిళ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తన 12వ శాఖను అత్తాపూర్‌లో ప్రారంభించారు. ఈ శాఖను ప్రముఖ బిల్డర్ మోతీలాల్ జైన్, పారిశ్రామికవేత్త రమేష్ బంగాడ్ ప్రారంభించారు. ఏటిఎం సౌకర్యాన్ని రఘురామ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్‌డైరెక్టర్ డాక్టర్ ఎం.సచ్చిదానందరావు ప్రారంభించారు. అదనపు సౌకర్యాలను డైరెక్టర్లు పూజజైన్, మదన్‌చంద్ జైన్‌లునావత్, ఎస్‌బిఎస్ మణియన్, ప్రఫుల్ చావ్డాతో కలిసి ప్రారంభించారు. చైర్మన్ శాంతిలాల్ డాగా నేతృత్వంలోని బ్యాంక్ డైరెక్టర్లు, స్థానిక ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు పలువురు హాజరు అయ్యారు. ఇది కస్టమర్ల సౌలభ్యాన్ని నిర్ధారించడానికి ఏటిఎం, లాకర్లు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలతో సహా ఆధునిక సౌకర్యాలను కలిగి ఉందని తెలిపారు. ఈ బ్రాంచ్‌లో బంగారు రుణాలు, వ్యాపార రుణాలు, మరిన్నింటితో సహా విస్తృత శ్రేణి ఆర్థిక సేవలను అందిస్తుందని, స్థానిక నివాసితులు మరియు వ్యాపారాలకు అసాధారణమైన కస్టమర్ సేవలను అందించడానికి నిబద్ధతతో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శాంతిలాల్ డాగా మాట్లాడుతూ వర్ధమాన్ మహిళా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మార్చి 31, 2025 నాటికి రూ. 995.00 కోట్ల వ్యాపార టర్నోవర్‌ను దాటిందదన్నారు. తెలంగాణ రాష్ట్రం అంతటా తన కార్యాచరణ ప్రాంతాన్ని విస్తరించడానికి ఇటీవల ఆమోదం పొందినందున, బ్యాంక్ గణనీయమైన విస్తరణకు సిద్ధంగా ఉంద్నరు. బ్యాంక్ త్వరలో జిల్లాల్లో శాఖలను ప్రారంభించాలని యోచిస్తుందని వెల్లడించారు.

## సమస్యలు పరిష్కరించకుంటే 7వ తేదీ నుంచి సమ్మె

### రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆర్టీసీ జెఎసి హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యం, ప్రభుత వ్ం తక్షణమే చర్చలకు ఆహ్వానించి పరిష్కారించాలని, లేని పక్షంలో మే 7వ తేదీ నుంచి సమ్మె తప్పదని తెలంగాణ ఆర్టీసీ జెఎసి హెచ్చరించింది. ఆర్టీసీ పరిరక్షణ, ప్రభుత్వ హామీలు, ఆర్టీసీలో సమ్మె తదితర అంశాలపై జాతీయ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి జెఎసి ఛైర్మన్, ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాబు, పద్మశ్రీ (సిఐటియు), అనురాధ (ఐఎఫ్‌టియు), రమేష్ (ఐఎఫ్‌టియు), కె.హన్మంత్‌ముదిరాజ్ ( జెఎసి కో-ఛైర్మన్, వైస్-ఛైర్మన్ థామస్‌రెడ్డి, కన్వీనర్ ఎం.డి.మౌలానా, కో-కన్వీనర్ కత్తుల యాదయ్య, టిఎంయు నాయకులు ఎన్.కమలాకర్, బి.యాదగిరి, టిజెఎంయు నాయకులు డివికె రావు, వి.బాబు, ఎండి రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలివేస్తే గత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టినగతే కా ంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. సమ్మె జరగవద్దని తాము కోరుకుంటున్నామని, సమ్మెపై జెఎసి జనవరి 27న ఇచ్చిన నోటీస్‌పై యాజమాన్యం నుంచిగాని ప్రభుత్వం నుంచిగాని ఏలాంటి స్పందన లేకపోవడం వల్లనే సమ్మె అనివార్యంగా భావిస్తున్నామన్నారు.

### భూదాన్ భూముల వ్యవహారం..

## సింగిల్ బెంచ్ తీర్పుపై ముగ్గురు ఐపిఎస్ అధికారులు హైకోర్టుకు

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన భూదాన్ భూముల వ్యవహారంలో 27 మంది అధికారులకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ముగ్గురు ఐపిఎస్ అధికారులు మంగళవారం నాడు హైకోర్టులో అప్పీల్ చేశారు. భూదాన్ భూములపై జరు గుతున్న రగడలో హైకోర్టు సింగిల్ బెంచ్ వారం రోజుల క్రితం ఈ తీర్పును వెలువరించగా దీనిపై సీనియర్ ఐపిఎస్ అధికారులు మహేష్ భగవత్, స్వాతి లక్రా , సౌమ్యా మిశ్రాలు అప్పీల్ దాఖలు చేశారు. ఇక్కడి భూముల్లో భారీగా అక్రమాలు జరిగాయని బిర్లా మహేష్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై సింగిల్ బెంచ్ సంచలన తీర్పును ఇచ్చింది. స్థానిక రైతులు 50 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూములను కొందరు అధికారులు, దళారులతో కలిసి కబ్జా చేయాలని చూస్తునా న్నరని, ఇందుకు ఫోర్జరీ పత్రాలు సృష్టించారని, ఈ విషయంలో కొంద రు రెవెన్యూ, ఇంకొందరు పోలీసు అధికారులు తమ వంతు సహాయం చే:శారని పిటిషన ర్ తెలి పాడు. ఇక్కడ అక్రమంగా భూములు పొందిన వారిలో కొందరు మాజీ చీఫ్ సెక్రటరీలతో పాటు మాజీ డిజిపిలు వున్నారని బిర్లా తన పిటిషన్‌లో తెలిపారు. రాష్ట్ర పోలీసులపై తనకు నమ్మకం లేదని, సిబిఐ లేదా ఈడీ చేత విచారణ చేయిస్తేనే నిజాలు వెలుగు చూస్తాయని ఆయన తెలిపారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ సీనియర్ ఐఎఎస్ అధికారి నవీన్ మిఠల్‌తో పాటు సీనియర్ ఐపిఎస్ అధికారి మహేష్ భగవత్, డాక్టర్ జ్ఞానముద్ర వంటి 26 మంది బ్యూరో క్రాట్లకు నోటీసులు ఇచ్చింది. సింగిల్ బెంచ్ నోటీసులపై ముగ్గురు ఐపిఎస్ అధికారులు హైకోర్టును ఆశ్రయించారు.

# పాక్ ఆలోచనల ప్రకారం వ్యవహారిస్తోన్న కాంగ్రెస్

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** పహల్గాం ఘటన తర్వాత యావద్భారత ప్రజలు, ప్రపంచ దేశాలు ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని నినదిస్తున్న సమయంలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సి న కాంగ్రెస్ పార్టీ అన్ని విలువలకు తిలోదకాలిచ్చి పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో మాట్లాడుతుందన్నారు. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతుందన్నారు. పాకిస్తాన్ మంత్రులు భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం, వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతుందన్నారు. పహల్గామ్ ఘటన తర్వాత భారతీయుల రక్తం ఉడుకుతుందన్నారు. పాక్‌కు దిమ్మదిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారన్నారు.

ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సి న బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్యగా కేంద్రమంత్రి అభివర్ణించారు. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి గాయబ్ అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగ ుతున్న అసహనానికి నిదర్శనం అన్నారు. కొంతకాలం క్రితం పాకిస్తాన్ అనుకూల ఉగ్ర వాదులు మహాశివుని శిరస్సు ను ఖండించి అక్కడ వారి జెండాను ఎగురవేసిన చిత్రాన్ని విడుదల చేశారు. ఒకవైపు ప్రధానమంత్రికి లేఖ రాసి పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం నిర్వహిం చాలని కోరుతున్న రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ మరోవైపు, దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీసేలా, దేశ ప్రధానమంత్రిని అవమానించేలా వ్యవహరించడం వారి మానసిక పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. మొన్న కర్ణాటక సిఎం సిద్దరామయ్య మాట్లాడుతూ మేం పాకిస్తాన్‌తో యుద్ధానికి వ్యతిరేకం అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మణిశంకర్ అయ్యర్ సహా పలువురు నాయకులు కూడా ఇలాగే దేశానికి వ్యతిరేకంగా మాట్లాడారు. నిన్న కేరళ కాంగ్రెస్ పార్టీ ఓ ట్వీట్ చేస్తూ సరిహద్దుకు 200 లోమీటర్ల దూరంలో ఉన్న పహల్గామ్‌లోకి ఉగ్రవాదులు ప్రవేశించే అవకాశం లేదు అని పేర్కొంది. ఇవన్నీ పాకిస్తాన్‌కు మద్దతుగా దేశ ఆత్మగౌరవాన్ని, భారత సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తుండటం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు ఆలోచనలకు పరాకాష్ట అన్నారు. రాహుల్‌గాంధీ కూడా విదేశాలకు వెళ్లి భారత దేశపు రాజ్యాంగబద్ధ సంస్థలపై వ్యతిరేకంగా మాట్లాడతారు అన్నారు. దేశం పట్ల, దేశంలోని వ్యవస్థల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అగౌరవ భావానికి నిదర్శనం అన్నారు.

**ఆకాశంపై ఉమ్మేస్తారా..!**

రాహుల్ గాంధీ ఉన్నట్లుండి, విదేశీ పర్యటనల పేరుతో, రెస్ట్ తీసుకోవడానికి అని చెప్పి పదేసి రోజులపాటు ఎక్కడెక్కడకి గాయబ్ అవుతారో దేశప్రజలందరికీ తెలుసు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 25 ఏళ్లుగా సెలవు తీసుకోకుండా తన విధులను నిర్వర్తిస్తున్నారు. పండగలను సైనికులతో, సఫాయి కర్మచారులతో, కార్మికకర్శకులతో జరుపుకుంటున్నారు. దేశంపై ఉగ్రదాడి జరిగిందని తెలియగానే హోంమంత్రి అమిత్ షాని వెంటనే పహల్గామ్‌కు పంపి తన విదేశీ పర్యటన నుంచి మధ్యలోనే వెనుదిరిగారు. ఇదీ ఆయన గొప్పదనం, బాధ్యతతో కూడిన అంకితభావానికి నిదర్శనం. నేడు దేశమంతా ఏకమై ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు ముందుకెళ్తున్న సమయంలో ఇలాంటి దుష్కృత్యాలకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీకి, పాకిస్తాన్‌కు ఏమాత్రం తేడాలేదని మరోసారి అర్థమైందన్నారు. అందుకే కాంగ్రెస్ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, దేశ ప్రజలందరి తరపున సూచిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

# అయోమయంలో ఇందిరమ్మ లబ్ధిదారులు

### 600 చదరపు అడుగుల కంటే ఎక్కువగా నిర్మించిన 280 మంది లబ్ధిదారులు

### నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగులు మించకూడదు: అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పేదలు చేపట్టిన ఇంటి నిర్మాణ విస్తీర్ణంపై ఆయా లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. 400 నుంచి 600 చదరపు అడుగుల పరిమితిని కొందరు అతిక్రమించడంతో మొదటి విడత బిల్లుల విడుదల నిలిచిపోయింది. గతంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ఇప్పుడు నిబంధనలు విధించడంపై లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. అయితే, 600 చదరపు అడుగులు దాటితే బిపిఎల్ పరిధి దాటుతారని అధికారులు చెబుతున్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఇళ్ల నిర్మాణం విషయంలో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే ఇళ్లను నిర్మించాలని షరతు విధించడంతో ఈ పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో మొదటి విడతగా 70,122 ఇళ్లకు అనుమతులు ఇవ్వగా.. 2,830 మంది లబ్ధిదారులు ఇప్పటికే పునాది పనులు పూర్తి చేశారు. అయితే వీరిలో దాదాపు 280 మంది 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టారని అధికారులు గుర్తించారు. దీంతో వారికి మొదటి విడత బిల్లు రూ.లక్షను విడుదల చేయడానికి అధికారులు నిరాకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునాదిలో మార్పులు చేసుకుంటేనే బిల్లులు చెల్లిస్తామని స్పష్టం చేశారు. దీనిపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సొంత స్థలాలు ఉన్నవారు తమకు నచ్చిన విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించుకోవచ్చని, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని ప్రభుత్వం అనేక సందర్భాల్లో చెప్పిందని వారు గుర్తు చేస్తున్నారు. అంతేకాకుండా, మోడల్ ఇళ్లను అందుబాటులో ఉంచి ఎలాంటి నిబంధనలు ఉండవని తెలిపిందంటున్నారు. ఇప్పుడు హఠాత్తుగా 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యలోనే నిర్మించాలని చెప్పడం సరికాదని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలతో పాటు అదనంగా తాము కూడా డబ్బులు ఖర్చు చేసుకుంటున్నామని, ఇప్పుడు నిబంధనలు విధిస్తే ఎలా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. అయితే 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధిలోకి రారని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి పేదల ఇళ్లను 400 చదరపు అడుగుల్లోనే నిర్మించాలని.. ప్రభుత్వం అదనంగా 200 చదరపు అడుగులకు పెంచిందని గృహ నిర్మాణ శాఖ ఎర్కొంటోంది. ఈ మేరకు ఇండ్ల నిర్మాణాలు చేపడితేనే బిల్లులు వస్తాయని క్లారిటీ ఇచ్చారు. ఇక మే 5వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఉండాలనే నిబంధనను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా యంత్రాంగాలకు గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ ఇంటి నిర్మాణాలను చేపట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

# మహిళా కమిషన్ ఎదుట ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

### కార్పొరేటర్‌పై అనుచిత వ్యాఖ్యల కేసు..

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ కీలక నేత, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంగళవారం మహిళా కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఎస్టీ మహిళా కార్పొరేటర్ అయిన సుజాతపై ఎమ్మెల్యే ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేసారని, కాంగ్రెస్ నేతలు మహిళా కమిషన్‌లో ఫిర్యాదు చేసారు. దీంతో వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే మంగళవారం మహిళా కమిషన్ ముందు ఎమ్మెల్యే దేవిరెడ్డి హాజరై వివరణ ఇచ్చారు. తనను అడిగిన ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు సుధీర్‌రెడ్డి చెప్పారు. రాజకీయ కక్షతోనే తనపై ఫిర్యాదు చేసారని మండిపడ్డారు. ప్రజల్లో తనకున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కొందరు కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని, కీలక వ్యాఖ్యలు చేసారు. ఈ అంశాన్ని అంత ఈజీగా వదిలిపెట్టబోనని, తప్పకుండా న్యాయపోరాటం చేస్తానని కీలక ప్రకటన చేసారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్‌ను ఉద్దేశించి సుధీర్‌రెడ్డి ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసారు. ఎస్టీ మహిళా కార్పొరేటర్ బానోత్ సుజాతనాయక్‌పై అసభ్యకర వ్యాఖ్యలు చేసినందుకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ ఫ్లోర్‌లీడర్ దర్పల్లి రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్పొ రేటర్లు మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారదకు ఫిర్యాదు చేసారు. ఒక ఎస్టీ మహిళను కాబట్టే తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, కమిషన్ ముందు సుజాత కన్నీటి పర్యంతమయ్యారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న మహిళా కమిషన్ ఎమ్మెల్యేకు నోటీసులు జారీచేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మహిళా కమిషన్ ఎదుట హాజరై ప్రశ్నలకు ఎమ్మెల్యే సమాధానమిచ్చారు.



మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరైన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి.

## జనగామ కుర్రాడికి ప్రభుత్వ సహాయం

### సిఎం రేవంత్‌రెడ్డి ఔదార్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 29:** తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి గొప్ప మనసు చాటుకున్నారు. జనగామలోని కుర్మవాడకు చెందిన పర్శ సాయి దీన పరిస్థితిపై సిఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. పర్శ స్థాయి ఆరోగ్య పరిస్థితి, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు మంగళవారం సాయంత్రం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రభుత్వం వైపు నుండి చేయగలిగిన సహాయ సహకారాలను అందించాలని అధికారులను ఆదేశించాను. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పర్శ సాయి ఇంటికి వెళ్లారు. వారికి ఇందిరమ్మ ఇల్లు.. ఆ కుటుంబ ఉపాధికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సాయికి నిమ్స్‌లో వైద్య సహాయం అందించడానికి నిర్ణయం తీసుకున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సాయి తల్లి లక్ష్మికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. మమ్మల్ని ఆదుకోండీ లేదా నా కొడుకును చంపేయండీ అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.

## కెసిఆర్ ఎప్పుడూ బాగుండాలి.. ప్రతిపక్షంలోనే ఉండాలి!

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యంగ్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎప్పుడూ బాగుండాలని, ప్రతిపక్షం లోనే ఉండాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి యేడాదిలో 22 వేల కోట్లు రుణమాఫీ ఏకకాలంలో చేశారని, కానీ కెసిఆర్ మాత్రం పది సంవత్సరాలలో 20 వేల కోట్లు మాఫీ చేశారన్నారు. కాంగ్రెస్ గొప్పనా బిఆర్ ఎస్ గొప్పనా అంటూ ప్రశ్నించారు. ఉచిత బస్సుల మహిళలు కొట్లాడుకుంటున్నారు అంటున్న కెసిఆర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం తప్పా అన్నారు. సీటు దొరకని వాళ్లు తిట్టుకుండొచ్చు సీట్లు కూర్చున్న మహిళలు మెచ్చుకుంటారు కదా అన్నారు. కెసిఆర్ సభ జరగడానికి మేము ఇచ్చిన స్వేచ్ఛనే కారణం అన్నారు. మీ హయంలో మమల్ని అరెస్టులు చేశారన్నారు.

## దేశ చరిత్రను తిరగరాసిన ఇందిర

### యువజన కాంగ్రెస్ వర్క్‌షాప్‌లో మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** ప్రియదర్శిని, ఐరన్ లేడీగా ఇందిరా గాంధీ గారికి పేరు ఉంది. ఇందిరమ్మ చరిత్ర తిరిగేస్తే దేశం కోసం సమాజం కోసం అనేక త్యాగాలు చేశారని, పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం పోచారంలో మహిళా సాధికారతపై యువజన కాంగ్రెస్ ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఇందిరమ్మ ఒక స్ఫూర్తిదాయకమని, స్వతంత్ర పోరాటంలో నెహ్రూని బ్రిటిష్ వారు జైల్లో పెడితే పార్టీ కార్యకర్తల కోసం ఇందిరమ్మ చురుకైన పాత్ర పోషించి దేశ ప్రజలకు సేవలు అందించారన్నారు. పార్టీ వ్యవహారంలో చురుకుగా పాల్గొని, దేశ ప్రజల శ్రేయస్సు కోసం కుటుంబ వ్యవహారాలను, పార్టీని ఎంతో సహనంతో రాజకీయ వ్యవహారాలు నడిపించారన్నారు. చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలు పడి ఇందిరమ్మ పైకి వచ్చారని, తండ్రి మరణం అనం తరం పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీని అధికారంలోకి తెచ్చి ప్రజలకు సేవలు అందించారన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, సత్యం, కృష్ణమోహన్, వెంకటేష్ తదితరులు

## స్థానిక రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాకే ఎన్నికలు జరపాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42శాతంకు పెంచుతూ ఉత్తర్వులు జారిచేయాలని, లేనిపక్షంలో ఊరు వాడలలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలు చేపడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం కాచిగూడ లో జరిగిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోర్ కమిటి సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయాన్ని ప్రస్తావించకుండానే మూడు రోజుల క్రితం పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపుతామని ప్రకటించారని ఆయన తెలిపారు. వాస్తవంగా దాదాపు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుందన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. ఇది పరిష్కారం కాకుండా రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్ళడం న్యాయం కాదన్నారు. బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేశారని, చట్టం చేసిన తరువాత ఇంతవరకు జీవోను జారీ కాలేదన్నారు.

## నేడు తిరుమలగిరి ఆర్టీఓ కార్యాలయంలో సారథి పోర్టల్ ప్రారంభం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ నిర్దేశకత్వంలో ఎన్ఐసి ద్వారా అభివృద్ధి చేసిన డిజిటల్ సేవలైన సారథి పోర్టల్‌ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు(బుధవారం) ప్రారంభించనున్నారు. తిరుమలగిరిలోని ఆర్‌టివో కార్యాలయంలో సాయంత్రం 4 గంటలకు పోర్టల్‌ను ప్రారంభించనున్నారు. సారథి, వాహన్ అప్లికేషన్లను ఇతర రాష్ట్రాల మాదిరిగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సారథి అప్లికేషను బుధవారం సికింద్రాబాద్‌లో ఉన్న తిరుమగిరి ఆర్‌టివో కార్యాలయంలో పైలట్ ప్రాజెక్టుగా మంత్రి పొన్నం ప్రారంభించనున్నారు.

## ప్రాంతీయ పార్టీలకు చరమగీతం పాడేందుకు ఒకే దేశం ఒకే ఎన్నిక జరగాలి

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్‌బన్సల్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై దేశ వ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ నూతన చర్చకు తెరలేపిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన ్సల్ తెలిపారు. బిజెవైఎం జాతీయ కోశాధికారి టీమ్ సాయి, పీఎం సాయిప్రసాద్‌ల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కంటోన్మెంట్ 7వ వార్డు తిరుమలగిరిలోని జయలక్ష్మి గార్డెన్‌లో ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై నిర్వహించిన సదసు ్సకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక మూలంగా ఎన్నికల ఖర్చుతో పాటు, ఎన్నికలకు అధికారుల, ఉద్యోగుల సమయం కూడా వృధా అవుతుందన్నారు. జమిలి ఎన్నికలు నిర్వహిస్తే దక్షిణ భారదేశంలోని ప్రాంతీయ పార్టీలలో వారసత్వ, కుటుంబ రాజకీయాలకు, చరమ గీతం పాడవచ్చాన్నారు.

దేశ వ్యాప్తంగా ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి నూతన చర్చను బిజెపి ప్రారంభించిందన్నారు. జమిలీ ఎన్నికల మూలంగా దేశంలో సుపరిపాలన సాధ్యం అవుతుందన్నారు. ప్రాంతీయ పార్టీల మనుగడ దెబ్బతింటుందనే ఉద్దేశంతో జమిలి ఎన్నికలకు ప్రాంతీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, బిజెవైఎం నేషనల్ కోశాధికారి సురేశ్ కొచటిల్, మాజీ ఎమ్మెల్యే రాంచందర్ రావ్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రామక్రిష్ణ, మల్లికార్జున్, బి.ఎన్.శ్రీనివాస్, మేకల సారంగపాని, డాక్టర్ వంషా తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న టెట్ దరఖాస్తు గడువు

### ఇప్పటి వరకు 1,34,011 దరఖాస్తులు

**జూన్ 15నుంచి 30 వరకు పరీక్షలు, జులై 22న ఫలితాలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) దరఖాస్తుల గడువు నేటి(బుధవారం- ఏప్రిల్30)తో ముగియనుంది. ఈ నెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం వరకు 1,34,011 దరఖాస్తులు వచ్చినట్టు టెట్-2025 ఛైర్‌పర్సన్, పాఠశాల విద్య డైరెక్టర్ ఈవి నరసింహరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 1,35,745 మంది ఫీజు చెల్లించగా వారిలో 1,34,011 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. పేపర్-1కి 38,577 మంది ఫీజు చెల్లించగా వారిలో 38,068 మంది దరఖాస్తు చేశారు. పేపర్-2కి 83,459 మంది ఫీజు పే చేయగా అందులో 82,433 మంది దరఖాస్తు చేశారు. ఇక రెండు పేపర్లకి 13,709 మంది ఫీజు చెల్లిస్తే వారిలో 13,510 మంది దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. టెట్ నోటిఫికేషన్‌ను ఈ నెల 11న ప్రభుత్వం జారీ చేయగా 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. నేటితో గడువు ముగియనుంది. పేపర్-1, పేపర్-2కి రూ.750గా పరీక్ష ఫీజును నిర్ణయించారు. రెండు పేపర్లు రాయాలనుకునే వారు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 15నుంచి 30 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో పరీక్షలను నిర్వహించనున్నారు. ఎడిట్ ఆప్షన్ ఉన్నందున ఇప్పటి వరకు పేపర్-1లో 1256మంది, పేపర్-2లో 2305 మంది, రెండు పేపర్లకి 477 మంది కలిపి మొత్తంగా 4038 మంది తమ దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. జులై 22న ఫలితాలను విడుదల చేయనున్నట్టు నోటిఫికేషన్‌లో వెల్లడించారు.

## నేటితో ముగియనున్న ఎల్‌ఆర్ఎస్ గడువు

### సాంకేతిక సమస్యలతో ఆందోళన చెందుతున్న దరఖాస్తు దారులు

**గడువు పెంచేది లేదని స్పష్టం చేసిన రెవెన్యూ మంత్రి**

**హైదరాబాద్, ఏప్రిల్ 29 ,ప్రభాతవార్త :**ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ముఖ్య విజ్ఞప్తి. బుధవారంతో ముగియనుంది.ఇప్పటికే ఇందుకు సంబంధించిన గడువును కూడా పెంచబోమని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో ఈ ఒక్క రోజే గడువు తేదీ ఉండటంతో ఆసక్తి ఉన్న అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా దరఖాస్తులు మాత్రం పరిష్కారం కావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీతో అవకాశం ఇవ్వగా స్థల యజమానులు మాత్రం అప్లై చేసినప్పుడు చుక్కలు కనిపిస్తున్నాయి. లేఅవుట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారులకు రూ.25వేల నుంచి రూ.లక్షల్లో ఫీజు అనేది వస్తుంది. ఈ మొత్తాన్ని చెల్లించేందుకు యజమాని ముందుకు వస్తుండగా ఆ అర్జీలకు రకరకాల కొర్రీలు చూపుతుండటంతో నానా అవస్థలు పడుతున్నారు. వాస్తవానికి ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తు దారులు అన్ని పత్రాలతో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాత ఎల్1 అధికారికి వెళతాయి. ఇక్కడ పరిశీలన, పత్రాలు అప్‌లోడ్ చేసిన తర్వాత ఎల్2కు వెళ్తాయి. ఎల్2లో మదింపు జరగాల్సి ఉండగా వీరు లాగిన్‌లో మళ్ళీ ఎల్1లో పెండింగ్ అని చూపిస్తున్నాయి. అయితే అన్ని సవ్యంగా ఉన్న దర ఖాస్తులు ఫీజు చెల్లించిన వారిలో కొందరికి ఐజిఆర్ఎస్ పెండింగ్ సూచి స్తోంది.ఫీజు చెల్లించిన అనంతరం ఇరిగేషన్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అన్ని పత్రాలు తీసుకు వచ్చి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అవన్నీ పూర్తయితే మళ్ళీ ఎల్1 పెండింగ్ వస్తోంది. ఫీజు కట్టిన దరఖాస్తులు వెబ్‌సైట్ లో అసలు కనిపించడం లేదు. అవి ఎక్కడా ఉన్నాయనే విషయం కూడా దరఖాస్తు దారనికి తెలియక పోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు.



## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన శ్రీచైతన్య స్కూల్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** శ్రీచైతన్య స్కూల్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌ని మంగళవారం శ్రీచైతన్య స్కూల్, గోసాల, విజయవాడలో పెనమలూరు నియోజకవర్గ ఎంఎల్ఏ బోడే ప్రసాద్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ విజయవాడ జోన్ ఈజీఎం మురళీ కృష్ణ, నెల్లూరు జోన్ ఏజీఎం శ్రీకాంత్, రాజమండ్రి ఏజీఎం పార్థసారథి, కాలేజీ ఏజీఎంలు సురేశ్, చిన్మయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జోన్స్ నుండి 1392 మంది శ్రీచైతన్య విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడానికి వచ్చారు. వాలీబాల్, త్రో బాల్, షటిల్ బాడ్మింటన్, 100మీటర్ల పరుగు, షాట్‌ఫుట్ వంటి అంశాలలో పోటీలు 29, 30 తేదీలలో జరుగుతాయని తెలిపారు. దానికిముందు బ్రాంచిల స్థాయిలో జరిగిన ప్రాథమిక స్థాయి క్రీడా పోటీలలో 298 బ్రాంచిలనుండి 221403 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరినుండి బ్రాంచికి 110 మంది విద్యార్థుల చొప్పున 32780 మందిని ఎంపిక చేసి వారికి జోనల్ స్థాయి పోటీలను నిర్వహించగా వారిలో 1392 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శ్రీచైతన్య స్కూల్ నాణ్యమైన, మెరుగైన విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ తమ విద్యార్థులను వారికి ఇష్టమైన క్రీడాంశాలలో శిక్షణనిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, విద్యార్థుల, తల్లిదండ్రుల మన్ననలను పొందుతోంది. శ్రీచైతన్య స్కూల్ రీజినల్ ఇన్ ఛార్జీలు, పిఇటి రిసోర్స్ పర్సన్ రాజశేఖర్, జోనల్ అకడెమిక్ కోఆర్డినేటర్లు, జోనల్ పిఇటిలు, ప్రిన్సిపాల్స్, డీన్స్, వైస్ ప్రిన్సిపాల్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీచైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ ఈ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జలవిజ్ఞాన నిధి విద్యాసాగర్ రావు: కేటీఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్29:** సాగునీటిరంగ నిపుణులు ఆర్ విద్యాసాగర్ రావు వర్ధంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న వివక్షను, జల దోపిడీని ప్రజలకు అర్థమయ్యే భాషలో సులువుగా వివరించిన మేధావి మన విద్యాసాగర్ రావు అని కొనియాడారు. తెలంగాణ జనహృదయాల్లో ఒక జలవిజ్ఞాన నిధిగా, నీళ్ళ సారుగా నిలిచిపోయిన వారు సాగునీటి రంగంలో చేసిన కృషి అనితరసాధ్యం. కృష్ణా,గోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటా కోసం వారి చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యాసాగర్ రావు మరణం తర్వాత కేసీఆర్ ప్రభుత్వం, ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా డిండి ఎత్తిపోతల పథకానికి ఆయన పేరు పెట్టింది. విద్యాసాగర్ రావు జన్మస్థలం జాజిరెడ్డిగూడెంలో ఆయన పేరు మీద ఒక సబ్‌మార్కెట్ యార్డును నిర్మించింది అని కేటీఆర్ గుర్తు చేశారు.

## ఎన్‌డిసిఎ నివేదికలో అవినీతి జాడే లేదు

### ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలే: హరీశ్‌రావు కౌంటర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్29:** కాళేశ్వరంపై ఎన్‌డిసిఎ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడినవన్నీ అబద్ధాలేనని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా బిఆర్ఎస్ రజతోత్సవ సభ, కెసిఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తు న్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారిం దని వ్యాఖ్యానించారు. కాళేశ్వరంపై ఎన్‌డిసిఎ నివేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌పై హరీశ్‌రావు స్పందిస్తూ పలువురు నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కౌంటర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నోట్స్ విడుదల చేశారు. ఉత్తమ్ ప్రసంగంలో సంగతి లేదు, సబ్జెక్ట్ లేదు, సారం లేదు. తీరా చూస్తే ఈ సారి కూడా ప్రిపేర్ అయినట్లు లేరు అని పేర్కొన్నారు.

# త్వరలోనే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు

### అంబర్ పేటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసుకుంటామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి శ్రీ రమణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ఎఐసిసి సెక్రెటరీ విశ్వనాథ్, ఎఐసిసి సెక్రటరీ, ఎమ్మెల్యే విష్ణునాథ్ తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికి వి.హనుమంతరావు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి అమలు చేస్తున్నమని వివరించారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రాజకీయ, ఉపాధి ,విద్య అవకాశం కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణకు జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ చేస్తున్న ప్రయత్నంలో భాగస్వాములుకావాలన్నారు. హనుమంతరావు కోరిన విధంగా త్వరలోనే అంబర్ పేట్ లో గౌతు లచ్చన్న ఆడిటోరియ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు మాట్లాడుతూ.. పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగిందని, గత ఐదు సంవత్సరాల పోరాట ఫలితంగా ఆంబర్ పేట్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బతుకమ్మ కుంటను భూ కబ్జాదారుల నుంచి కాపాడుకోవడంతో పాటు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నమని



మంగళవారం రాత్రి శ్రీ రమణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో విహెచ్ తదితరులున్నారు

తెలిపారు. ఏఐసిసి సెక్రెటరీ విశ్వనాథన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ , సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ ఎమ్మెల్యే కమలాకర్, ఇందిరా శోభన్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్,టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ రామ్మోహన్, గడ్డం శ్రీధర్, కోటం అనిల్, మహేష్, లక్ష్మణ్ తదితరులు

# వానాకాలంలో 1.31 కోట్ల ఎకరాల్లో పంటలు

### వానాకాలం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిన వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తెలంగాణలోవానాకాలం సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా 1.31 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు వానాకాలం సీజన్ లో పంటల సాగుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ఖరారు చేసింది. ఇందులో 66.80లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. అదే విధంగా రెండో ప్రధాన పంటగా 50లక్షల ఎకరాల్లో పత్తి సాగును చేపట్టాలని నిర్ణయించింది. ఇక మొక్కజొన్నలు 6 లక్షల ఎకరాల్లో, కంది పంట 5.10 లక్షల ఎకరాల్లో సాగవుతాయని లెక్కకట్టింది. వీటితో పాటు, మిర్చి 1.90 లక్షల ఎకరాలు, సోయా చిక్కుడు 9 లక్షల ఎకరాలు, పెసర్లు 65 వేల ఎకరాలు, మినుములు 28వేల ఎకరాల్లో సాగు చేయాలని నిర్ణయించింది. అలాగే వేరుశనగ 26 వేల ఎకరాలు, నువ్వులు 650 ఎకరాలు, పొద్దు తిరుగుడు 150 ఎకరాలు, కుసుమలు 3,600 ఎకరాల్లో సాగు కావచ్చని వ్యవసాయశాఖ గణాంకాలు వేస్తోంది. చిరు ధాన్యాల పంటలు కూడా తక్కువగా సాగు చేసే అవకాశం ఉందని భావిస్తోంది. జొన్నలు 39 వేల ఎకరాలు, సజ్జలు 1200 ఎకరాల్లోనే సాగు అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. గడిచిన యాసంగి సీజన్లో మొత్తం 78 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, వరి 59 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 9లక్షలు, వేరుశనగ 2.2 లక్షలు, శనగ 1.7 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. వరిలో సన్న రకాల సాగు పెరిగే అవకాశం ఉన్నందున విత్తనాలను అధిక మొత్తంలో ఉంతోంది. ఈ సాగుకు తగినట్లుగా 16.70 లక్షల క్వింటాళ్ళ వరి విత్తనాలు, 48 వేల క్వింటాళ్ల వెక్కజొన్న, 95 లక్షల పత్తి ప్యాకెట్లు, 1.35 లక్షల క్వింటాళ్ల సోయాచిక్కుడు విత్తనాలు అవసరమవుతాయని అంచనా వేసింది. అంతేకాకుండా పత్తికి సంబంధించి కూడా డిమాండ్ ఉన్న రకాలను అవసరం కంటే అధిక మొత్తంలో తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకోనుంది. ఇందులో భాగంగా 1.4 కోట్ల ప్రత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉంచనుంది. ఈ పంటలతో పాటు, పశువులకు మేతకు ఉపయోగపడే రకాలను 1.94 లక్షల క్విం టాళ్ల పచ్చిరొట్ట విత్తనాల సరఫరాకు ప్రతిపాదనలు చేసింది. ఈ విధంగా అన్ని పంటల విత్తనాలను ముందస్తుగానే రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోనుంది. కాగా ఈ సీజన్ నుంచి ఫసల్ భీమా అమలుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. బీమా మొత్తం ప్రీమియంలో రైతు వాటా 2 శాతం, యాసంగి పంటకాలంలో 1.5 శాతం, వాణిజ్య ఉద్యానపంటలకు 5 శాతం ప్రీమియం ఉంటుందని, మిగిలిన ప్రీమియంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం 50:50 భరించే విధంగా విధివిధానాలు ఖరారు చేస్తున్నారు.దిగుబడి ఆధారిత భీమా పథకం కింద వరి, మొక్కజొన్న, కంది, మినుము, సోయాబీన్, వేరుశనగ, శనగ, నువ్వులు మొదలైన పంటలు ఉంటాయి. వాతావరణ ఆధారిత బీమా పథకం కింద పత్తి, మిరప, మామిడి, ఆయిల్‌పామ్, టమాట,బత్తాయి పంటలకు బీమా వర్తింపచేసే విధంగా ప్లాన్‌చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## సిటీ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడ్డ అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరో అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా పట్టుబడింది. ఇందులో ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్లు కాగా మరో ఇద్దరు లోకల్ నేరగాళ్లు. వీరి వద్ద నుంచి కోటి 40 లక్షల రూపాయల విలువచేసే 1380 గ్రాముల హైడ్రోఫోనిక్ గంజాయి, 44 ఎల్ఎస్‌డి బ్లాట్స్, 250 గ్రాముల మాజిక్ మష్రూమ్స్‌ను కొంత నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) విశ్వ ప్రసాద్ మంగళ వారం మీడియాకు వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌కు చెందిన హర్షవర్ధన్ శ్రీవాస్తవ అలియాస్ హర్ష్ (30) ఓ అంతరాష్ట్ర డ్రగ్ స్మగ్లర్. ఆన్‌లైన్‌లో డ్రెడ్ మార్కెట్ సహా పలు రకాల వెబ్‌సైట్లలో హైడ్రోపోనిక్ గంజాయి (మట్టి అవసరం లేకుండా కేవలం కొబ్బరిపీచు, నీరు, రసాయనాల సహాయంతో పూల కుండీల లో సాగు చేస్తారు) సహా పలు రకాల డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొని దానిని ఎక్కువ ధరకు దేశ వ్యాప్తంగా తనకు నమ్మకంగా వుండే వారికి అమ్ముతుంటాడు. ఇత ని సన్నిహితుడు చెన్నైకి చెందిన శ్రీనివాస రాహుల్ (30) కూడా అంతరాష్ట్ర డ్రగ్ స్మగ్లర్. ఇతను కూడా వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్ లో డ్రగ్స్ కొంటూ తనకు పరి చయం వుండే



వివరాలను వెల్లడిస్తున్న నగర అదనపు పోలీసు కమిషనర్ విశ్వ ప్రసాద్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర ఉన్నారు

వారికి ఎక్కువ ధరకు అమ్ముతుంటాడు. ఇతనిపై చెన్నైలో ఇదివరకు ఒక కేసు వుంది. కాగా వీరి వద్ద నుంచి డ్రగ్స్ కొనేవారిలో సికింద్రాబాద్‌కు చెందిన అభిషేక్ (26), ధవల్ (29)లు వున్నారు. వీరంతా డ్రగ్స్ దందా కోసం నల్లకుంటకు వస్తున్నారనే సమాచారంతో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పక్కా సమాచారం సేకరించి మం గళవారం ఉదయం నిఘా వుంచింది. నలుగురు నల్లకుంట వద్దకు రాగానే నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు ఒక్కసారిగా దాడిచేసి పట్టుకున్నారు. వీరి వద్ద 1.380 కిలోల హైడ్రో ఫోనిక్ గంజాయి, 44 ఎల్ఎస్‌డి బ్లాట్స్, 250 గ్రాముల మాజిక్ మష్రూమ్స్, పది వేల 640 రూపాయల నగదును జప్తు చేశారు. పట్టుబడ్డ నలుగురిని తదుపరి విచారణ నిమిత్తం నల్లకుంట పోలీసులకు అప్పగించారు. కాగా నగరంలో డ్రగ్స్ గురించి ఎవరి వద్ద ఎలాంటి సమాచారం వున్నా వెంటనే పోలీసులకు చెప్పాలని నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) విశ్వ ప్రసాద్ కోరారు. డ్రగ్స్ విష యంలో కఠినంగా వుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లిలో విషాదం



**తల్లాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించిన సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో నలుగురు కొన ఊపిరితో చికిత్స పొందుతున్న సంఘట నతో మిట్టపల్లిలో విషాదం నెలకొంది. రాత్రి 7.30లకు సంఘటన జరి గిన గ్రామంలో మంగళవారం ఉదయం వరకు తెలియకపోవడం చర్చనీ యాంశంగా మారింది. సాధారణంగా 108 వస్తేనే గుమ్మిగూడే పరిస్థితి ఉండగా నలుగురు పిల్లలు, ముగ్గురు పెద్దలకు తీవ్ర గాయాలైతే వారి ఆర్తనా దాలు గ్రామంలోని చుట్టుపక్కల ఇళ్ళకు కూడా తెలియకపోవడంతో పలు అను మానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటన జరిగినప్పుడు వినోద్‌కుమార్ భార్య కిరాణ కొట్టుకు వెళ్ళడంతో ఆమె ప్రాణాలతో బయ ట పడినట్లైంది. ఒక్కసారి గ్యాస్ లీక్ సంఘటనతో మిట్టపల్లి సంఘటన పలువురిని కలిచివేసింది. **కన్నీరు పెట్టుకున్న ప్రధానోపాధ్యాయుడు:** వినోద్‌కుమార్‌కు ఇద్దరు కవల పిల్లలుకాగా. ఇద్దరు మిట్టపల్లి ప్రాథమిక పాఠశాలలోనే 1వ తరగతి చదువు తున్నారు. వినోద్‌కుమార్ పేదరికంలో ఉండగా పిల్లలు అప్పుడప్పుడు పాఠశాలలకు దుమ్మా కొడుతుండగా హెచ్ఎం రాయల నరసింహారావు తన వాహనంలో పిల్లలను ఎక్కించుకుని పాఠశాలకు తీసుకువెళ్ళే పరిస్థితి ఉండగా సోమవారం రాత్రి జరిగిన సంఘటనతో పిల్లలు ఆసుపత్రిలో విగతజీవులుగా పడి ఉండగా జిల్లా పిఆర్‌టియూ అధ్యక్షుడు యనమద్దివెంకటేశ్వర్లుతో కలిసి వెళ్ళి కన్నీటి పర్యంతమయ్యారు.

## భూదాన్ భూముల వ్యవహారంపై ఇడి సంచలన ప్రకటన

## భూదాన్ భూముల్లో అక్రమాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన భూదాన్ భూముల వ్యవ హారంలో సోమవారం నాడు నగరంలోని పలుచోట్ల నిర్వహిం చిన సోదాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మంగళవారం నాడు ప్రకటన విడుదల చేసింది. భూదాన్ భూముల్లో అక్రమాలు జరిగాయని, ఇందుకోసం కొందరు నకిలీ పత్రాలు సృష్టించారని, రెవెన్యూ రికార్డులను మార్చారని ఈడీ పేర్కొంది. నిషేధిత జాబితా నుంచి పేర్కొన్న భూమిని డి.. నోటిఫై చేయడంతో పాటు కొన్ని ప్రైవేటు పార్టీలకు ఈ భూములను విక్రయించారని ఈడీ వెల్లడించింది. భూదాన్ భూముల గోల్‌మాల్ వ్యవహారంలో పోలీసులు నమో దు చేసిన కేసుల ఆధారంగా తాము విచారణ చేశామని, ఇదే సమయంలో మనీలాండరింగ్ కింద ఐదు చోట్ల సోదా లు నిర్వహించామని ఈడీ తెలిపింది. కొంద రు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేయడం జరిగిందని, దీనిపై విచారణ చేస్తున్నామని ఈడీ పేర్కొంది. నకిలీ పత్రాలు సృష్టించి, ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డులను తారుమారు చేసి, ఇష్టానుసారం విక్రయాలు జరిపారని ఈడీ వెల్లడించింది. ఇక్కడ భూములను కొన్న వా రిలో ఐఎఎస్‌లతో పాటు ఐపిఎస్ అధికారులు, ఇంకొందరు ప్రముఖులు వున్నారని, వీటన్నింటిపై నిజాలు వెలికి తీసేందుకు విచారణ చేస్తున్నట్లు ఈడీ తెలిపిం ది. మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో గల భూ దాన్ భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తించామని ఈడీ తెలిపింది. ఖాదర్ వున్నీసా అనే మహిళ పూర్వికుల ఆస్తిగా చెప్పి రెవెన్యూ రికార్డులను ఇష్టానుసారంగా, మోసపూరితంగా మార్చే శారని ఈడీ తెలిపింది. దీంతో పాటు కొందరు దళారులతో కలిసి ఇక్కడి భూమిని వివిధ సంస్థల కు విక్రయించారని, దళారులు, మధ్యవర్తులుగా వున్న వారి నుంచి ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా భూమిని కొన్నారని ఈడి పేర్కొంది. ఇక్కడి భూమిపై నిషేధం వున్నా దీనిపై నోటిఫై చేసి, మరీ విక్రయాలు జరిపారని ఈడీ తెలిపింది. ఖాదరున్నీసా, మహమ్మద్ మురవర్ ఖాన్, మహ మ్మద్, లతీఫ్ షర్ఫాన్, మహమ్మద్ అక్తర్ షర్ఫాన్, మహమ్మద్ షకూర్‌లు ప్రభుత్వ భూమిని మోసపూరితంగా అమ్మకాలు చేయడంతో పాటు కొందరి నుంచి కొ నుగోలు చేశారని, దీనికి సంబం ధించిన అన్ని పత్రాలను జప్తు చేశామని ఈడీ పేర్కొంది. దాడుల సందర్భంగా 23 లక్షల రూపాయల నగదు, 12 వేల దిర్హామ్స్ (యుఏఈ)తో పాటు మహమ్మద్ ఫాం హౌజ్‌లో వున్న 45 కార్లను జప్తు చేశామని ఈడీ తెలిపింది. ఈ కేసుకు సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతోందని ఈడీ వెల్లడించింది.

## నేడు కంచి కామకోటి పీఠం 71వ ఆచార్యులుగా గణేష శర్మ అభిషేక వేడుక

### శుభాభినందనలు తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఎప్రిల్29:** కంచి కామకోటి పీఠం 71వ ఆచార్యులుగా దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేష శర్మ అభిషేక వేడుక శుభ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వారికి శుభాభినందనలు తెలియజేశారు.గణేష శర్మ ఋగ్వేద పండితులుగా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవికి,తెలంగాణ ప్రాంతానికి ఎనలేని ధార్మిక సేవ చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ఋగ్వేదం లోనే కాకుండా యజుర్వేదం, సామవేదం, షడాంగాలు, దశోపనిషత్తుల్లో జగద్గురు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి వారి కృపతో అపారమైన జ్ఞానార్జన చేశారని గుర్తు చేశారు. సనాతన ధర్మ గురుపరంపరకు, భక్తి తత్వానికి, జ్ఞాన మార్గానికి బాటలు వేసే ఈ వేడుక తెలంగాణ ప్రజలందరికీ మధుర జ్ఞాపకం కాబోతోందని అన్నారు. మంగళకరమైన అక్షయ తృతీయ రోజున (30 ఏప్రిల్) జరగనున్న ఈ అభిషేక వేడుక సందర్భంగా శ్రీ కంచి కామకోటి పీఠానికి తెలంగాణ ప్రజల తరఫున ముఖ్యమంత్రి ప్రణామాలు తెలియజేశారు. ఈ గురుపరంపర ధర్మాన్ని, జ్ఞానాన్ని, శాంతిని మానవాళికి ఎల్లప్పుడూ అందించాలని ఒక సందేశంలో ఆకాంక్షించారు.

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

## ఆసుపత్రి నుంచి శ్రీతేజ్ డిశ్చార్జ్



శ్రీతేజతో తల్లిదండ్రులు(ఫైల్)

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 29 ప్రభాత వార్త:** గత ఏడాది డిసెంబరులో హైదరాబాద్ లోని సంధ్య థియేటర్‌లో పుష్ప2 సినిమా ప్రీమియర్ షో సం దర్భంగా జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్, దాదాపు ఐదు నెలల సుదీర్ఘ చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి మంగళ వారం డిశ్చార్జ్ అయ్యాడు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత నిలకడగా ఉండటంతో, వైద్యులు అతడిని డిశ్చార్జ్ చేసి, తదుపరి సంరక్షణ కోసం రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించాలని సూచించారు. పుష్ప2 చిత్రం ప్రచార కార్యక్రమంలో జరిగిన ఈ దురదృష్టకర సంఘటనలో శ్రీతేజ్ తల్లి రేవతి మరణించిన విషయం తెలిసిందే.శ్రీతేజ్ మొత్తంగా 4 నెలల 25 రోజుల పాటు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.

## రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి, ప్రభాత వార్త:** భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని, గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను అలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందని అన్నారు. ధరణి తెచ్చిన భూవివాదాల కారణంగా రైతుల ఆవేదన, ఆక్రోశం తహసీల్దార్‌ల పై దాడి చేసే వరకు వెళ్లిందని అన్నారు. ధరణి వ్యవస్థ వల్ల రైతు తన భూమిని తాను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. అధికారులను గత ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి రాత్రికి రాత్రి వందల ఎకరాల భూములను వారి పేరు పైకి బదిలాయించుకున్నారని తెలిపారు. 30 సంవత్సరాల కింద ఉన్న భూములు విక్రయించి వెళ్లిపోయిన వారి పేర్లు ధరణిలో వచ్చాయని, దీనివల్ల అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్టీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సహకార సంఘం చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి, డీసీఓ రామానుజాచార్య, డీఏవో భాగ్యలక్ష్మి ్మ, తహసిల్దార్లు రమేష్, ఎంపీడీఓ మధుసూదన్, కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐ వలలో రైల్వే డిఓఎం

### సోలాపూర్,హైదరాబాద్,గుంతకల్లులలో సోదాలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** అవినీతి ఆరోపణలపై దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో డిఓఎంగా పనిచేస్తున్న ఓ అధికారిని మంగళవారం సిబిఐ అరెస్టు చేసింది. వివరాల్లోకి వెళితే : దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, చీఫ్ కంట్రోలర్‌ల నియామకాలకు సంబంధించి భారీఎత్తున లంచం డిమాండ్ చేసినట్లు సిబిఐకి ఫిర్యాదులు వెళ్లడంతో సదరు అధికారిపై నిఘా ఉంచినా సిబిఐ బృందం మంగళవారం సదరు అధికారి నుండి రూ.40వేలు నగదు, యుపిఐ రూపంలో మరో 1.25లక్ష లరూపాయలు కలిపి మొత్తం రూ.1.65లక్షలను సదరు అధికారి నలుగురు అభ్యర్థుల నుండి తన కుమారుడి బ్యాంకు ఖాతాలో బదలాయించినట్లు సిబిఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉండగా సదరు అధికారి కుమారుని బ్యాంకు ఖాతాలో రూ.31,62,500లు నగదు ట్రాన్‌సెక్షన్ జరిగినట్లు సిబిఐ గుర్తించింది. ఇందులో భాగంగా సోలాపూర్,హైదరాబాద్, గుంతకల్లులలో సోదాలు నిర్వహిస్తుంది. ఇందుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిబిఐ వివరించింది.

## అత్యాధునిక నైపుణ్య శిక్షణ కోసం రాష్ట్రంలో ఆస్ట్రేలియా యూనివర్సిటీ

### సచివాలయంలో ఆస్ట్రేలియా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్29:** రాష్ట్రంలో ప్రపంచ స్థాయి నైపుణ్య శిక్షణ అందించే యూనివర్సిటీ ఏర్పాటుకు ఆస్ట్రేలియా వాణిజ్య ప్రతినిధులు ముందుకు రావడం పట్ల ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు. తాము నెలకొల్పుతున్న యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయానికి తోడు మరో ఉన్నత స్థాయి టెక్నాలజి క్యాంపస్ అందుబాటులోకి వస్తే యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పడతాయని ఆయన అన్నారు.మంగళవారం సచివాలయంలో తనను కలిసిన ఆస్ట్రేలియా ప్రతినిధులతో శ్రీధర్ బాబు బేటీ అయ్యారు. కృత్రిమ మేథ (ఏఐ)వేగంగా విస్తరిస్తున్నందున గ్లోబల్ సామర్థ్య కేంద్రాల్లో పనిచేస్తున్న 3 లక్షలకు పైగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్లతో పాటు, చదువులు పూర్తి చేసుకునే విద్యార్థులకు నూతన నైపుణ్యాల శిక్షణ అవసరం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్య పరిశ్రమ అవసరాలకు మధ్య నైపుణ్య లేమికి సంబంధించిన అగాథం ఉంది. దీన్ని పూడ్చగలిగే అత్యాధునిక శిక్షణ కేంద్రాలు పెద్ద ఎత్తున్న రావాల్సిన అవసరం ఉంది. తమ యూనివర్సిటీ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు సృష్టిస్తామని ఆస్ట్రేలియా ప్రతినిధులు చెబుతున్నారు. పూర్తి వివరాలతో, స్పష్టమైన ప్రతిపాదనతో వస్తే ప్రభుత్వపరంగా ఏం చేయగలుగుతామో ఒక అభిప్రాయానికి రాగలుతాం. యూనివర్సిటీకి అనుబంధంగా ఇన్‌క్యుబేషన్ కేంద్రాలు, పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన వాతావరణం సృష్టించడం రాష్ట్ర ప్రగతికి తోడ్పడుతుంది. శాటిలైట్ల నిర్మాణం, డ్రోన్ టెక్నాలజి 3డి డిజైనింగ్, బయో సైన్సెస్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ తదితర రంగాల్లో శిక్షణ అందించడానికి కరికులమ్ సిద్ధం చేసామని అంటున్నారు. మేం ఇప్పటికే టివర్క్స్‌లో 3డి ప్రోటో టైపింగ్ సేవలు అందిస్తున్నాం. అంకుర సంస్థల ఏర్పాటుకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాం.వాటిని సందర్శించి అదనంగా ఏం చేయగలుగుతారో వెల్లడించాలని శ్రీధర్ బాబు సూచించారు. మంత్రిని కలిసిన ఆస్ట్రేలియా ప్రతినిధి బృందంలో సిడ్నీ బోర్గ్, నీలిమా చౌదరి, హైడన్ షటిల్ వర్త్, సురేన్ పథర్, యాండ్రే స్కోమన్, కొల్లా నాగ లోకేశ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ చైర్మన్‌గా జస్టిస్ శివ శంకర్‌రావు

### సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన జయేశ్‌రంజన్, నరసింహారెడ్డి, జస్టిస్ షమీమ్ అక్తర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏపిల్29:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ (కంప్లైంట్స్ అథారిటీ) చైర్మన్‌గా జస్టిస్ శివ శంకర్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్‌గా కొత్తగా బాధ్య తలు స్వీకరించిన సందర్భంగా జస్టిస్ షమీమ్ అక్తర్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా, సిఎంఓలో ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,సీఈవో(స్పీడ్ కార్యక్రమం)గా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్, సిఎంఓలో అదనపు సీఓగా నిమితులైన ఐవి నరసింహారెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిశారు. సిఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# యుఎస్ నుంచి 'కన్నప్ప' భారీ ప్రమోషన్స్ మొదలుపెట్టనున్న విష్ణు

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు, టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రం నుంచి రిలీజయిన పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న విడుదల చేయబోతున్నట్టు ఇటీవల ప్రకటించారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్, మధుబాల.. వంటి భారీ తారాగణం కీలక పాత్రల్లో నటించారు. జూన్ 27న కన్నప్ప సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో విష్ణు మంచు కన్నప్ప మూవ్‌మెంట్‌ని మే 8 నుంచి అమెరికాలో మొదలుపెట్టనున్నారు.



గ్రాండ్‌గా ఈ సినిమా గ్లోబల్ ప్రమోషన్స్‌ని చేయనున్నారు. ఎంతగానో ఎదురుచూస్తున్న భారీ చిత్రం కన్నప్ప రిలీజ్‌కి ముందే ప్రపంచవ్యాప్తంగా సరికొత్త చరిత్ర సృష్టించనుంది. అమెరికాలోని న్యూ జెర్సీలో కన్నప్ప రోడ్ షోతో మొదలుపెట్టి ఆ తర్వాత డల్లాస్, లాస్ ఏంజిల్స్‌లో భారీ ఈవెంట్స్ నిర్వహించ నున్నారు. ఈ క్రమంలో సినిమాలోని ఎక్స్‌క్లూజివ్ ఫుటేజ్, మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ వర్కింగ్‌విజువల్స్ కొంతమంది సెలెక్టెడ్‌ఆడియన్స్‌కి చూపించనున్నారు. కన్నప్ప సినిమాని ఇండియాతో పాటు అమెరికాలో కూడా భారీగా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు విష్ణు మంచు. ఇప్పటికే కన్నప్ప సినిమా విజువల్స్, సినిమాలోని భక్తిభావాన్ని ప్రేక్షకులు గొప్పగా ఊహించుకుంటున్నారు. ఈ కన్నప్ప మూవ్ మెంట్‌తో విష్ణు మంచు కేవలం సినిమా ప్రమోషన్స్ మాత్రమే చేయడం కాకుండా గ్లోబల్ ఆడియన్స్‌కి గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని అందించడానికి సిద్ధమవు తున్నారు. కన్నప్ప ప్రయాణం మే 8 నుంచి ప్రారంభం కానుంది. ఒక కొత్త భక్తి భావం, కథ, సినిమాటిక్ అనుభవాన్ని ప్రేక్షకులకు చూపించనుంది.

# జూన్‌లో 'ఎన్టీఆర్-నీల్'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ప్రస్తుతం కెజియఫ్, సలార్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ నీల్‌తో సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్‌నీల్ అనే వర్కింగ్ టైటిల్‌తో కొన్నిరోజుల ముందు సినిమాను ప్రారంభించారు. అనౌన్స్‌మెంట్ నుంచి సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా మేకర్స్ భారీ బడ్జెట్‌తో అన్‌కాం ప్రమైజ్డ్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రోజు రోజుకీ క్రేజీ కాంబోలో తెరకెక్కుతోన్న ఎన్టీఆర్‌నీల్ మూవీపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. అభిమానులు, ప్రేక్షకులు ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా జూన్ 25, 2026లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా సినిమా అందరినీ అలరించనుం ది. ఎన్టీఆర్‌నీల్ చిత్రంలో తారక్‌ను పవర్ ఫుల్ పాత్రలో ప్రశాంత్‌నీల్ ఎలా ప్రెజెంట్ చేస్తాడో చూడాలని అందరూ ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నారు. గూజ్‌బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలు, గ్రిప్పింగ్ స్టోరీతో రానున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్, ఆడియెన్స్ ఎంతో ఆసక్తితో వెయిట్ చేస్తున్నారు. ఈ ఎగ్జయిట్‌మెంట్‌ను పెంచేలా మేకర్స్ ఓ సరైన విడుదల తేదిని ఎంచుకోవటం విశేషం. బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించటంలో ప్రశాంత్ నీల్‌కు ఓ ప్రత్యేకమైన శైలి ఉంది. తనదైన స్టైల్లో ఎన్టీఆర్‌ను ఇప్పటి వరకు ఎవరూ వెండితెరపై చూపించని విధంగా సరికొత్త మాస్ అవతార్‌లో నీల్ ఆవిష్కరించనున్నారు. సినీ ఇండస్ట్రీలోనే ఎన్టీఆర్, నీల్ కాంబోలో వస్తోన్న ఈ చిత్రం సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందనటంలో సందేహం లేదు.





సమంత నయా లుక్

# పహల్గాం ఉగ్రదాడి ఎంతో బాధించింది: నభా నటేష్

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి తన మనసుకు ఎంతో బాధ కలిగించిందని చెప్పింది హీరోయిన్ నభా నటేష్. ఉగ్రదాడులు హేయమైన చర్య అని దేశమంతా బాధితులకు సంఘీభావంగా ఉంటామని నభా పేర్కొంది. అందమైన పహల్గాంలో తాను షూటింగ్ చేశానని, అందమైన అహ్లాదకరమైన ప్రదేశమని నభా నటేష్ తెలిపింది. పహల్గాంలో షూటింగ్ చేసిన జ్ఞాపకాలను ఆమె షేర్ చేసుకుంది. నభా నటేష్ స్పందిస్తూ పహల్గాం బ్యూటిఫుల్ ప్లేస్. అక్కడ నేను నటించిన డార్లింగ్ మూవీ షూటింగ్ చేశాం. చుట్టూ 5 కిలోమీటర్ల మేర అందమైన



లొకేషన్స్‌లో చిత్రీకరణ జరిపాం. భూతల స్వర్గమైన పహల్గాంలో ఉగ్రదాడి జరపడం హేయమైన చర్య. బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఇలాంటి దాడులు జరిగాక ఫిలింమేకర్స్ పహల్గాం వెళ్లాలంటే ఆలోచిస్తారు. స్థానిక ప్రజలు చాలా మంచివారు, మా టీమ్‌కు స్నేహితులుగా మారిపోయారు. పహల్గాం దాడి ఘటన గురించి వినగానే నాకు అక్కడ షూటింగ్‌చేసిన రోజులన్నీ కళ్లముందు తిరిగాయని చెప్పింది.

# 'సింగిల్' ట్రైలర్ లాంచ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్




ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ఒక హ్యూమరస్ నోట్‌తో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు ఒక అమ్మాయి మనసుని గెలుచుకోవడానికి మూడు గోల్డెన్ టిప్స్ ఇస్తాడు. అమ్మాయిలు గుడ్ బాయ్స్‌ని ఇష్టపడతారని చెబుతాడు. తరువాత బ్యాడ్ బాయ్ యాటిట్యూడ్ వస్తుంది. చివరగా, టిప్ నంబర్ త్రీ మాస్ వాయిస్ కస్సింగ్ వర్డ్స్, ఆల్ఫా మేల్ డామినెన్స్. శ్రీవిష్ణు పూర్వ (కేతిక శర్మ) అనే అమ్మాయిని ఇష్టపడినప్పుడు, మరొక అమ్మాయి హరిణి (ఇవానా) అతనిపై ప్రేమ చూపిస్తుంది, ఇది ట్రై యాంగిల్ లవ్ స్టోరీకి స్టేజ్‌ని సెట్ చేస్తోంది. ట్రైలర్ హిలేరియస్ ఎంటర్‌టైన్మెంట్‌ని ప్రామిస్ చేస్తోంది. కామెడీ, రొమాన్స్, లైటర్ డ్రామా బ్లెండ్‌ని అందిస్తోంది. ఈ మూవీ యూత్‌కు, ముఖ్యంగా సింగిల్స్, కుటుంబ ప్రేక్షకులకు సమానంగా నచ్చేలా చూసుకున్నాడు డైరెక్టర్ కార్తీక్ రాజు. శ్రీ విష్ణు తనను కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ అని ఎందుకు పరిగణిస్తారో మరోసారి నిరూపించాడు. అతని కామిక్ టైమింగ్ అదిరిపోయింది. కేతిక శర్మ, ఇవానా పాత్రలు ఆకట్టుకున్నాయి. వెన్నెల కిషోర్ తన అద్భుతమైన డైలాగ్ డెలివరీతో హ్యూమర్ ని ఎలివేట్ చేశాడు. ఆర్. వేల్‌రాజ్ సినిమాటోగ్రఫీ చిత్రానికి రిచ్ విజువల్స్‌ని అందించగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం హ్యూమర్ టోన్ పెంచుతుంది. ప్రవీణ్ కెఎల్ ఎడిటింగ్ ఎడిటర్ కాగా, చంద్రిక గొర్రెపాటి ఆర్ట్ డైరెక్టర్. గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. అన్ లిమిటెడ్ ఎంటర్ టైన్మెంట్‌తో వేసవి విందును అందించేలా ట్రైలర్ హామీ ఇవ్వడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సీరియస్, ఎమోషనల్ లవ్ స్టోరీగా తీసిన తండేల్ చాలా అద్భుతమైన విజయం సాధించింది. ఆ సినిమాకి విజయాన్ని అందించిన అందరికీ ధన్యవాదాలు. ఆ సినిమా జరుగుతున్నప్పుడే సరదాగా నవ్వుకునే ఒక కథ చేయాలని విద్యాకి చెప్పాను. అప్పుడు భాను రియాజ్ సింగిల్ కథని తీసుకొచ్చారు.

# 'స్వాతిముత్యం' సాదర సత్కార వేడుక!!

తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ సౌజన్యంతో ఫిల్మ్ జర్నలిస్ట్ అండ్ అనలిస్ట్ ధీరజ అప్పాజీ సారథ్యంలో, స్వాతిముత్యం సినీ సాంస్కృతిక సాహిత్య సామాజిక సేవాసంస్థ సారథ్యంలో సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టులు ఫోటో జర్నలిస్టులు పి.ఆర్.ఒ.ల సత్కార కార్యక్రమం సందడిగా జరిగింది. హైదరాబాద్‌లోని తెలుగు నిర్మాతల మండలి సమావేశ మందిరంలో జరిగిన ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా మురళీమోహన్, శ్రీమతి సురభి వాణి దేవి, ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్.ఎన్. సి.సి) అధ్యక్షులు కె.ఎస్. రామారావు, తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్. దామోదర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, భాస్కరభట్ల, మోహన్ గోటేటి, పసుమర్తి నాగేంద్రకుమార్, రామ నారా యణ రాజు.కె., ఈతరం సూర్య ప్రకాష్ రెడ్డి, వి.ఎస్.కేశవరావు, వల్లూరు రాఘవరావు, మామిడిపల్లి గిరిధర్, రెంటాల జయదేవ, బత్తుల ప్రసాద్, నాగభైరు సుబ్బారావు, వడ్డి ఓం ప్రకాశ్ నారాయణ, ప్రసన్న ప్రదీప్, రమణ జె.పి.వి., లంక రాంబాబువర్మ, ఫోటో జర్నలిస్టులు రామసాయి రమేష్, ఇటికాల జనార్దన్ రెడ్డి, గోపిశెట్టి శ్రీనివాస్, వర్కింగ్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు.. కార్యదర్శి ఎమ్.ఎన్. భూషణ్, వాసు సజ్జా, ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ కొండేటి, ఫిల్మ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.జె.రాంబాబు చిరు సత్కారం స్వీకరించారు. ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రముఖ ఫిల్మ్ జర్నలిస్టులు హేమసుందర్, యజ్ఞమూర్తి, ఆర్.డి.ఎస్.ప్రకాష్, రాఘవేంద్రరెడ్డి, పులగం చిన్నారాయణ, ఫిల్మ్ జర్నలిస్ట్ టర్న్డ్ డైరెక్టర్ నాగు, ఎమ్.డి.అబ్దుల్, శివ మల్లాల, కేశవ, రమణ బాబు, శ్రీపాల్, లక్ష్మీ పెండ్యాల, కార్టూనిస్ట్ రైటర్ డైరెక్టర్ గాంధి మనోహర్, చిత్రాంజలి అధినేత జె.పి., దర్శకులు సత్తిబాబు, బిజినెస్ కో ఆర్డినేటర్ నారాయణ, కోడైరెక్టర్ రేణుక తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో మిమిక్రి లెజండ్ రమేష్ తనదైన శైలిలో చేసిన ధ్వన్యనుకరణ, విసిరిన ఛలోక్తులు ఆహుతుల పొట్టలు చెక్కలు



చేశాయి. తాను ఫిల్మ్ ఇండస్ట్రీ పట్ల ఆకర్షితుడ్ని కావడానికి పరోక్ష కారకులైన సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టులకు ఉడతా భక్తిగా చిరు సత్కారం చేసే అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కార్యక్రమ నిర్వాహకుడు ధీరజ అప్పాజీ... కార్యక్రమ నిర్వహణకు వెన్నుదన్నుగా నిలిచిన శ్రీమతి గిడుగు కాంతికృష్ణ తదితరులు.

# 'దీక్ష' షూటింగ్ పూర్తి

ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్, పి.అశోకుమార్ నిర్మాతలుగా, ఆర్ కె గౌడ్ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్‌గా ఆక్స ఖాన్, తులసి, అనూష, కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం దీక్ష. లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ నేటితో హైదరాబాద్‌లో పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్‌ను ఇతివృత్తంగా తీసుకుని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాము. చాలా అందమైన లొకేషన్స్‌లో, చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగా వచ్చాయి. మా బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుంది. లవ్ యాక్షన్ తో పాటు మైథలాజికల్ ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. మా చిత్రం ద్వారా హీరో కిరణ్‌కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో, తనదైన శైలిలో డాన్స్ ఆదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు. మధుప్రియ తదితర ముఖ్య గాయనీ గాయకులు తమ స్వరాన్ని అందించారు. ఆర్ ఆర్ ఈ చిత్రానికి హైలైట్‌గా నిలుస్తుంది. ఈ చిత్రంలో 5ఫైట్స్ ఉన్నాయి. రోహిత్ శర్మను విలన్ క్యారెక్టర్‌తో ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. దీక్ష చిత్రం మా బ్యానర్‌కు సూపర్ హిట్ అందించే చిత్రం అవుతుంది. త్వరలోనే ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో మే నెలలో రిలీజ్ చెయ్యడానికి ప్లాన్ చేస్తున్నాము అన్నారు. నటి ఆక్స ఖాన్ మాట్లాడుతూ, దీక్ష సినిమా నా కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రం అవుతుంది. అంత బాగావచ్చింది మూవీ. నాతోటి నటీనటులందరూ బాగా నటించారు. ఆర్కే ఫిలిమ్స్ బ్యానర్‌లో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. మా చిత్రాన్ని ప్రేక్షకులందరు చూసి విజయవంతం చెయ్యాలని కోరుతున్నాను అన్నారు. నటి తులసి మాట్లా డుతూ, దీక్ష సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. అవకాశం ఇచ్చిన దర్శకులు ఆర్కే గౌడ్‌కి కృతజ్ఞులు అన్నారు.



# 'నిలవే' టీజర్ విడుదల

సినీ ఇండస్ట్రీలో ఎవరి పరిచయం లేదు.. వారెవరో ఎవరికీ తెలియదు. అయితే సినిమా అంటే చెప్పలేనంత ప్రేమ, అభిరుచి, ఉత్సాహం అదే వారిని ముందడుగు వేసేలా చేసింది. తెలుగు సినిమాలో అతి పెద్ద మ్యూజికల్ డ్రామా రూపొందించేలా చేసింది. ఆ చిత్రమే నిలవే. సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ జంటగా నటించిన ఈ చిత్రానికి సౌమిత్ రావు మరియు సాయి వెన్నం దర్శకత్వం వహించారు. శివీజు ఆర్ట్స్ వ్యూ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తాహెర్ సినీ టెక్‌తో సౌజన్యంతో సాయి వెన్నం, గిరిధర్ రావు పోలాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా



టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇందులో అర్జున్ (సౌమిత్ రావు) అనే వ్యక్తి, తన ఒంటరి జీవితాన్ని కష్టంగా గడుపుతూ ప్రేమ కోసం తాపత్రయ పడుతూ ఉంటాడు. అలాంటి అతని జీవితంలోకి.. శ్రేయాసి సేన్.. ప్రవేశించి అతని జీవితంలో కొత్త కాంతిని తీసుకొస్తుంది. ఇక టీజర్ మొత్తం.. ఆ అమ్మాయి కోసం అతను ఎంత దూరమైనా వెళ్తారు అనేదాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. నిలవే టీజర్ నిడివి కేవలం 155 సెకండ్లు మాత్రమే.. అయినప్పటికీ.. ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకుంది అనడంలో సందేహం లేదు. అద్భుతమైన విజువల్స్.. మనసును తాకే సంగీతంతో, ప్రతి ఫ్రేమ్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా.. ఈ చిత్రంపై అంచనాలను కూడా పెంచేసింది. సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ కెమిస్ట్రీ ఈ సినిమాకి హైలైట్‌గా నిలబడింది అని టీషర్ట్ చూస్తేనే అర్థమవుతుంది. వీరితో పాటు హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, రూపేష్ మారాపు, జీవన్ కుమార్, గురురాజ్, సిద్ధార్థ్ గోల్లపూడి, అనాల సుశ్మిత మరియు ఇతరులు సహాయక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకి కళ్లాన్ నాయక్ అందించిన సంగీతం మరింత హైలైట్‌గా నిలవనుంది. వెంకట్ కొణకండ్ల, సంజనా కృష్ణ ఈ చిత్రానికి సహ నిర్మాతలు. నటీనటులు: సౌమిత్ రావు, శ్రేయాసి సేన్, హర్ష చేముడు, సుప్రియా ఐసోలా, రూపేష్ మారాపు, జీవన్ కుమార్, గురురాజ్, సిద్ధార్థ్ గోల్లపూడి, అనాల సుశ్మిత మరియు ఇతరులు.

# 'రౌడీ వేర్'లో స్టార్ హీరో సూర్య

హీరో విజయ్ దేవరకొండ ఫ్యాషన్ బ్రాండ్ రౌడీ వేర్ సామాన్యుల నుంచి స్టార్ హీరోల దాకా అందరికీ ఫేవరేట్ క్లాత్ బ్రాండ్‌గా మారుతోంది. స్టార్ హీరో సూర్య రౌడీవేర్ పోలో టీ షర్ట్స్‌లు ధరించి స్టైలిష్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. రౌడీ వేర్ టీ షర్ట్స్‌తో సూర్య తన కొత్త సినిమా రెట్రో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సూర్య, విజయ్ దేవరకొండ మధ్య మంచి అనుబంధం ఉంది. ఇటీవల రెట్రో ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ పాల్గొని మూవీ సూపర్ హిట్ కావాలని విష్ చేశారు. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన రెట్రో మూవీ మే 1న థియేటర్స్‌లోకి రాబోతోంది. సితార డిస్ట్రిబ్యూషన్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.



# అభద్రతా భావంతో మానసిక వేదన!



కొంతమంది తమలో సమర్థత ఉన్నా తమను తాము తక్కువగా అంచనా వేసుకుని అభద్రకు లోనవుతుంటారు. ఇలా వివిధ కారణాలతో అభద్రతా భావానికి లోనై మానసిక వేదన పడేవారి సంఖ్య ఇటీవల పెరిగి పోతోందని నిపుణులు చెబుతున్నారు. దీనిని ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఈ మనలోని అభద్రతా భావాన్ని ఎలా గుర్తించాలి? దీన్నుంచి ఎలా బయటపడాలి? తెలుసుకుందాం..

తక్కువ చేసి చూసుకొని..

ప్రతి ఒక్కరికీ ఏదో ఒక ప్రత్యేక నైపుణ్యం ఉం టుంది. కానీ కొంతమంది మాత్రమే దానిని సరైన పద్ధతిలో వినియోగించు కుంటారు. అయితే అభద్రతా భావం ఉన్న వారిలో కూడా మంచి నైపుణ్యాలున్నా.. తమను తాము తక్కువగా అంచనా వేసుకుంటారని నిపుణులు అంటున్నారు. సరిగా పని చేసినా తరచుగా ఇతరుల అభిప్రాయం కోరుతుంటారు. అవతలి వారి నుంచి సానుకూల స్పందన వస్తేనే సంతృప్తి పడడం.. లేదంటే బాధపడడం జరుగుతుంది. అయితే వారు ఇలాంటి స్వీయ నమ్మకం పెంపొందించు కోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

ఇతరులతో పోల్చుకుంటూ...

అభద్రతకు లోనయ్యే వారు ఇతరులతో ఎక్కువగా పోల్చు కుంటారు. వారు సాధించిన విజయా లను సాధించాలని ఆరాట పడడం, వారిపై అసూయ పడడం, ఒకవేళ వాటిని చేరుకోలేక పోతే కుంగి పోవడం అభద్రతకు లోనయ్యే వారిలో కనిపించే ముఖ్య లక్షణాలను నిపుణులు చెబుతున్నారు.

నిందించడమే పనిగా..!

అభద్రతా భావం ఉన్న వారు తమ సమస్యను పరిష్కరించు కోవడానికి బదులుగా కప్పిపుచ్చు కోవడానికి ఎక్కువగా ప్రయత్నిస్తారు ఈ ఆశిస్తున్న వారి లోపాలకు ఇతరులను బాధ్యులను చేస్తూ వారిని నిందిస్తుంటారు. అయితే వీరు అప్పటికప్పుడు సంతృప్తి పొందినా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు. కాబట్టి ఇలాంటి స్వభావం ఉన్న వారు తమ సమస్యను పరిష్కరించేందుకు నిపుణుల సహాయం తీసుకోవడం మంచిది.

భవిష్యత్తు గురించి ఆందోళన.. అభద్రతాభావం ఉన్నవారిలో భవిష్యత్తు గురించిన ఆందోళనలు ఎక్కువగా ఉంటాయి. ప్రతి చిన్న విషయం గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. ఇది క్రమంగా ఒత్తిడికి దారి తీస్తుంది. ఆ ఒత్తిడిని ఇతరులపై చూపించడం వల్ల రిలేషన్‌లోనూ సమస్యలు ఎదురవుతుంటాయి. అలాగే వీరు ఇతరులను, చివరికి సన్నిహితులను కూడా నమ్మడానికి వెనకాడుతారు. ఇది క్రమంగా మానసిక సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇలా అభద్రతా భావంతో బాధపడే వారు.. దీన్నుంచి బయటపడాలంటే ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, స్వీయ ప్రేమను పెంచుకోవడం ముఖ్యం. వీటికి తోడు నిపుణుల సలహాలు పాటిస్తే ఈ సమస్య నుంచి త్వరగా బయటపడచ్చు. ★

# స్క్రీన్‌కు దూరంగా..

ఇళ్లల్లో పిల్లలు చేతిలో స్మార్ట్‌ఫోన్లు లేకుండా ఉండటం లేదు. అమ్మదో, నాన్నదో, అన్నదో, అక్కదో ఎవరిది కనిపిస్తే వారిది తీసుకుని గేమ్స్ ఆడుతుంటారు. ఇంకేవో చూస్తూ ఉంటారు. వారి నుండి ఫోన్ లాక్కోవాలన్నా, వారి కంట పడకుండా జాగ్రత్త చేసుకోవాలన్నా ఇంట్లో వాళ్లకి పెద్ద సమస్యగా తయారయింది. ఇదివరకు టివిలో కార్టూన్లు, పిల్లల ప్రోగ్రామ్‌లు చూసేవారు. అస్తమానం టివి ముందు కూర్చోవద్దన్నా వినేవారు కాదు. టివి కట్టేస్తే పెద్ద గోల చేసి ఆన్‌చేసే వరకు విసిగించేవారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు వాళ్లకి మంచి ఎంటర్‌టైన్‌మెంట్‌గా తయారయ్యాయి. అందుకే చిన్న వయసు నుండే పిల్లలకు కళ్లద్దాలు వస్తున్నాయి. వయసు పెరిగేకొద్దీ వాడకం సహజమే అయినా చిన్నతనంలోనే మందపాటి అద్దాలు వాడాల్సి రావడం ఆలోచించాల్సిన విషయం. ఈ పరిస్థితికి ఎన్నో కారణాలున్నాయి. పిల్లలు మొబైల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలకు తమ కళ్లు అప్పగించేస్తున్నారు.



వీటి తెరల నుంచి వచ్చే నీలపు కాంతి కళ్లను దెబ్బతీస్తుంది. కంటిచూపును తగ్గిస్తుంది. ఆరుబయట ఆడుకోవడం వల్ల సహజ కాంతి అందేది. అది కళ్లను ఆరోగ్యంగా ఉంచేది. ఈ తరం పిల్లలేమో ఇంటికే పరిమితమైపోతున్నారు. దీంతో కళ్ల కండరాలు బలహీనపడిపోతున్నాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే ఎ,సి,ఇ విటమిన్లు తప్పనిసరి. ఆకుకూరలు, క్యారెట్, టమాటా, నారింజతోపాటు రకరకాల గింజలు కళ్లకు మంచి చేస్తాయి. ఇప్పటి పిల్లలు జంక్‌ఫుడ్‌కు అలవాటుపడుతున్నారు. కంటిచూపు తగ్గటానికి పోషకాహారం తీసుకోకపోవడం ఒక కారణమే. తక్కువ కాంతిలో, సరిగ్గా కూర్చోకుండా, పుస్తకాలను కళ్లకు బాగా దగ్గరగా పెట్టుకుని చదవడం లాంటి పొరపాట్లు కూడా కళ్ల ఆరోగ్యం మీద దుష్ప్రభావం చూపుతాయి. పిల్లలను స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లకు దూరంగా ఉంచాలి. తప్పనిసరిగా స్క్రీన్ చూడాల్సి వస్తే నియమాన్ని పాటించాలి. ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరాన్ని ఓ 20 సెకండ్లపాటు చూడాలి. పిల్లలు ఆరుబయట ఆడుకునేలా చూడాలి. సహజ కాంతిలో గడిపితే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటికి సంబంధించిన వ్యాయామాలు చేయించాలి. కళ్లను వృత్తాకారంగా తిప్పుతూ ఉండమనాలి. చేతులతో కళ్లను సున్నితంగా మసాజ్ చేయాలి. రోజు 8 నుండి 10 గంటలపాటు నిద్రపోయేలా చూడాలి. మంచి నిద్రతో అలసట తగ్గుతుంది. చూపు చక్కగా ఉంటుంది. ★

## ఆధ్యాత్మికం

# భాగవతం



గంగాతీరాన పరీక్షి న్మహారాజు, కొందరు మహర్షులు ఉండగా పదహారు సంవత్సరాల వయసుగల శుకమహర్షి వచ్చాడు. అందరూ లేచి నిలబడ్డారు. రాజు ఆయన వద్దకు వెళ్లి ఫాలము నేలమోపి భయభక్తులతోడ నమస్కరించాడు. చేతులు జోడించి 'నా భాగ్యమెట్టిదో పావనమూర్తివి, పుణ్యకీర్తివీ వేళకు నీవు వచ్చితివి వివేక విభూషణ! దివ్యభూషణా!' అని అన్నాడు. (ప్రథమ స్కంధము - శ్రీమదాంధ్రభాగవతము). దీన్ని బట్టి మనవారు ఆనాడు దేన్ని గౌరవించారో తెలుస్తుంది. వారు గౌరవించింది వయస్సునా? కాదు. శుకమహర్షి 16 ఏండ్లవాడు, మహర్షులు ఎంతో పెద్దవారు. వారు గౌరవించింది సంపదనా? అధికారాన్నా? కాదు. సంపదలోను, అధికారంలోను, వయసులోనూ, అన్నిటిలోనూ శుకుని కంటే పరీక్షిన్మహారాజు ఎంతో ఎక్కువ. అయినా ఆయనే శుకునికి సాష్టాంగ నమస్కారం చేశాడు. చేతులు జోడించి వినయ, విధేయతతో మాట్లాడినాడు. మరి ఆనాడు శుకునిలో ఏమి చూసి అందరూ ఆయన్ను గౌరవించారు? శుకునిలో జ్ఞానం, వైరాగ్యం పుష్కలంగా ఉన్నాయి. దిగంబరంగా ఉన్న శుకుడు మూర్తీ భవించిన జ్ఞానం, రూపుదాల్చిన వైరాగ్యం. అన్నిటికంటే విలువైనవి అవే ఒక వ్యక్తికి గౌరవాన్ని తెచ్చిపెట్టేవి ఆ రెండే. అందుకే ఆదిశంకరులవారు 'జ్ఞాన, వైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహి' అంటారు. శ్రీకృష్ణుడు, గౌతమబుద్ధుడు, ఆదిశంకరుడు, వివేకానందుడు వీరందరిలో ప్రకాశించేది జ్ఞానం, రెండూ ఒకటే. ఆ రెండూ ఉంటే వైర్యాగం ఉండి తీరుతుంది. భాగవతసారాన్ని గ్రహించి, ఆచరించి ధన్యుల మవ్వాలి.

– రాచమడుగు శ్రీనివాసులు

## టొమాటో పాలక్ పాస్తా

**కావలసినవి :** 2 కప్పుల పాస్తా, 2 చెంచాలు ఆలివ్ నూనె, చెంచా చొప్పున మిరియాల పొడి, వెల్లుల్లి తరుగు, కాస్త ఉప్పు, ఒక ఉల్లిపాయ, 2 టొమాటోలు,

50 గ్రాములు మష్రూమ్స్, ఒక పెద్ద కట్ట పాలకూర,

5 చెంచాలు వెజ్ మెయోనేజ్, 2 టేబుల్ స్పూన్లు చీజ్ తురుము తీసుకోవాలి.



**తయారీ :** పాస్తాలో ఉప్పు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించంచాలి. అడుగంట కుండా అప్పుడప్పుడు కలియ తిప్పు తుండాలి. దించేసి, నీళ్లు తీసేయాలి. కడాయిలో నూనె వేసి.. సన్న సెగమీద వెల్లుల్లి, ఉల్లి తరుగు వేయించాలి. అర నిమిషం తర్వాత టొమాటో ముక్కలు రెండు నిమిషాల తర్వాత మష్రూమ్ ముక్కలు, పాలకూర తరుగు వేసి.. ఇంకో మూడు నిమిషాలు ఉడికించాలి. చిటికెడు ఉప్పు, పావు చెంచా మిరియాల పొడి వేసి కలపాలి. ఒకసారి కడాయి పక్కకు తీసి. మెయోనేజ్ వేసి కలిపి.. మళ్లీ స్టవ్ మీద పెట్టాలి. నీరు ఇంకిన తర్వాత.. ఉడికించిన పాస్తావేసి కలియతిప్పి దించేయాలి. ఇది రుచిగా ఉండటమే కాదు, మంచి పోషకాహారం కూడా. ★

# ఫర్నిచర్ శుభ్రతకు..

పండ్లు ఆరోగ్య పరిరక్షణకే కాదు, ఇంటి పరిశుభ్రతకు పనిచేస్తాయని తెలుసా! అయితే ఈ మాయ చేసేది మాత్రం వాటి తొక్కలు, సాధారణంగా ఇంటి క్రిమింగ్‌లో రసాయనాల ద్రావణాలను వినియోగించి రకరకాల అలర్జీలకు గురి అవుతుంటాం.

ఇవి వాటి నుంచి మనల్ని కాపాడటమే కాదు పర్యావరణానికి హాని కలిగించవు. అదెలాగంటే... నిమ్మ, నారింజ పండ్లలో సిట్రిక్ యాసిడ్ పుష్కలం. దీంతో వీటి తొక్కలు క్లీనింగ్ ఏజెంట్‌గా మురికిని ఇట్టే పోగొడతాయి. ఈ పండ్ల తొక్కలను గుప్పెడు తీసుకుని ఓ ప్లాస్టిక్ పాత్రలో వేయాలి. ఇందులో అయిదారు చెంచాల వైట్ వెనిగర్ వేసి బాగా కలిపి మూతపెట్టాలి. ఈ మిశ్రమాన్ని రెండు లేదా మూడువారాలు నాననివ్వాలి. ఆ తర్వాత దీన్ని వడకట్టి సమపాళ్లలో నీటిని కలిపితే ఆల్పర్పస్ క్లీనర్ సిద్ధమవుతుంది. దీన్ని స్ప్రేబాటిల్లో నింపి తలుపులు, కిటికీలు, టీపాయి అద్దాలు, పొయ్యి చుట్టుపక్కల దిమ్మ వంటింట్లోని సింక్ వంటివాటిపై స్ప్రేచేసి పదినిమిషాల తర్వాత తుడిస్తే చాలు. మురికి దూరమవుతుంది.



అద్దాలకు ప్రత్యేకం...అరటిపండు తొక్క అద్దాలకు ప్రత్యేక క్లీనర్‌గా పనిచేస్తుంది. మురికి ఉన్న చోట ఈ పండు తొక్క లోపలివైపుతో మృదువుగా రుద్దాలి. ఆ తర్వాత మెత్తని వస్త్రంతో తుడిస్తే చాలు. ఈ తొక్కలోని స్టార్చ్ మురికిని, మచ్చలను తొలగి స్తుంది. మైక్రోవేవ్ అవెన్ ను.. ఇందులో ఆహారపదార్థాల అవశేషాలు ఉండిపోయి వేడికి ఎండిపోతాయి. వాటిని సాధారణంగా క్లీన్ చేయడం కష్టమవుతుంది. గుప్పెడు నిమ్మతొక్కల ముక్కలను నీటిని నింపిన బౌల్లో వేసి అయిదు నిమిషాలపాటు మైక్రోవేవ్లో ఉంచి వేడి చేయాలి. నిమ్మరసం ఆవిరి లోపలంతా వ్యాప్తి చెందుతుంది. అపై మెత్తని వస్త్రంతో తుడిస్తే చాలు ఎండిపోయి అవెన్కి పట్టేసిన పదార్థాలన్నింటినీ తేలికగా తుడిచేయొచ్చు. సోఫా, టీపాయ్, డైనింగ్ టేబుల్‌వంటి చెక్క ఫర్నిచర్‌పై దుమ్ము ఎక్కువగా పేరుకుంటుంది. క్రమేణా ఇది మరకలుగా మారుతుంది. కొన్నిసార్లు జిడ్డు అంటుకుని శుభ్రం చేసినా పోదు. ఇటువంటి మరకలకు పండ్ల తొక్కలు చాలు. నారింజ, నిమ్మ లేదా అరటి పండు తొక్క లోపలివైపుతో మరకలున్న చోట మృదువుగా రుద్ది, ఆపై మెత్తని వస్త్రంతో తుడిస్తే చాలు. ఆ ప్రాంత మంతా క్షణాల్లో శుభ్రపడుతుంది. ★

### మంత్రి కందుల దుర్గేష్ కు అరుదైన అవకాశం

# వియత్నాంలో జరగబోయే బుద్ధుడి అవశేషాల ప్రదర్శన నిర్వహణ బాధ్యత



**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు కేంద్రం నుండి అరుదైన గౌరవం దక్కింది. వియత్నాంలోని హోచిమిన్హ్ నగరంలో మే 1 నుండి 6వ తేదీ వరకు జరగబోయే బౌద్ధ ధార్మిక కార్యక్రమానికి భారత దేశం నుండి బుద్ధ భగవానుని పవిత్ర అవశేషాలను (కపిల్వాస్తు అవశేషాలు)ప్రదర్శించే నిర్వహణ బాధ్యతలను కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అప్పగిస్తూ పీఎంవో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో భారత ప్రభుత్వం దేశంలోని వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన బుద్దుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను పటిష్ట భద్రత నడుమ న్యూఢిల్లీ నుండి భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్(ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్ క్రాఫ్ట్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్ లో తీసుకెళ్లనుంది. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హోచిమిన్హ్ నగరంలో ప్రదర్శించనుంది. తద్వారా వియత్నాం, భారతదేశ బౌద్ధ సమాజాలు, ప్రజల మధ్య దీర్ఘకాలిక, స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. బౌద్ధ మతం పరిఢవిల్లిన భారత నేల నుండి తీసుకెళ్లిన బుద్ధుడి పవిత్ర అవశేషాలను ప్రదర్శన తర్వాత మంత్రుల బృందం భారత్ తరలించనుంది. పీఎంవో ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ వెళ్లనున్నారు. సమాచారం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ తనకు లభించిన అవకాశం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## మే 11నుండి రిషికేశ్ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ఉత్తరాఖండ్ డెహ్రాదూన్‌జిల్లా రిషికేష్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మేనెల 11వతేదీ నుండి 19వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అక్కడి ఆంధ్ర ఆశ్రమంలోని స్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మేనెల 6వతేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. మేనెల 10వతేదీ శనివారం సాయంత్రం అంకురార్పణతో ఉత్సవాలు ఆరంభమవుతాయి. ప్రతిరోజూ ఉదయం 7.30గంటలనుండి 9గంటల వరకు ,తిరిగి సాయంత్రం 7గంటల నుండి 8.30గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. మే11న ఉదయం 10.50గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం పెద్దశేషవాహనం, 12న ఉదయం చిన్నశేషవాహనం,సాయంత్రం హంసవాహనం, 13న ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరివాహనం, 14న కల్పవృక్ష, సర్వభూపాలవాహనం, 15న ఉదయం పల్లకీ ఉత్సవం,రాత్రి గరుడవాహనం, 16న హనుమంతవాహనం, గజవాహనం, 17న సూర్యప్రభ,చంద్రప్రభవాహనం, 18న రథోత్సవం, సాయంత్రం స్వామివారి కల్యాణం,రాత్రి అశ్వవాహనం, 19న ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. రాత్రి ధ్వజావరోహణం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల సమయంలో టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్, అన్నమాచార్యప్రాజెక్టు, దాససాహిత్యప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక,భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు ఉంటాయి,

## బంగారం స్వచ్ఛతపై హాల్‌మార్క్ : బిఐఎస్ మార్గనిర్దేశం

**విజయవాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** సంప్రదాయం, నమ్మకానికి చిహ్నమైన బంగారం మన ప్రజలు సంపదగా కూడా పరిగణిస్తారని ఈ అక్షయ తృతయ రోజున స్వచ్ఛమైన బంగారం కొనుగోలు చేయాలని విజయవాడ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బ్రాంచ్ హెడ్ సైంటిస్ట్ఎఫ్/ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ ఎంఎజె వినోద్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. బిఐఎస్ హాల్‌మార్కింగ్ బంగారం స్వచ్ఛతపై హామీ ఇస్తుందన్నారు. బిఐఎస్ హాల్‌మార్కింగ్ పథకం వినియోగదారులను అశుద్ధ లేదా కల్తీ బంగారాన్ని కొనుగోలు చేయకుండా రక్షిస్తుందన్నారు. తయారీదారులు, ఆభరణాల వ్యాపారులు భారతీయ చక్కదనం యొక్క ప్రమాణాలకు కట్టుబడి వుండాలని, మార్కెట్ అంతటా నాణ్యతను నిర్ధారించాలని ఇది నిర్దేశిస్తుందన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎంఎఎన్ఎకెఆన్‌లైన్.ఇన్ ద్వారా ఉచితంగా నమోదు చేసుకోవాలన్నారు. బిఐఎస్ కేర్ యాప్ ద్వారా సులభంగా స్వచ్ఛమైన బంగారాన్ని గుర్తించవచ్చన్నారు. బంగారం స్వచ్ఛత, ధృవీకరణ గురించి అన్ని వివరాలను బిఐఎస్ కేర్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఫిర్యాదులు చేయవచ్చన్నారు.




### విజయవాడ వాసి సొంతమైన

## బురుండీ కరెన్సీ నోటు!

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆఫ్రికా ఖండం లోని బురుండీ దేశం 40 సెంటీమీటర్ల పొడవు,29 సెంటీమీటర్ల వెడల్పుతో ప్రపంచంలోనే అతి పెద్ద నోట్లను ముద్రించింది. 10,000 ఫ్రాంక్‌ల ముఖ విలువ కల్గిన ఈ నోట్లను కేవలం వెయ్యి మాత్రమే విడుదల చేసింది. వాటిలో ఒక నోటును విజయవాడ నగరానికి చెందిన సీసీఈ శ్రీధర్స్ సంస్థ అధినేత కొమ్మూరి శ్రీధర్ స్వంతం చేసుకున్నారు. ఆ వివరాలను ఆయన సోమవారం తెలిపారు. బురుండీ దేశ ముఖ్య అదాయ వనరుగా ఉన్న వన్యప్రాణులు...వాటి సంరక్షణ కేంద్రాలు,పర్యాటక ప్రాంతాలు,అక్కడి పార్కులను పునరుద్దరించడానికి ఈ నోట్ల బుకింగ్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని వినియోగించనున్నారు.

## సిబిటి విధానంలో రైల్వే గ్రూప్-బి పదోన్నతి పరీక్షలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 29,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో వివిధ విభాగాలలో రానున్న రెండున్నర యేళ్లకు ఏర్పడే 6,584ఖాళీలను అర్హులైన అభ్యర్థులను గ్రూప్-బి గెజిటెడ్ హోదాలో 70శాతం కోటాలో భర్తీ చేసేందుకు తొలిసారిగా వ్రాత పరీక్షలను సిబిటి విధానంలో నిర్వహించనున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. అకౌంట్స్ విభాగంలో 175ఏఎఫ్ఏ,ఆపరేటింగ్‌లో 1,438ఏఓఎం,కమర్షియల్‌లో 298ఏసిఎం, ఎలక్ట్రికల్‌లో 1,244ఏఇఇ, మెటీరియల్ మేనేజ్‌మెంట్‌లో 128ఏఎంఎం,పర్సనల్‌లో 377ఏపిఓ,మెకానికల్‌లో 1,329ఏఎంఇ, ఎస్అండ్‌టిలో 388ఏఎస్‌టీఇ,ఇంజనీరింగ్‌లో 1,197ఏఇఎన్ మొత్తం 6,584గ్రూప్-బి పోస్టులను భర్తీ చేసేందుకు ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిర్దిష్టమైన పద్దతిలో పక్కా పకడ్బందీగా నిర్వహించేందుకు బరోడాలోని భారతీయ రైల్వే జాతీయ అకాడమీ డైరెక్టర్ జనరల్ నియమావళి ప్రకారం ఆర్ఆర్‌బి తరహాలో, సిబిటి పద్దతిలో ఈ పరీక్షలకు మే 4,18వ తేదీల్లో రెండు విడతలు-రెండు షిఫ్టులలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# ఏడేళ్ల విరామం తరువాత స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పునఃప్రారంభానికి సన్నాహాలు

### ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ - ఈ విద్యాసంవత్సరం నుంచే అడ్మిషన్లకు సన్నాహాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ఏడేళ్ళ సుధీర్ఘ విరామం తరువాత ఈ విద్యాసంవత్సరం నుంచి పునఃప్రారంభానికి సిద్ధం చేసినట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తెలిపారు.మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రికగా ప్రసిద్ది చెందిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల 2009 వరకు ఎంతో సమర్థవంతంగా సాగింది. రాష్ట్రంలో కార్పొరేట్ ఇంజనీరింగ్ కళాశాల హవా రాక ముందు నెంబర్‌వన్‌గా మెలిగిన కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. ఈ కళాశాలకు ఉన్నని సదుపాయాలు మరే ప్రైవేటు కళాశాలలో లేదు. అద్భుతమైన ల్యాబ్‌లు, గ్రంధాలయం భవనాలు ఏర్పరచుకున్నారు. కానీ 2009 తరువాత కళాశాలలో పని చేసే ఉద్యోగుల మధ్య సమన్వయం లోపంతో జవాబుదారి తనం లేకపోవటంతో పరిపాలన అధ్వాన్నంగా మారింది. 2019కి మూత పడింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గెలిచిన ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి పట్టుబట్టి,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ నుపలుమార్లు జోరిగలా వెంటపడి పునఃప్రారంభానికి అనుమతి సాధించారు.

**పరిపాలన గాడిలో: విద్యాసంస్థలకు చేయూత:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాలనను గాడిలో పెడుతూ మూత పడ్డ విద్యాసంస్థలను తెరవటం అలాగే ఖాయిలా పడ్డ ప్రభుత్వాసుపత్రికి సదుపాయాల చికిత్స జరపటానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.పంచాయతీరాజ్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో 1999లో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి నియోజకవర్గంలోని నిరుపేదలకు అందుబాటులో సాంకేతిక విద్యను అందించుటకు దేవాదాయశాఖ పరిధిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసారన్నారు.అయితే 2019 నుంచి ఈ కళాశాల పర్యవేక్షణ కొరవడి మూతపడిందన్నారు. తాను ఎన్నికల సమయంలో పునః ప్రారంభానికి భరోసా ఇచ్చానన్నారు.ఈ మేరకు పలు మార్లు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌తోనూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తెచ్చామని ఈ కళాశాలను అనంతపురంజెయన్‌టియుకు అప్పగించుటకు నిర్ణయించామన్నారు.

**ఒరెండేళ్ళ పాటు దేవస్థానం ఆర్థిక సహాయం:** శ్రీకాళహస్తి దేవస్థానంకు అనుబంధంగా నిర్వహించే స్కిట్ఇ ంజనీరింగ్ కళాశాల పునఃప్రారంభానికి రెండేళ్లపాటు దేవస్థానం ఆర్థిక సహాయం చేయటానికి ప్రత్యేక కమిటి మే 4వ తేదీ సమావేశం అయి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. వచ్చే నెల 15 నుంచి కార్యక్రమాలను ప్రారంభించి అడ్మిషన్లను చేపట్టుటకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను అనంతపురం




స్కిట్‌ఇంజనీరింగ్ కళాశాల దృశ్యం

జెయన్‌టియుకు లీజుకు ఇవ్వటానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు ఎంఎల్ఏ వివరించారు.పలుమార్లు జెయన్‌టియు,ప్రభుత్వ స్థాయిలో సమావేశాలను నిర్వహించామన్నారు.ఆడ్మిషన్లు బాగా జరిగి ఆర్థిక పరిపుష్టి కల్గిన తరువాత దేవాదాయశాఖ ఎంత చెల్లించిందో ఆ మొత్తాలను దశల వారికి తిరిగి చెల్లించే ఒప్పందంతో ఆర్థిక సహాయం చేస్తున్నట్లు వివరించారు. అన్ని అంశాలు నరేంద్రమోడీ పర్యటన తరువాత ఖరారు అవుతాయని వివరించారు. స్కిట్ పునఃప్రారంభానికి మంత్రి నారాలోకేష్ సహకారం మరువరానిదన్నారు. ఈ కళాశాలకు కోట్ల విలువ చేసే 50ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పగించామన్నారు. అంతేకాక ఈ కళాశాల భవనాలకు కోట్లు వెచ్చించామన్నారు.కానీ ఇక్కడ కొందరు ఉన్నత స్థాయి ఉద్యోగులు రాజకీయం చేయటంతో కళాశాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అయితే ప్రస్తుతం మంత్రి లోకేష్ దేవాదాయశాఖ చొరవతో జెయన్‌టియుకు బాధ్యతలు అప్పగించనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు ఇదో శుభ వార్త అని ఇక్కడ చదువుకునే విద్యార్థులకు ఉద్యోగవకాశాలకు శ్రీకాళహస్తిలో ఎన్నో పరిశ్రమలు ఉన్నాయని ఇంకా వస్తాయనిసుధీర్‌రెడ్డి వివరించారు.ఈ సమావేశంలో చెంచయ్యనాయుడు, విజయకుమార్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయండి

## మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేసిన భారత్ బచావో ప్రతినిధులు

**హైదరాబాద్, ఏప్రిల్ 29 ,ప్రభాతవార్త :**తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దు కర్రెగుటల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని మంత్రి సీతక్కకు భారత్ బచావో సంస్థ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఈ మేరకు వారు ప్రజాభవన్‌లో సీతక్కను కలిసి విజ్ఞప్తి చేశారు.వేల సంఖ్యలో కేంద్ర బలగాలు కర్రెగుట్ట ప్రాంతాల్లో సంచరిస్తున్నటంతో ఆదివాసీలు భయాందోళనకు గురవుతున్నారని మంత్రికి తెలిపారు. ఆపరేషన్ కగారును తక్షణం నిలిపి వేయకపోతే పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశంఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.వారి విజ్ఞప్తికి సానులకూంగా స్పందించిన సీతక్క ఆదివాసీలప్రయోజనాల దృష్టిలో ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని,శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగాఉండాలన్నారు.తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో శాంతియుతవాతావరణం నెలకొనాలి మధ్యభారతంలోని ఆదివాసిప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్5 పరిధిలోకి వస్తాయని,అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు ఉంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని,అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని,బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నా అన్నారు.ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దు ఆ జాతి బిడ్డగా ఆది వాసులకు అండగా నిలుస్తానన్నారు. ఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్రభయాం దోళనతో ఉన్నారని,

మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలన్నారు.రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయిని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# వన్డేలో ఒక్క సెంచరీ చేయని హీరోలు


మిస్బా ఉల్ హాక్


మైఖేల్ వాఘన్


దినేష్ కార్తీక్


ఇయాన్ బోథమ్

## కెరీర్‌లో కలగా 100 పరుగులు
## ఈ జాబితాలో దిగ్గజ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని ఏ క్రికెటర్ అయినా వన్డే ఇంటర్నేషనల్ కెరీర్‌లో సెంచరీ సాధించాలని కోరుకుంటారు. వరల్డ్ క్రికెట్‌లో సెంచరీలు సాధించడం కూడా ఒక అరుదైన విజయం. ముఖ్యంగా వన్డే ఫార్మాట్‌లో సెంచరీ చేయాలని ప్రతీ క్రికెటర్ కోరుకుంటుంటాడు. క్రికెట్‌లోని మూడు ఫార్మాట్‌లలోనూ తన సెంచరీతోపాటు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాలనేది ప్రతి బ్యాట్స్‌మన్ కల. ముఖ్యంగా వన్డే ఫార్మాట్ చాలా మంది క్రికెటర్లకు ఇష్టమైనదిగా మారుతుంది. కానీ, కొందరు దిగ్గజ క్రికెటర్లు వారి వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయకుండానే రిటైర్మెంట్ చేశారు. ఈ లిస్ట్‌లో ఓ టీమిండియా ప్లేయర్ కూడా ఉన్నాడు. ఇలా క్రికెట్ చరిత్రలో తమ మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయని నలుగురు దిగ్గజ క్రికెటర్లు ఉన్నారు. ఈ జాబితాలో ఉన్న క్రికెటర్ల దిగ్గజాలు కావడం విశేషం. పాకిస్తాన్ మాజీ కెప్టెన్ మిస్బాఉల్‌హక్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా సాధించలేదు. పాకిస్తాన్ తరపున 162 వన్డేలు ఆడిన మిస్బాఉల్‌హక్ 43.40 సగటుతో 5122 పరుగులు చేశాడు. మిస్బా ఉల్ హక్ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో 42 అర్ధ సెంచరీలు సాధించాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో సెంచరీ చేయకుండానే అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.

అలాగే ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాఘన్ 86 వన్డేలు ఆడాడు. అందులో అతను 27.15 సగటుతో 1982 పరుగులు చేశాడు. వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో మైఖేల్ వాఘన్ అత్యుత్తమ స్కోరు 90 పరుగులు. మైఖేల్ వాఘన్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా లేకుండానే రిటైర్మెంట్ చేశాడు.

ఇక భారత మాజీ వికెట్ కీపర్‌బ్యాట్స్‌మన్ దినేష్ కార్తీక్ 94 వన్డే మ్యాచ్‌లు ఆడి 30.21 సగటుతో 1752 పరుగులు చేశాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో దినేష్ కార్తీక్ అత్యుత్తమ స్కోరు 79 పరుగులు. దినేష్ కార్తీక్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయలేదని తెలిస్తే అభిమానులు ఆశ్చర్యపోతారు. కాగా ఇంగ్లీష్ క్రికెటర్ ఇయాన్ బోథమ్ పేరు ప్రపంచంలోని గొప్ప ఆల్ రౌండర్లలో ఒకటిగా పేరుగాంచింది. ఇయాన్ బోథమ్ 116 వన్డే మ్యాచ్‌లు ఆడి 23.22 సగటుతో 2113 పరుగులు చేశాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఇయాన్ బోథమ్ అత్యుత్తమ స్కోరు 79 పరుగులు. ఇయాన్ బోథమ్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు.



### దక్షిణాసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో..
# పసిడితో మెరిసిన భారత్
## ఖాతాలో 13 స్వర్ణాలు, 3 రజతాలు

**న్యూఢిల్లీ:** దక్షిణాసియా యూత్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం అద్భుతమైన పతకాల సేకరణలో 13 స్వర్ణాలు మరియు మూడు రజతాలను గెలుచుకుంది. ఈ సంవత్సరం యూత్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లకు అర్హత పోటీలో వివిధ విభాగాలలో భారత బృందం పోటీలో ఆధిపత్యం చెలాయించింది. ఖాట్మాండ్‌లో జరిగిన పోటీల్లో భారత జట్లు అండర్19 బాలికలు, అండర్15 బాలురు మరియు అండర్15 బాలికల విభాగాలలో మూడు స్వర్ణ పతకాలను సాధించాయి. అలాగే అండర్ 19, అండర్ 15 డబుల్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లతో సహా మొత్తం ఆరు స్వర్ణాలను క్లీన్ స్వీప్ చేశాయి. అదనంగా, అండర్ 19 బాలురు, బాలికల సింగిల్స్ ఈవెంట్‌లలో భారత్ నాలుగు స్వర్ణ ఎ సాధించింది. అయితే, ఆతిథ్య నేపాల్ అండర్19 బాలుర విభాగంలో నాల్గవ స్వర్ణాన్ని గెలుచుకుంది. ఐదు జట్లు పాల్గొన్న లీగ్ దశలో పాకిస్తాన్ చేతిలో ఒకే ఒక్క ఓటమి పాలైనప్పటికీ, నేపాల్ ఏడు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది, మూడు విజయాలు సాధించి, శ్రీలంక మరియు బంగ్లాదేశ్‌లను వెనక్కి నెట్టి వరుసగా రెండవ మరియు మూడవ స్థానాల్లో నిలిచింది. గత సంవత్సరం యూత్ ఏషియన్ యూత్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించిన భారతదేశం, పోటీలో తన జట్టును నిలబెట్టాల్సిన అవసరం లేదు. ఇక టీమ్ ఈవెంట్లలో, ప్రీత వర్తికర్, అనన్య చందే, హార్ది పటేల్ మరియు దియాబ్రహ్మాచారి నేపాల్‌ను 31 తేడాతోఓడించి అండర్-19 బాలికల స్వర్ణాన్ని గెలుచు కున్నారు. అండర్15 బాలికల విభాగంలో ప్రతీ పాల్, ఆరుషి నంది, అద్వికా అరవాల్, తన్మయి సాహా శ్రీలంకను 30 తేడాతో ఓడించి విజయం సాధించారు. అండర్19 బాలుర సింగిల్స్ ఫైనల్‌లో, కుశాల్ చోప్డా తన సహచర భారత ఆటగాడు ఆర్ బాలమురుగన్‌ను 31 తేడాతో ఓడించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు, భారతీయులు మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. అండర్19 బాలికల సింగిల్స్‌లో అనన్యచందే 31 తేడాతో ప్రీత వర్తికర్‌ను ఓడించి స్వర్ణం సాధించింది, ప్రీత రజతాన్ని మిగిల్చింది.

# థాయిలాండ్‌పై విజయం
## ఆసియా కప్‌కు భారత్ మహిళల బేస్‌బాల్ జట్టు అర్హత



**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌కు భారత్ మహిళల బేస్‌బాల్ టీమ్ అర్హత సాధించింది. బ్యాంకాక్‌లో జరిగిన క్వాలిఫయర్స్ సూపర్ రౌండ్ దశలో థాయిలాండ్‌ను 65 తేడాతో ఓడించి భారత మహిళల బేస్ బాల్ జట్టు ఆసియా కప్ 2025కి అర్హత సాధించినట్లు నిర్ధారించింది. ఆసియా నిర్వహించిన మహిళల ఆసియా బేస్ బాల్ కప్ అనేది ఆసియా బేస్ బాల్ ఛాంపియన్‌షిప్ కంటే తక్కువ స్థాయిలో జరిగే రెండవ స్థాయి పోటీగా గుర్తింపు పొందింది. ఇది రెండు జట్లు ఆసియా బేస్ బాల్ ఛాంపియన్‌షిప్‌లోకి నేరుగా ప్రవేశించగల క్వాలిఫైయర్‌గా కూడా పనిచేస్తుండటంతో దీనికి ప్రాధాన్యత ఏర్పడింది. ఆసియా బేస్ బాల్ కప్ 2025 క్వాలిఫయర్స్‌లో వెస్ట్రన్ డివిజన్‌లో భాగంగా, భారతదేశం ప్రారంభ రౌండ్‌లోని గ్రూప్ బిలో పాకిస్తాన్, శ్రీలంక మరియు ఇరాన్‌లతో జతకట్టింది. భారత మహిళల బేస్ బాల్ జట్టు పాకిస్తాన్‌పై 21 తేడాతో విజయం సాధించడంతో సహా తన మూడు పూల్ మ్యాచ్‌లను గెలుచుకుని సూపర్ రౌండ్‌కు చేరుకుంది. ప్రారంభ రౌండ్‌లోని రెండు పూల్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సూపర్ రౌండ్‌కు చేరుకున్నాయి. ఇండోనేషియా మొదటి స్థానంలో నిలిచింది మరియు ఆసియా కప్‌లో భారతదేశంతో చేరనుంది. ఈరోజు బంగారు పతకం కోసం జరిగే మ్యాచ్‌లో భారతదేశం ఇండోనేషియాతో తలపడనుంది, కాంస్య పతకం కోసం థాయిలాండ్ పాకిస్తాన్‌తో తలపడనుంది. ఆసియా బేస్ బాల్ కప్‌లో భారత్ వరుసగా నాలుగోసారి పాల్గొంటుంది, 2017 ఎడిషన్ టోర్నమెంట్‌లో ఐదవ స్థానంలో నిలిచి వారి అత్యుత్తమ ప్రదర్శన ఇది.

### మహిళల ముక్కోణపు వన్డేలో..
# టీమిండియా విక్టరీ
## 15 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి



**న్యూఢిల్లీ:** శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే సిరీస్-2025లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ ట్రై సిరీస్‌లో భాగంగా మంగళవారం భారత్ దక్షిణాఫ్రికాతో తలపడింది. ఈ పోరులో 15 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 277 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా అమ్మాయిలు 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఓదశలో సునాయాసంగా గెలిచే కన్పించిన దక్షిణాఫ్రికాను భారత్ స్పిన్నర్ స్నేహ్ రాణా దెబ్బతీసింది. 48వ ఓవర్‌లో 3 కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్ స్వరూపాన్నే స్నేహ్ మార్చేసింది. ఓవరాల్‌గా తన 10 ఓవర్ల కోటాలో 43 పరుగులిచ్చి 5 వికెట్లు సాధించింది. దక్షిణాఫ్రికా 11 పరుగుల వ్యవధిలో 5 వికెట్లు కోల్పోయింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో టాజ్మిన్ బ్రిట్స్ 109 పరుగులతో వీరోచిత శతకం చేసి చెలరేగింది. ఆమెతో లారా వోల్వార్డ్ 43 పరుగులు, అన్నెరీ డెర్క్సెన్ 30 పరుగులతో రాణించినప్పటికీ వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో ప్రొటీస్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా భారీ స్కోర్ నమోదు చేసింది. భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 276 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రతిక రావల్ 78 పరుగులు చేసి అర్ధ సెంచరీతో రాణించింది. ఇక కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 41 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్క్ష్ 41 పరుగులు, స్మృతి మంధన 36 పరుగులు, హర్లీన్ డియోల్ 29 పరుగులు, రిచా ఘోష్ 24 పరుగులతో ఓ మోస్తరు స్కోర్లు చేసి రాణించడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 276 పరుగులు చేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో దీప్తి శర్మ 9 పరుగులకే సింగిల్ డిజిట్ స్కోర్‌కు ఔట్ కాగా, కశ్వీ గౌతమ్ 5 పరుగులతో అజేయంగా నిలిచింది.

### ఏషియన్ బాక్సింగ్ టోర్నీలో.. భారత్ ఖాతాలో
# దేవాంశ్ పసిడి పతకం

**న్యూఢిల్లీ:** జోర్డాన్ వేదికగా జరుగుతున్న ఏషియన్ జూనియర్ బాక్సింగ్ టోర్నీలో భారత బాక్సర్ల జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. భారతదేశం ఇప్పటివరకు 43 పతకాలు సాధించింది, అండర్ 15 మరియు అండర్ 17 విభాగాలలో 21 మంది బాక్సర్లు స్వర్ణం కోసం పోరాడనున్నారు. అండర్ 17లో ఆరుగురు మహిళలు, ఏడుగురు పురుషులు ఫైనల్స్‌కు దూసుకెళ్లి కనీసం రజత పతకం ఖాయం చేశారు. దీంతో అండర్ 15, 17 కేటగిరీల్లో భారత్‌కు ఇప్పటి వరకు 21 పతకాలు ఖరారయ్యాయి. మహిళల అండర్17 సెమీస్‌లో ఖుషి చాంద్, అహనశర్మ, జన్నత్, సిమ్రన్‌జీత్‌కౌర్, హర్సిక, అన్షిక ప్రత్యర్థులపై విజయాలతో తుదిపోరులో నిలిచారు. మరోవైపు పురుషుల విభాగంలో దేవాంశ్ వియత్నాం బాక్సర్‌పై గెలిచి పసిడి పోరుకు అర్హత సాధించాడు. జూనియర్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత్ తన బలమైన ప్రదర్శనను కొనసాగించింది, ఆరుగురు మహిళలు సహా మరో ఏడుగురు బాక్సర్లు ఇక్కడ జరిగే అండర్ 17 ఫైనల్స్‌కు తమ స్థానాన్ని పదిలపరచుకున్నారు. కాగా జోర్డాన్‌లో జరిగిన తొలి రౌండ్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన అక్మరల్ అమంతైవాపై నాకౌట్ విజయంతో ఫైనల్‌లోకి దూసుకెళ్లిన అహానా శర్మ (50 కిలోలు) నేతృత్వంలోని అండర్17 మహిళా బాక్సర్లు మొత్తం మీద ఆధిపత్య ప్రదర్శన ఇచ్చారు. ఖుషీ చంద్ (44-46 కిలోలు) ఉక్రెయిన్‌కు చెందిన ఒలెక్సాండ్రా చెరెవాటాను 32 తేడాతో ఓడించగా, జన్నత్ (54 కిలోలు) సిమ్రంజీత్ కౌర్ (60 కిలోలు), హర్సిక (63 కిలోలు), అన్షిక (80+ కిలోలు) కూడా కమాండింగ్ విజయాలు నమోదు చేసి ఫైనల్ బౌట్‌లకు చేరారు.

# పసిడి నిల్వల్లో యుఎస్ టాప్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** ముఖ్యంగా అమెరికా, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, చైనా వంటి దేశాలు భారీగా బంగారం నిల్వలను సమకూర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మన దేశంలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) కూడా ఇదే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది. వీలైనంత ఎక్కువ బంగారం కొనుగోలు చేసేందుకు పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో మన దేశంలో అసలు బంగారం నిల్వలు ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎంత బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటోంది? అందుకు గల ప్రధాన కారణాలు ఏమిటి? తెలుసుకుందాం.. ప్రపంచ దేశాలన్నీ వీలైనంత ఎక్కువ బంగారం నిల్వలు ఉండేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ప్రస్తుతం మన దేశంలో 879 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఈ జాబితాలో అమెరికా నంబర్ వన్ స్థానంలో ఉంది. దాని వద్ద 8,133.46 టన్నులు ఉంది. ఆ తర్వాత స్థానంలో జర్మనీ 3,351.53 టన్నులు, ఇటలీ వద్ద 2,452.84 టన్నులు, ఫ్రాన్స్ 2,436.94 టన్నులు, చైనా 2,264.32 టన్నులు, స్విట్జర్లాండ్ 1,039.94 టన్నులు ఉన్నాయి. ఈ జాబితాలో భారత్ స్థానం ఏడు కాగా.. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జపాన్ 845.97 టన్నులతో ఎనిమిదో స్థానంలో ఉంది. మన ఆర్బీఐ వద్ద ఉన్న బంగారం కిలోలలో చూస్తే 8,79,000గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ ధరల ప్రకారం దీని విలువ వేల కోట్ల డాలర్లు ఉంటుంది. మన కరెన్సీలో చూస్తే గ్రాముకు రూ.10వేల చొప్పున లెక్కిస్తే సుమారు రూ. 8.79 లక్షల కోట్లు అవుతుంది. మన దేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా 11.7శాతంగా ఉంది. ప్రపంచ మార్కెట్‌పై ద్రవ్యోల్బణ భయాలు, వాణిజ్య యుద్ధాల ఆందోళనలు, ఆర్థిక మాంద్యం ముప్పు వంటి ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అంతేకాక అత్యంత విశ్వసనీయ రిజర్వ్ కరెన్సీగా ఉన్న అమెరికన్ డాలర్ తన ప్రాధాన్యతను కోల్పోతోంది. ఈ క్రమంలో బంగారం అనేది ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా పరిగణిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం సమయంలో ఇది విలువను కాపాడుతుంది. అందుకే అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లపై దృష్టి పెట్టాయి. ఆర్బీఐ కూడా ఈ విషయంలో చురుకుగానే వ్యవహరిస్తోంది. 2024లో 72.6 టన్నులు, 2025 జనవరి, ఫిబ్రవరి నెలల్లో మరో 2.8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది.



# ఆటో విడిభాగాలకు టారిఫ్‌ల సెగ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** టారిఫ్‌ల వల్ల ఎగుమతులు మందగించే అవకాశం ఉన్ననేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం ఆటోవిడిభాగాల తయారీ సంస్థల ఆదాయాలు సుమారు రూ.4,500 కోట్ల మేర క్షీణించవచ్చని ఇక్రా వెల్లడించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.3 లక్షల కోట్లుగా పరిశ్రమ ఆదాయం నమోదైందని, ఒకవేళ టారిఫ్‌ల వివాదం వల్ల అమెరికాకు ఎగుమతులు మధ్యస్త-గరిష్ట సింగిల్ డిజిట్ స్థాయిలో క్షీణించిన పక్షంలో 2025-25లో ఆదాయ వృద్ధి 6-8శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంది. గతంలో ఇది 8-10 శాతంగా ఉండొచ్చని ఇక్రా అంచనా వేసింది. భారీ టారిఫ్‌ల వల్ల సరఫరా వ్యవస్థపై అదనంగా రూ.9వేల కోట్ల భారం పడుతుందని, దీన్ని అమెరికా వినియోగదారులు, అక్కడి దిగుమతిదారులు, భారతీయ ఎగుమతిదారులు భరించాల్సి వస్తుందని వివరించింది. సరఫరాదారు ప్రాధాన్యత, పోటీ, సాంకేతిక ప్రాధాన్యత అంశాలను బట్టి వారు ఎంత మేర భారాన్ని బదలాయించగలరనేది ఆధారపడి ఉంటుందని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షంషేర్ దివాన్ తెలిపారు. ఒకవేళ అదనపు టారిఫ్ వ్యయాల్లో 30-50 శాతానికి భారతీయ ఆటో విడిభాగాల ఎగుమతిదారులు భరించే పక్షంలో సుమారు రూ.2,700-4,500 కోట్ల భారం మోయాల్సి వస్తుందని వివరించారు. ఇది పరిశ్రమ నిర్వహణ లాభాల్లో 3-5శాతమని, ఆటో విడిభాగాల ఎగుమతిదార్ల నిర్వహణ లాభాల్లో 10-15 శాతం అని పేర్కొన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ మొత్తం ఆదాయాల్లో అమెరికా వాటా సుమారు 8శాతంగా నమోదైంది. 2020-24 మధ్య ఆలంలో అమెరికాకు ఆటో విడిభాగాల ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 15శాతం స్థాయిలో పెరిగాయి. ఇంజిన్లు, ఎలక్ట్రికల్ కాంపొనెంట్లు లాంటి కీలకమైన ఆటోమొబైల్ విడిభాగాలపై మే 3 నుంచి అమల్లోకి వచ్చేలా అమెరికా 25శాతం టారిఫ్‌లు ప్రకటించిన విషయం విదితమే. భారత్ ఎగుమతి చేసే విడిభాగాల్లో దాదాపు 65శాతం కాంపొనెంట్లు 25శాతం టారిఫ్‌ల కేటగిరీలోకి వస్తాయి.



# స్వల్ప లాభాలకే సూచీలు పరిమితం

**ముంబై, ఏప్రిల్ 29:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా స్వల్ప శ్రేణిలోనే కదలాడాయి. ఎంపిక చేసిన షేర్లలో మినహా పెద్దగా మార్కెట్‌లో కొనుగోళ్ల కళ కనిపించలేదు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు షేర్లలో అమ్మకాలు నమోదు కాగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగానే కదలాడాయి. సెన్సెక్స్ ఉదయం 80,396.92 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,218.37) ఓ మోస్తరు లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,122.02 80,661.31 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 70.01 పాయింట్ల లాభంతో 80,288.38 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 7.45 పాయింట్లు లాభపడి 24,335.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.25గా ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ (2.20) షేరు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిసింది. దీంతో పాటు టెక్ మహీంద్రా, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల స్థాయి వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు ధర 3,322 డాలర్ల వద్ద ట్రేడయింది.



# ఇన్ఫోసిస్‌లో ట్రైనీల తొలగింపు!

**ముంబై, ఏప్రిల్ 29:** ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో ట్రైనీలతొలగింపుల పర్వం కొనసాగుతోంది. తుది ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్‌లో విఫలమైన కారణంగా మరో 195 మందిని ఆ సంస్థ పక్కన పెట్టింది. ఈ ఏడాది ట్రైనీలను తొలగింపు చేపట్టడం వరుసగా ఇది నాలుగోసారి. పరీక్షల్లో ఫెయిల్ అయిన ట్రైనీలకు ఇమెయిల్ ద్వారా ఇన్ఫోసిస్ సమాచారం ఇచ్చినట్లు కథనాలు పేర్కొంటున్నాయి. తొలగించిన ట్రైనీలకు ఇన్ఫోసిస్ ఉచితంగా శిక్షణఅందిస్తోంది. ఎన్ఐఐటీ, అప్‌గ్రాడ్ ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు 800 మందిని ట్రైనీలను ఇన్ఫోసిస్ తొలగిం చింది. అందులో 250 మంది ఈ సదుపా యాన్ని వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. మరో 150 మంది ఇన్ఫోసిస్ అందిస్తున్న ఔట్ ప్లేస్‌మెంట్ సేవల కోసం రిజిస్టర్ చేసుకున్నట్లు తెలిసింది. ఇన్ఫోసిస్ తొలుత ఫిబ్రవరి నెలలో 300 మంది ట్రైనీలను తొలగించింది. మార్చిలో 30 35 మందిని, ఏప్రిల్‌లో 240 మందిని తొలగించింది. తాజాగా ఇది నాలుగోసారి. తొలగించిన ట్రైనీలకు ఒక నెల ఎక్స్‌గ్రేషియాతో పాటు రిలీవింగ్ లెటర్‌ను కూడా ఇస్తోంది. ప్రస్తుతం తొలగించిన ట్రైనీలు 2022లో ఇన్ఫోసిస్ నియమించుకుంది. వీరిని 2024 అక్టోబర్‌లో ఆన్‌బోర్డ్ చేసుకున్నట్లు పేర్కొంది.




# వాణిజ్యం


# రికార్డు స్థాయిలో పెరిగిన జాబ్ అప్లికేషన్లు

**ముంబై, ఏప్రిల్ 29:** ఈ యేడాది తొలి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో జాబ్ అప్లికేషన్లు వచ్చాయని ప్రముఖ ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ తన నివేదికలో తెలిపింది. వాటిలో అత్యధికం మహిళల నుంచి రావడం విశేషం. అంతేకాకుండా అనువైన పని, అవకాశాల ఆధారంగా టైర్2, టైర్3 నగరాల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు ఇండియా ఎట్‌వర్క్-క్యూ1 2025 పేరుతో విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. దీని ప్రకారం ఈ యేడాది జనవరి-మార్చి రికార్డు స్థాయిలో 1.81 కోట్ల జాబ్ అప్లికేషన్లు వచ్చాయి. ఇది గతేడాది కంటే 30శాతం అధికం. దేశంలో పెరుగుతున్న ఆర్థిక వృద్ధి, వివిధ రంగాల్లో డిజిటల్ హైరింగ్ బూమ్‌ను ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయి. మొత్తం దరఖాస్తుల్లో అత్యధికంగా 62 లక్షలు మహిళలమే. గతేడాది కంటే 23 శాతం ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాల కోసం దరఖాసునత చేసుకున్నారు. జమ్షెడ్‌పూర్, ఇండోర్ లాంటి టైర్2, టైర్3 పట్టణాల నుంచి ఎక్కువ అప్లికేషన్లు వచ్చాయి. బిపిఒ, ఫైనాన్స్, హెచ్‌ఆర్ వంటి రంగాల్లో ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కనిపిస్తున్నాయి. మహిళల తర్వాత అత్యధికంగా 66 లక్షల అప్లికేషన్లు ఫ్రెషర్ల నుంచి వచ్చాయని, గతేడాది కంటే 46శాతం పెరిగాయని నివేదిక వివరించింది. ఎల్ఐసి, పేటిఎం, ఢిలివరి, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన కంపెనీలు లక్షకుపైగా ఓపెనింగ్స్ ప్రకటించడం, మెట్రోలను దాటి చిన్న పట్టణాల్లోనూ రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించడం వంటి అంశాలు నియామకాలు పెరిగేందుకు దోహదపడ్డాయని కూడా తెలిపింది.




# బజాజ్ చేతక్ నుంచి మరో ఎలక్ట్రిక్ స్కూటర్

**ముంబై, ఏప్రిల్ 29:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో తన చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ల శ్రేణిని మరింత విస్తరించింది. 35 సిరీస్‌లో 3503 పేరిట కొత్త చేతక్‌ను తాజాగా లాంచ్ చేసింది. దీని ధరను రూ.1.10 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించింది. చేతక్ 35 సిరీస్‌లో అందుబాటు ధరలో తీసుకొచ్చిన మోడల్ ఇదే కావడం గమనార్హం.బజాజ్ సంస్థ చేతక్ 35 సిరీస్‌లో కొన్ని నెలల క్రితం 3501 (టాప్ మోడల్) ధరను రూ.1.30 లక్షలుగా నిర్ణయించింది. చేతక్ 3502 మోడల్ ధరను రూ.1.22 లక్షలుగా పేర్కొంది. అప్పట్లో 3501ను కూడా తీసుకొస్తామని ప్రకటించింది. తాజాగా అందుబాటు ధరలో దీన్ని తీసుకొచ్చింది. ఇది టీవీఎస్ ఐక్యూబ్ 3.4, ఓలా ఎస్1ఎక్స్, ఏథర్ రిజ్తా ఎస్ వంటి మోడళ్లకు పోటీగా నిలనుంది. ఫోన్2 ప్రో వచ్చేసింది.. ఈసారి బాక్స్‌లో ఏదీ మిస్ చేయలేదు! 35 సిరీస్‌లో ఉన్న ఇతర మోడళ్లలానే చేతక్ 3503లోనూ అదే డిజైన్‌ను కొనసాగించారు. ఇందులో 3.5కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంది. సింగిల్ ఛార్జ్‌తో 151 కిలో మీటర్లు ప్రయాణించొచ్చు. 35 లీటర్ సీట్ స్టోరేజీ కెపాసిటీఇచ్చారు. దీని టాప్‌స్పీడ్ గంటకు 63 కిలోమీటర్లు. హిల్‌హోల్డ్ అసిస్ట్, కలర్ ఎల్‌సీడీ క్లస్టర్, బ్లూటూత్ కనెక్టివిటీ, మ్యూజిక్ కంట్రోల్, కాల్ మేనేజ్‌మెంట్, రైడ్ మోడ్స్ (ఎకో, స్పోర్ట్స్), ఎల్‌ఈడీ హెడ్‌లైట్స్ వంటివి ఉన్నాయి. మెటల్ బాడీతో వస్తోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.